**మంగళగిరి,ఆగస్టు 12,ప్రభాతవార్త :** కష్టాల్లో ఉన్నామంటే చాలు...క్షణం ఆలోచించకుండా ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారు విద్య,ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్. ఉండవల్లిలోని నివాసంలో 24వ రోజు "ప్రజాదర్బార్" కు మంగళగిరితో పాటు రాష్ట్ర వ్యాప ్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తుల తక్షణ పరిష్కారానికి సిబ్బందికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు.దీంతో తమ కష్టాలు విన్నవించకునేందుకు "ప్రజాదర్బార్"కు వచ్చిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం మంగళగిరిలో ఎంఎస్ఎంఈ ఆటోపార్కు ఏర్పాటుచేయాలని మోటార్ టెక్నిషియన్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు మంత్రి లోకేష్‌ను కలసి కోరారు.మంచానికి పరిమితమైన తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరిక చెందిన పిల్లి శివమ్మ విజ్ఞప్తి చేశారు.భర్తలేని తాను ముగు ్గరు పిల్లలతో 26 ఏళ్ళుగా అద్దె ఇంట్లో జీవనం సాగిస్తునా ్ననని,ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరుకు చెందిన చింతలచెరువు మరియమ్మ కోరారు.విద్యుత్ బిల్లు అధికంగా వచి ్చందనే నెపంతో గత ప్రభుత్వం తొలగించిన దివ్యాంగ పెన్షన్ పునరుద్ధరించాలని తాడేపల్లికి చెందిన ఎన్.కేశవరావు విజ్ఞప్తి చేశారు.హత్యకు గురైన తన సోదరుడి డెత్ సర్టిఫికేట్ మంజూరుకు ఆదేశాలు ఇవ్వాలని తాడేపల్లికి చెందిన జి.ప్రసాదరావు కోరారు. ఎంసిఏ చదివిన తనకు ఉద్యోగం కల్పించాలని మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడికి చెందిన జే.మానస విజ్ఞప్తి చేశారు.ఆయా విన్నపాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో విశాఖ జిల్లాలో జరిగిన భూఅక్రమాలపై విచారణ చేసి సామాన్యులమైన తమకు న్యాయం చేయాలని విశాఖజిల్లా ఆనందపురం మండలం గొట్టిపల్లికి చెందని కె.అప్పారావు,కె.శ్రీను,కె.అప్పలరాజు మంత్రిని కలసి విజ్ఞప్తి చేశారు.వంశపారంపర్యం గా తమకు సంక్రమిం చిన భూములను గత ప్రభుత ్వ అండతో వైసిపీ నేతలు కబ్జా చేశారని,అధికారులకు ఫిర్యాదుచేసిన పట్టించుకోలేని ఆవేదన వ్యక్తంచేశారు.

విచారణ జరిపించి కబ్జాదారులను తరిమికొట్టాలని కోరారు.



# తిరుమల సమాచారం

## 16న తిరుచానూరు పద్మావతి ఆలయంలో వరలక్ష్మీవ్రతం



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన శ్రావణమాసంలో వచ్చే రెండవశుక్రవారం వరలక్ష్మీవ్రతం జరుపుకోవడం ఆనవాయితీ. ఈనెల 16వతేదీ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరు చానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని వైభవంగా జరిపించేందుకు ఆలయాన్ని సిద్ధం చేస్తున్నారు. తిరు చానూరులోని ఆస్థాన మండపంలో 16న ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ వ్రతం జరగనుంది. పద్మావతి అమ్మవారు స్వర్ణ రథంపై ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు. ఈ వరలక్ష్మీవ్రతం కరపత్రాలను సోమవారం టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్ ,ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్ పాల్గొన్నారు.

## మొదటిఘాట్ రోడ్డుపైనే వన్యప్రాణుల సంచారం!
### - కాలినడక మార్గాల్లోనూ అలర్ట్ అయిన టిటిడి



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్త ప్రతినిధి:** దట్టమైన శేషాచలం కొండల మధ్యలో తిరుమలకు ఉన్న రెండు ఘాట్‌రోడ్లలో మొదటిఘాట్ రోడ్డుపైనే చిరుత పులులు, ఏనుగులు, ఎలుగు బంట్లు సంచారం ఎక్కువగా ఉంటుంది. తరచూ ఈ ఘాట్‌లో అటు వాహనదారులు,ఇటు కాలి నడక భక్తులు కలిసే ఏనుగుల ఆర్చి వద్ద, ఏడవమైలు ఆంజనేయస్వామి విగ్రహం సమీపంలో చిరుతపులులు రోడ్డుదాటుతూ కనిపిస్తుండటం జరుగుతుంది. తిరుమల పుణ్యక్షేత్రం కావడంతో ఉదయం నుండి రాత్రి వరకు తిరుమలకు టిటిడి ఉద్యోగులు, స్థానికులు, వ్యాపారులు, ఇతరత్రా పనులపై ద్విచక్రవాహనాలపై అత్యధికంగా ఘాట్‌రోడ్లపై రాకపోకలు సాగిస్తుంటారు.ఈ సమయాల్లో చిరుతపులులు తరచూ వాహనదారులకు కంటపడుతున్నాయి. అయితే సమాచారం అందుకుని టిటిడి అటవీశాఖ, విజిలెన్స్ అధికారులు శబ్ధాలు చేస్తూ వాటిని అడవిలోకి మళ్ళించేస్తారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం వన్యప్రాణులు సంతానోత్పత్తి జరుపుకునే సమయం కావడంతో ఆగస్ట్, సెప్టెంబర్‌మాసాల్లో వన్యప్రాణులు, చిరుత పులులు, ఎలుగుబంట్లు, అడవిలో ఒకచోట నుండి మరోచోటుకు సంచరిస్తూ కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లపై కనిపిస్తున్నాయి. దీంతో ఇప్పుడు ఏకంగా ద్విచక్రవాహన దారులను రాత్రి 9గంటల వరకే అనుమతించాలని టిటిడి నిర్ణయించింది. భక్తులేగాక స్థానికులు, వ్యాపారులు, టిటిడి ఉద్యోగులు విధులు ముగించుకుని సాయంత్రం తరువాత ఘాట్‌లో ద్విచక్రవాహనాలపై తిరుపతికి దిగుతుంటారు. రాత్రి 11గంటల వరకు ఇలా వాహనాల్లో దిగుతుంటారు. వీరికి పూర్తిరక్షణ కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ అమలుచేసింది. ఉదయం 6గంటల నుండి రాత్రి 9గంటల వరకు మాత్రమే ద్విచక్రవాహనాలను ఘాట్‌లో అనుమతిస్తామని ప్రకటించింది. అలాగే అలిపిరి నడకమార్గంలో గాలిగోపురం వద్ద నుంచి ఏడవమైలు మీదుగా లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు మెట్లమార్గంలో వందమంది వరకు భక్తులను గుంపుగా పంపుతున్నారు. ఇదే సమయంలో అడవిలో నడకమార్గాల సమీపంలో సంచరిస్తూన్న క్రూరమృగాలు చిరుతపులులు, ఎలుగుబంట్లు కదలికలను గమనించేలా మరిన్ని సిసి ట్రాఫ్ కెమెరాలు ఏర్పాటుచేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. శేషాచలంలో 200కుపైగా చిరుతపులులు, వందకుపైగా ఏనుగులు సంచారంఉందని తెలుస్తోంది. ఈ రెండు నెలలు కీలకం కావడంతో మొదటిఘాట్‌లో మరింత అప్రమత్తంగా ఉండాలని వాహనదారులను హెచ్చరించింది.

## 18న కల్యాణోత్సవసేవ రద్దు



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార ప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చ తోరణంగా విరాజిలు ్లతున్న తిరుమలలో స్వామివారి ఆలయంలో ఈనెల 18వతేదీ ఆదివారం కల్యాణోత్సవం సేవ రద్దుచేసినట్లు టిటిడి ప్రకటించింది. ఈనెల 15వతేదీ నుండి 17వరకు మూడురోజులు స్వామివారి ఆలయంలోపల కల్యాణోత్సవమండపంలో పవిత్రోత్సవాలు జరగనున్నాయి. 17వతేదీ రాత్రివరకు వైదిక కార్యక్రమాలు సంపంగిప్రాకారంలో జరుగుతాయి. ఈ కారణంగా 18వతేదీ ఆదివారం కల్యాణోత్సవాన్ని టిటిడి రద్దుచేసింది. భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరింది.

# తిరుమల ఘాట్‌లో ద్విచక్రవాహనాలపై ఆంక్షలు !
### - చిరుతపులుల సంచారంతో రాత్రి 9గంటల వరకే అనుమతి
### -సెప్టెంబర్ నెలాఖరువరకు ఇవే నిబంధనలు



**తిరుమల,ఆగస్ట్ 12ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంఅటవీప్రాంతంలో ఆగస్ట్-సెప్టెంబర్ మాసాలు వన్యప్రాణుల సంతానోత్పత్తి జరుపుకునే అవకాశం ఉన్నందున తిరుమల ఘాట్‌రోడ్లలో రాత్రి 9గంటలవరకే ద్విచక్రవాహనాలు అనుమతి ఉంటుంది. ఉదయం 6గంటల నుండి రాత్రి 9గంటల వరకు మాత్రమే తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో, తిరుపతికి దిగే మొదటి ఘాట్‌లో ద్విచక్రవాహనాల ప్రయాణానికి టిటిడి అధికారులు ఆంక్షలు విధించారు. గతంలో మొదటిఘాట్‌లోనేగాక రెండోఘాట్‌లోనూ, కాలినడక మార్గంలోనూ ఆగస్ట్, సెప్టెంబర్‌మాసాల్లో భక్తులపై చిరుతపులులు దాడిచేయడం, ఏకంగా చిన్నారులను హత మార్చిన ఘటనలు విధితమే. ఈ నేపధ్యంలో ఆదివారం రాత్రి మళ్ళీ మొదటి ఘాట్‌లో చిరుతపులి సంచారంతో తాజాగా ద్విచక్రవాహన దారులపై టిటిడి విజిలెన్స్,సెక్యూరిటీ విభాగం, టిటిడి అటవీశాఖ అధికారులు కీలక నిర్ణయం తీసుకుని ఆంక్షలు అమలుచేశారు. ఈ ఆంక్షలు రానున్న సెప్టెంబర్ 30వతేదీ వరకు అమలులో ఉంటాయని టిటిడి తెలిపింది. మొదటిఘాట్‌లో చిరుతపులి సంచారం వాహనదారులకు కనిపించడంతో భయంనెలకొంది. అంతేగాక ఈ మాసాలు వన్యప్రాణుల సంతానోత్పత్తికి అనువైనది కూడా కావడంతో అటవీప్రాంతంలో సంచరిస్తూ దారితప్పి ఇలా ఘాట్‌రోడ్లపై, నడకమార్గాల్లో వస్తుంటాయని ప్రాథమికంగా నిర్ధారించారు. గతంలో జరిగిన తప్పిదాలు, పొరబాట్లు జరగకుండా ముందుజాగ్రత్తగా టిటిడి అధికారులు కూడా ఆంక్షలు అమలుచేసేదిశగా కదిలారు. సోమవారం రాత్రి నుండే ఈ ఆంక్షలు అమలులోకి వచ్చాయి.

VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ
పత్రికా ప్రకటన
Rc.No. 11021/66/2024/L3 (E-2521905), తేది. 12-08-2024
ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా శ్రీ తాళ్లూరి పూర్ణ చంద్రరావు, విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, దాకమర్రి గ్రామం నందలి సర్వే సంఖ్య 199/2,3 & 200/1, 2, 3, 4, 5, 7,8 లో ఎకరములు 3.8650 సెంట్లు గల భూమిని లేఔట్ నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆర్.సి. నెం.1167/0022/LP/VMRDA/2024 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.
కావున పైన తెలిపిన లేఔట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.
సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ

13-8Pg6exHMNWJQE.qxd:13-8Pg6exHMNWJQE.qxd 1/1/02 6:16 AM Page 1



# ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ లో మెరిసిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఆగస్టు 12,ప్రభాతవార్త :** జాతీయస్థాయి యూనివర్సిటీ ర్యాంకింగ్‌లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మెరిసింది.గతంతో పోల్చుకుంటే తన సత్తాను మెరుగుపరచుకొని జాతీయ ర్యాంకుల్లో టాప్ 100లో నిలవడం గమనార్హం.నాగార్జున విశ్వవిద్యాలయం దినదినాభివృద్ధి చెందుతూ బోధన,పరిశోధన,ఇన్నోవేటివ్,క్రీడ,సాంస్కృతిక రంగాల్లో తనకుంటూ ప్రత్యేకస్థానాన్ని ఏర్పాటుచేసుకొని నేడు జాతీయస్థాయిలో నిలిచింది.దేశంలో ప్రతిష్టాత్మకంగా భావించే నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్-2024) ర్యాంకులు సోమవారం సాయంత్రం విడుదలయ్యాయి. ఇందులో ఓవరాల్ యూనివర్సిటీ కేటగిరిలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 97వ స్థానాన్ని కైవశం చేసుకొని మరోకసారి జాతీయస్థాయిలో తన ప్రత్యేకతను చాటుకుంది.అలాగే యూనివర్సిటీలో కేటగిరిల్లో 59వ ర్యాంకును,స్టేట్ యూనివర్సిటీ కేటగిరిల్లో 20ర్యాంకును కైవశం చేసుకున్న యూనివర్సిటీ ఫార్మసీ కళాశాలల విభాగంలో 63వ ర్యాంకు పదిలపరచుకుంది.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు,ఇన్‌చార్జ్ రెక్టార్ ప్రొఫెసర్ కె.రత్న షీలామణి,ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం లు హర్షం వ్యక్తంచేశారని ర్యాంకింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ రవి తెలిపారు.

# తుంగభద్ర ప్రాజెక్టు గేటు గల్లంతు ప్రభుత్వ వైఫల్యమే

- కర్ణాటక బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్ర



**అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త బ్యూరో** తుంగభద్ర ప్రాజెక్టు గేటు గల్లంతు, కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని కర్ణాటక బిజెపి రాష్ట్ర అధ్యక్షులు విజయేంద్ర ఆరోపించారు. సోమ వారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తుంగభద్ర నీటి వృథా రైతులకు తీరని నష్టం అన్నారు. రైతులకు హెక్టార్‌కు 50వేల రూపాయల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. టిబి డ్యాంలో 16 నుంచి 33 గేట్ల దాకా నిర్వహణ బాధ్యత కర్ణాటక ప్రభుత్వానిదే. డిప్యూటీ సీఎం డికె.శివకుమార్ బాధ్యతా రాహిత్యంగా వ్యవహరి స్తున్నారు ఆరోపించారు. తుంగభద్ర ప్రాజెక్టులో దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలోని సహజ వనరుల్ని కాపాడుకుంటాం

## మైనింగ్ శాఖను పటిష్ట పరిచేలా చర్యలు:మంత్రి కొల్లు రవీంద్ర

**సచివాలయం. ఆగస్టు 12. ప్రభాతవార్త.** రాష్ట్రంలో అంతులేని సహజ వనరులు ఉన్నాయని, వాటిని రాష్ట్ర అభివృద్ధికి వినియోగిస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఢీల్లీలో కేంద్ర గనులు, బొగ్గు శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, అను శాఖ సహాయ మంత్రి డా.జితేంద్ర సింగ్, కేంద్ర మైనింగ్ శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దుబే ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ మినలరల్ ఎక్స్ ప్లోరేషన్ ట్రస్ట్ 6వ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన సహజ వనరులు, విభిన్నమైన ఖనిజ వనరులు ఉన్నాయని, వాటిని సరైన మార్గంలో వినియోగించుకుంటే రాష్ట్రం అభివృద్ధిలో దేశానికే మార్గదర్శిలా నిలుస్తుందన్నారు. వనడియం, టైటానియం, నికెల్, ఫోస్ఫోరైట్, ఫాస్పేట్, గ్రాఫైట్, లిథియం, ప్లాటినం లాంటి విలువైన వనరులు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్న వనరులని సాంకేతికంగా వినియోగించుకోవడమే లక్ష్యంగా 1996లో నేషనల్ మినరల్ ఎక్స్ ప్లోరేషన్ ట్రస్టు ఏర్పాటు చేసిందన్నారు. మినరల్స్ తవ్వకాలలో 2 శాతం సీనరేజ్ ఫీజుగా నిర్ణయించారన్నారు. ఆ సొమ్మునే రాష్ట్ర ఖనిజన్వేషణకు వినియోగిస్తున్నారన్నారు. ఈ వ్యవస్థ సేవలను సమగ్రంగా వినియోగించుకోవడం, మెరుగు పరుచడమే లక్ష్యంగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అదే సమయంలో రాష్ట్రంలోని మైనింగ్ కార్యకలాపాలపై సమగ్ర నిఘా కోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశామని. అందుకు కేంద్ర ప్రభుత్వ గనుల శాఖ కార్యదర్శి కాంతారావుని సహకారం అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు దాదాపు 972 కి.మీ తీర ప్రాంతం ఉన్నందున సముద్ర ప్రాంతంలో వనరుల అన్వేషణకు కేంద్ర సహకారం అందించాలని కోరారు. తద్వారా పాలీమోటాలిక్ నోడ్యూల్స్, పాలీమోటాలిక్ సల్ఫైడ్‌లు మరియు ఇతర వనరులు కూడా అందుబాటులోకి వస్తాయన్నారు. ఆఫ్‌షోర్ మైనింగ్ యాక్ట్ 2002కి ఇటీవల సవరణలు, ఆఫ్‌షోర్ ఖనిజాలున్న ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం వేలం వేయడానికి వీలు కల్పించడంపై చర్చించారు. తీర ప్రాంత రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడేందుకు రాబోయే ఆఫ్‌షోర్ మైనింగ్ నిబంధనలను పరిశీలించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కోరారు. ఆఫ్‌షోర్ మైనింగ్ వేలంలో పాల్గొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తిగా ఉందని, అందుకోసం ప్రత్యేకంగా సీ బెడ్ మైనింగ్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో అస్సాం మైన్స్ అండ్ మినరల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి జోగన్ మోహన్, ఛత్తీస్ ఘర్ ఆరోగ్య శాఖ మంత్రి శ్యాం బిహారి జైస్వాల్, గుజరాత్ పరిశ్రమల శాఖ మంత్రి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తుంగభద్ర డ్యాం భద్రతలో ఇబ్బంది లేదు

## నీటిపారుదల నిపుణులు

**అనంతపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త బ్యూరో** తుంగభద్ర ప్రాజెక్టు గేటు గల్లంతు కావడం దురదృష్టకరం. నీటి పారుదల నిపుణుడు కన్నయ్య నాయుడు వెల్లడించారు. అయినా తుంగభద్ర ప్రాజెక్టు సేఫ్టీకి ఎలాంటి ఇబ్బంది లేదు అని స్పష్టం చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. సాధారణంగా 45 ఏళ్ల తర్వాత ప్రాజెక్టు గేటు మార్చాలి. తుంగభద్ర ప్రాజెక్టు నిర్మించి 70 ఏళ్లు అవుతోంది అన్నారు. నారాయణ పూర్, జూరాల ప్రాజెక్టు లలో ఇలాగే గేట్లు మార్చారు. ఇప్పటిదాకా టిబి డ్యాం గేట్లు ఎందుకు గేట్లు మార్చలేదో చూడాలి అని కన్నయ్య నాయుడు అభిప్రాయ పడ్డారు.

# ప్రపంచ పటంలో తెలంగాణకు పర్యాటకంగా గుర్తింపు తెస్తాం

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

### బౌద్ధస్తూపం, భక్త రామదాసు ధ్యాన మందిరాలను సందర్శించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి, జూపల్లి కృష్ణారావు



బౌద్ధ స్తూపం వద్ద పూజలు చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి, జూపల్లి కృష్ణారావు

**నేలకొండపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త:** ప్రపంచ పటంలో తెలంగాణ రాష్ట్రానికి పర్యాటకంగా గుర్తింపు తెచ్చే ందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. సోమ వారం నేలకొండపల్లిలోని దక్షిణాదిలోనే అతిపెద్ద బౌద్ధస్తూపాన్ని ఉపవ ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపి రామసహాయం రఘు రామరెడ్డిలతో కలిసి సందర్శించారు. అనంతరం నేలకొండపల్లిలోని భక్తరామదాసు ధ్యాన మందిరాన్ని వారు సందర్శించి ప్రత్యేక పూజలు చేసారు. నూతనంగా నిర్మాణం జరుగున్న భక్తరామదాసు ఆడిటోరియాన్ని సందర్శించి పరిశీలించారు అంతకుముందు బౌద్ధస్తూపం వద్ద జరిగిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ బౌద్ధస్తూపం, పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి నిధుల కొరత లేదన్నారు. ప్రణాళికా ప్రకారం చర్యలు చేపడతామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బౌద్ధ ప్రచారకులను ఇక్కడికి ఆహ్వానించాలని, బౌద్ధ పర్యాటక ప్రాంతాలను ప్రపంచపటంలో నిలపాలని ఆయన చెప్పారు. బుద్దిస్ట్ సర్క్యూట్ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.10కోట్లు నిధులు మంజూర్ చేసిందని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఉన్న కట్టడాలను కాపాడుకుంటూ పాత ఆనవాళ్లను వెలికితీసి రక్షణ చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇక్కడి బౌద్ధస్తూపాన్ని అభివృద్ధిచేస్తే గొప్ప పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ ప్రాంతంలో బుద్దిస్ట్ మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలని, అభివృద్ధికి సంబంధించిన సమగ్ర నివేదిక తయారు చేయాలన్నారు. అండర్‌గ్రౌండ్‌లో ఆనాటికి సంబంధించిన శిలలు ఉన్నాయన్నారు. ఇక్కడి భక్తరామదాసు మందిరం ప్రాంతంలో మ్యూజియం ఏర్పాటు చేసి భక్త రామదాసు ధ్యాన మందిరాన్ని అభివృద్ధి చేయడమే కాక పర్యాటకులను ఆకర్షించేలా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్ శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభు త్వం పర్యాటక రంగం అభివృద్ధి కోసం పెద్దపీట వేస్తోందని ఆయన చెప్పారు. ప్రతి నెలలో మంత్రులు, శాసనసభ్యులు ఇకరోజు పర్యాటక ప్రాంతాలకు వెళ్లే విధంగా కార్యాచరణ చేయాలని ఆయన చెప్పారు.

# సెల్‌ఫోన్ మాట్లాడుతూ చంకలో వాటర్ హీటర్

## ఖమ్మంలో ప్రాణాలు కోల్పోయిన చిరువ్యాపారి



**ఖమ్మం, ఆగస్టు 12, ప్రభాతవార్త:** చిన్న నిర్లక్ష్యం నిండు ప్రాణాన్ని తీసింది. వాటర్ హీటర్ ఆన్ చేసి ఫోన్ వచ్చిన హడావుడిలో హీటర్ చంకలో పెట్టుకున్నాడో వ్యక్తి. కరెంట్ షాక్ కొట్టి అతడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన ఖమ్మం నగరంలో చోటు చేసుకుంది. సెల్ ఫోన్ మాట్లాడుతూ చంకలో వాటర్ హీటర్, ఖమ్మంలో ప్రాణాలు కోల్పోయిన చిరువ్యాపారి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడమే కాదు. ఫోన్ చెవిలో పెట్టుకుని ఏ పనిచేసినా అందులో ప్రమాదం పొంచి ఉంటుందని చెప్పడానికి ఖమ్మంలో చోటు చేసుకున్న ఈ ఘటన చక్కటి ఉదాహరణ.

వాటర్ హీటర్‌తో నీళ్ల కాచుకునేందుకు సిద్ధమైన ఓ వ్యక్తి సెల్ ఫోన్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన ఘటన ఖమ్మంనగరంలో చోటు చేసుకుంది. కాల్వొడ్డు ప్రాంతానికి చెందిన దోనపూడి మహేష్‌బాబు (40) తొమ్మిది సంవత్సరాలుగా కొబ్బరికాయల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కాగా ఆదివారం రాత్రి తన ఇంట్లో ఉన్న కుక్కపిల్లకు స్నానం చేయించే క్రమంలో వేడినీళ్ల కాక పెట్టేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో వాటర్ హీటర్‌తో నీళ్ల కాచుకునేందుకు బకెట్లో నీళ్ల పెట్టి వాటర్ హీటర్ పెట్టేందుకు యత్నించాడు.

సరిగ్గా ఇదే సమయంలో అతని ఫోన్ మోగింది. దీంతో సెల్‌ఫోన్ చెవిలో పెట్టుకొని వాటర్ హీటర్ స్విచ్ ఆన్ చేసి దానిని బకెట్లో పెట్టకుండా ఏమరుపాటుగా చంకలో పెట్టుకున్నాడు. దీంతో ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురై కిందపడి విలవిల్లాడాడు. ఎంత ప్రయత్నించినా ప్రాణాలు దక్కలే తన తండ్రికి కరెంట్ షాక్ కొట్టిన విషయాన్ని గమనించిన కూతురు వెంటనే బయటికి వచ్చి చుట్టుపక్కల వారికి సమాచారం అందించింది. దీంతో స్పందించిన స్థానికులు అతడిని రక్షించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. సీపీఆర్‌తో పాటు కాళ్లు, చేతులు రుద్ది ప్రాణాలు కాపాడేందుకు శ్రమించారు. ఆ తర్వాత హాస్పిటల్‌కు తీసుకువెళ్లతుండగానే మహేష్ ఊపిరి కోల్పోయాడు. అనూహ్యంగా జరిగిన ప్రమాదంలో మహేష్ ప్రాణాలు కోల్పోవడంతో భార్య దుర్గాదేవి కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. కేవలం సెల్‌ఫోన్ కారణంగా ప్రమాదం చోటు చేసుకుని మహేష్ తన నిండు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనతో స్థానికులు నిర్ఘాంతపోయారు.

# నాగ్‌పూర్‌లో రూ.78 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత



**ముంబయి, ఆగస్టు 12:** మత్తు ఉత్పత్తులను గుట్టుచప్పుడు కాకుండా తయారుచేస్తున్న ఫ్యాక్టరీపై నార్కొటిక్స్ నియంత్రణ బ్యూరో ఆకస్మిక దాడులు నిర్వహించి 78 కోట్లవిలువైన డ్రగ్స్ తయారీలో వినియోగించే ముడిసరుకును స్వాధీనంచేసుకున్నారు. ఇందుకు సంబంధించి ముగ్గరిని అరెస్టుచేసినట్లు ఎన్సీబీ అధికారులు తెలిపారు. డిఆర్ఐ అధికారులకు స్పష్టమైన సమాచారం అందడంతో నాగ్‌పూర్‌కు సమీపంలోని పాచ్‌పావ్లి ప్రాంతంలో మెఫెడ్రోన్ అనే నిషేధిత మత్తుమందు తయారుచేస్తున్నట్లు తేలింది. నిర్దిష్టమైన సమాచారం అందడంతో డిఆర్ఐ ముంబయి విభాగం పూర్తిస్థాయిలో ఉన్న లేబరేటరీని గుర్తించారు. నిర్మాణంలో ఉన్న ఒకభవనంలో ఈ ల్యాబ్ ఉంది. వందకిలోల మెఫెడ్రోన్ అనే మత్తుమందును తయారుచేస్తున్నట్లు తేలింది.

దీనితో ఎన్‌డిపిఎస్ చట్టం 1985 ప్రకారం కేసులు నమోదుచేసారు. ఇందుకు ఉపయోగించే ముడిసరుకు, యంత్రాలు, అప్పటికే తయారయిన మెఫెడ్రోన్‌ను స్వాధీనంచేసుకున్నారు. సిండికేట్ మాస్టర్‌మైండ్ ఆతనితో ఉన్న ముగ్గురు వ్యక్తులను అరెస్టుచేసామని డిఆర్ఐ అధికారులు తెలిపారు.

# అబద్ధపు హామీల్లో కాంగ్రెస్ నంబర్ వన్

## మీడియా సమావేశంలో ఎంపీ డీకే అరుణ



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 12, ప్రభాతవార్తః** అబద్ధపు హామీలు, అంకెల గారడీతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తుందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇచ్చిన ప్రతి హామీలో కోత పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలని, రైతుభరోసాతోపాటు ఇతర హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ కేంద్రంపై విమర్శలు చేసి ఎక్కడికి వెళ్లారో చూశామని, ఇప్పుడు కూడా అంతే అని విమ ర్శించారు. రాబోయే ఐదేండ్లలో 4కోట్ల ఇండ్లు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. హైదరాబాద్-బెంగళూరు గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మింబోతున్నట్లు వెల్లడించారు. నారాయణపేట, గద్వాలకు మెడికల్ కళాశాలలు అనుమతులు ఇచ్చామన్నారు. కేంద్రం నుంచి ఏం కావాలో అవి తప్పకుండా తీసుకొస్తామని పేర్కొన్నారు. కేంద్రం విడుదల చేసిన నిధులను గ్రామపంచాయతీల్లో బకాయిలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి, పద్మజారెడ్డి, సాహితీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టి.కాంగ్రెస్‌లో కష్టపడిన వారికి విలువలేదు

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భావోద్వేగం

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత సోమవారం మీడియాతో ముందు భావోద్వే గానికి గురైనారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడినవారికి విలువలేదని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రమహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా తనను తప్పిం చాలని చూస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయే గోషా మహల్ సీటు తనకు కేటాయించి చేతులు దులుపుకున్నారని అన్నారు.

# టమాటా ధరలు పతనం: కిలో రూ.20

**హైదరాబాద్, ఆగస్టు 12 ప్రభాతవార్త:** టమాటా ధరలు పతనం అయ్యాయి. జూలై నెలలో కిలో టమాటా 100 రూపాయలు కాగా, సామాన్యులు దాని జోలికి వెళ్లడం మానుకున్నారు. గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతుండటం, కొత్త సరుకు మార్కెట్లలోకి వస్తుండటంతో టమాటా ధరలు అమాంతం తగ్గిపోయాయి. హోల్‌సేల్ మార్కెట్లో కిలో టమాటా 20 రూపాయలకు పడిపోయింది. ఇక సూపర్ మార్కెట్లు, రిటైల్ మార్కెట్లలో కిలో టమాటా 30 రూపాయల వరకూ ధర పలుకుతోంది. కేవలం పది హేను రోజుల్లో టమాటా ధరలు 100రూపాయల నుండి 20 రూపాయలకు పడిపోవడంతో రైతాంగంలో ఆందోళన వ్యక్తమవుతోంది. పంట మార్పిడి కింద టమాటాకు ఉన్న డిమాండ్ దృష్ట్యా ఈ సారి టామాటా సాగును రైతులు చేపట్టారు. తీరా కొత్త పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెట్లకు తీసుకొస్తే ధర మాత్రం ఢమాల్ అనడంతో రైతాంగానికి మింగుడు పడటం లేదు.

# మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు విఆర్ఎస్ ఆమోదం: ఉత్తర్వులు జారీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు12:** ప్రజారోగ్య మాజీ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ(విఆర్ఎస్)ను ప్రభుత్వం ఆమో దించింది. ఈ మేరకు హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. చాలా కాలంగా ప్రభుత్వం ఆమోదం కోసం మాజీ డిహెచ్ శ్రీనివాస్‌రావు వేచి చూస్తుండగా... ఈ క్రమంలో ఆయన విఆర్ఎస్‌ను ప్రభుత్వం ఆమోదించింది. శ్రీనివాసరావు ప్రజారోగ్య విభాగంలో జాయింట్ డైరెక్టర్ కేడర్‌లో పనిచేశారు. కాగా, ప్రభుత్వం ఆయనను గత నెల 27న మహ బూబాబాద్ అడిషనల్ డిస్ట్రిక్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్‌గా నియమించింది. కానీ, గడల శ్రీనివాస్‌రావు ఆ పోస్టింగ్‌లో జాయిన్ అవ్వలేదు. ఆయన ఇంచార్జ్ డిహెచ్ పోస్ట్ నుంచి తప్పుకున్నాక లాంగ్ లీవ్‌లోనే ఉన్నారు. ఈ క్రమంలోనే శ్రీనివాస్‌రావు రెండుసార్లు విఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్నారు. తాజాగా ఆయన విఆర్ఎస్‌ను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. శ్రీనివాసరావు విఆర్ఎస్‌తో పాటు మరో ముగ్గురు ఏడీపిహెచ్‌వోలను కూడా బదిలీ చేస్తూ హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ముగిసిన ఇంజినీరింగ్ కౌన్సెలింగ్

**తుది విడతలో 81,904 సీట్ల కేటాయింపు**

**మరో 5039 సీట్లు ఖాళీ**

**90 కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు**

**కంప్యూటర్ సైన్స్ కోర్సుల్లో 98 శాతం సీట్ల కేటాయింపు**

**మొత్తం సీట్లలో 94.20 శాతం సీట్ల కేటాయింపు**

**సీటు పొందిన వారు 15 లోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి.. 17లోగా కాలేజీల్లో చేరాలి**

**సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన**

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్తః** ఎప్ సెట్-2024 ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ముగిసింది. కౌన్సెలింగ్‌లో భాగంగా తుది విడత సీట్ల కేటాయింపును పూర్తి చేశారు. సోమవారు ఎప్ సెట్-2024 ఇంజనీరింగ్ తుది విడత సీట్ల కేటాయింపు చేశారు. మొత్తం కన్వీనర్ కోటా సీట్లలో 94.20 శాతం సీట్లను తుది విడతలో కేటాయించారు. రాష్ట్రంలోని 6 యూనివర్సిటీ ఇంజ నీరింగ్ కాలేజీలతోపాటు, 84 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 100 శాతం సీట్ల కేటాయింపు చేశారు. రాష్ట్రంలో 175 ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,943 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా వాటిలో 81,904 సీట్లను తుది విడతలో కేటాయించినట్టు సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన ఒక ప్రకటనలో తెలిపారు. మరో 5039 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మొత్తం సీట్లలో 94.20 శాతం సీట్లను మూడు విడతల్లో కేటాయించినట్టు తెలిపారు. రాష్ట్రంలో 99,006 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. వారిలో తుది విడతలో 48,532 మం ది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. మొత్తం 81,904 మందికి సీట్ల కేటాయింపు చేశారు. తుది విడతలో 9881 మందికి సీట్ల కేటాయింపు చేయగా.. 16,981 మందికి స్లైడింగ్‌కి అనుమతించారు.

**81,904 మందికి సీట్ల కేటాయింపు..** రాష్ట్రంలో 18 యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలు ఉండగా వాటిలో 5933 సీట్లకు గానూ 4877 సీట్లను కేటాయించారు.. మరో 1056 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 82.20 శాతం సీట్లు కేటాయించారు. కోస్గిలో కొత్తగా ప్రారంభించిన ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీలో 198 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 105 సీట్లను కేటాయించారు. మరో 93 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్త సీట్లలో 53.03 శాతం సీట్లను కేటాయించారు. 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో 1386 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 1367 సీట్లను కేటాయించారు. మరో 19 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 98.63 శాతం సీట్లను కేటాయించారు. ఇక రాష్ట్రంలో ఉన్న 154 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో 79,426 సీట్లకు గానూ 75,555 సీట్లను కేటాయించారు. మరో 3871 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 95.13 సీట్లను కేటాయించారు. మొత్తంగా రాష్ట్రంలో ఉన్న 175 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 86,943 కన్వీనర్ కోటా సీట్లకు గానూ.. 81,904 సీట్లను కేటాయించారు. తుది విడత సీట్ల కేటాయింపులో 6460 సీట్లు ఈడబ్ల్యూఎస్ కోటా సీట్లు ఉన్నాయి. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 15 లోపుగా ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. సీటు పొందిన విద్యార్థులు ఫైనల్‌గా ఈ నెల 17 లోపు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. కాలేజీల్లో చేరకపోతే సీటున రద్దు అవుతుందని ప్రకటించారు. కంప్యూటర్ సైన్స్ విభాగంలో మొత్తం 61,587 సీట్లు ఉండగా వాటిలో మూడు విడతల్లో 60,362 సీట్ల కేటాయింపు చేశారు. మరో 1225 సీట్లు మాత్రమే ఖాళీగా ఉన్నాయి.మొత్తం కంప్యూటర్ సైన్స్‌లో 98.01 శాతం సీట్లు కేటాయించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రి కల్స్‌లో 16,692 సీట్లు ఉండగా.. వాటిలో 14,907 సీట్లు కేటాయించారు. మరో 1785 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 89.31 శాతం సీట్లను కేటాయించారు. ఇక కోర్ కోర్సులైన సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్‌కు సంబంధించి 7458 సీట్లు ఉండగా.. వాటిలో 5782 సీట్లను కేటాయించారు. మరో 1676 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఈ కోర్సుల్లో 77.53 శాతం సీట్లను కేటాయించారు. ఇతర ఇంజనీరింగ్ కోర్సుల్లో 1206 సీట్లుఉండగా..వాటిలో 853 సీట్లను కేటా యిం చారు. మరో 353 సీట్లు ఖాళీగా ఉన్నాయి. మొత్తం సీట్లలో 70.73శాతం సీట్లను కేటాయించారు. ఓవ రాల్‌గా రాష్ట్రంలో కన్వీనర్ కోటాలో 86,943 సీట్లకు గానూ 81,904 సీట్లను కేటాయించారు. మొత్తం సీట్లలో 94.20 శాతం సీట్లను కేటాయించారు.

# పేదలపై టిడిపి కూటమి ప్రభుత్వం కక్ష

## వైఎస్సార్సీ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 12,ప్రభాతవార్త:** ఏపీలో పేదలపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపులకు దిగిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షులు జూపూడి ప్రభాకర్ రావు అన్నారు. ప్రభుత్వం అసైన్‌చేసి 20ఏళ్ల పూర్తయినా అసైన్డ్ భూములపై అసైనీలకు పూర్తి హక్కులు కల్పిస్తూ గత ప్రభుత్వం నిర్ణ యం తీసుకుంటే..ఇప్పుడు ఆభూముల రిజిస్ట్రేషన్ ఆపాలంటూ ఆదేశాలివ్వడం అత్యంత దుర్మార్గమని ఆయన స్పష్టం చేశారు. ఈమేరకు సోమవారం హైద రాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ దీర్ఘకాలంగా భూములు సాగు చేసుకుంటున్న రైతులకు వాటిపై ఎలాంటి హక్కులు లేక నానా ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో 20ఏళ్లనిండిన అసైన్డ్ భూములపై, వాటిని సాగు చేసుకుంటున్న రైతులకు పూర్తి హక్కులు కల్పిం చాలని నాడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నా రన్నారు. ఒరిజినల్ అసైనీ ఎవరో వారిపేరుపై మాత్రమే రిజిస్టర్ చేసి వారికి మాత్రమే అమ్ముకునే అవకాశం ఇచ్చారని తెలిపారు. చుక్కల భూములకు సంబంధించి చంద్రబాబు హయాంలో 22ఏ జాబితాలో పెడితే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తొలగించిందని జూపూడి గుర్తుచేశారు. ఎన్నికల మెనిఫెస్టోలో చెప్పిన హామీలను అమలు చేయలేక, ప్రజల దృష్టి మళ్లిం చేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని జూపూడి విమర్శించారు.

# అల్లంత దూరంలో ఇరానీ చాయ్: రూ.25కు పెంపు

**హైదరాబాద్, ఆగస్టు 12, ప్రభాతవార్త:** బిర్యానీ అన్నా, ఇరానీ చాయ్ అన్నా ఫస్ట్ గుర్తుకు వచ్చేది హైదరాబాదీయే. అయితే అనూహ్యంగా ఇటీవల హైదరాబాదీ చాయ్ రేటు అమాంతం పెరిగిపోయింది. గతంలో 5 రూపాయలకే లభించిన ఇరానీ చాయ్ ప్రస్తుతం ఐదింతలకు ఎగబాకింది. ఓ నలుగురు కలిసి ఇరానీ చాయ్ తాగితే ఓ సింగిల్ బిర్యానీ బిల్లు అవుతుంది. పెరిగిన ధరల నేపథ్యంలో ఇరానీ చాయ్ ధరను 25రూపాయకు పెంచుతూ హోటల్ నిర్వహకులు నిర్ణ యం తీసుకున్నారు. ఇప్పటి వరకూ ఇరానీ చాయ్ ధర 15 రూపాయల నుండి 20 రూపాయల వరకూ ఉండేది. అయితే గత మూడు రోజులుగా దీని ధరను 25 రూపాయలకు పెంచారు. ఇటీవల లేబర్ చార్జీలు పెరగడంతో పాటు, టీ పొడి,చక్కెరధరలు పెరిగాయని గిట్టుబాటు కాకపోవడంతో ధరలు పెంచాల్సి వచ్చిందన్నారు.

13-8pg5.qxd:13-8pg5.qxd 1/1/02 5:58 AM Page 1



# జాతీయ రహదారులు ట్రాక్టర్ల పార్కింగ్ కోసం కాదు..

## తీవ్రంగా స్పందించిన 'సుప్రీం'



**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** శంభు సరిహద్దును పాక్షికంగా తెరవడంపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. సరిహద్దులు తెరవాలని ఆదేశించింది. ఈవిషయంలో పంజాబ్, హర్యానా డిజిపిలు వారంలోగా సమావేశం నిర్వ హించి.. సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశించింది. వాస్తవానికి గత కొంతకాలంగా ఎంఎస్‌పి చట్టం డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ యేడాది ఫిబ్రవరిలో రైతులు ఢిల్లీకి వెళ్లేందుకు యత్నించగా.. హర్యానా సర్కారు రైతులను శంభు సరిహద్దులో బారికేడ్లు ఏర్పాటు చేసి అడ్డుకున్నది. అప్పటి నుంచి రైతులు అక్కడే బైఠాయించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. శంభు సరహద్దులో ఒక లైన్ సాధారణ ప్రయాణికుల కోసం తెరవవచ్చని సుప్రీంకోర్టు తెలిపింది. పాటియాలా, అంబాల జిల్లాల ఎస్పీలతో వారంలోగా సమావేశం కావాలని హర్యానా, పంజాబ్ డిజిపిలను సుప్రీంకోర్టు ఆదేశించింది. ట్రాక్టర్లను రోడ్డుపై నుంచి తొలగించేందుకు రైతులను ఒప్పించాలని హర్యానా సర్కారుకు సూచించింది. న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌తో కూడిన ధర్మాసనం పంజాబ్, హర్యానా ప్రభుత్వాలు రాజకీయేతర వ్యక్తులతో కమిటీని ఏర్పాటు చేసి రైతులతో సమావేశాలను నిర్వహించడంపై సుప్రీంకోర్టు అభినందించింది. హైవేలు ఉన్నది ట్రాక్టర్ల పార్కింగ్ కోసం కాదని ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. అంబులెన్స్‌లు, అవసరమైన సేవలు, సీనియర్ సిటిజన్లు, మహిళలు, బాలిక విద్యార్థులు, సమీప ప్రాంతాల స్థానిక ప్రయాణికుల రాకపోకలను సులభతరం చేయడానికి శంభు వద్ద రహదారిని పాక్షికంగా తెరవడం అవసరమని పేర్కొన్నది. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరకు సంబంధించి చట్టాన్ని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 13 నుంచి రైతులు నిరసన తెలుపుతున్నారు. శంభు సరిహద్దులోని బారికేడ్లను వారంలోగా తొలగించాలని పంజాబ్, హర్యానా హైకోర్టు ఆదే శించడాన్ని సవాల్ చేస్తూ హర్యానా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. ఫిబ్రవరిలో అంబాలా-న్యూఢిల్లీ జాతీయ రహదారిపై సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు ఢిల్లీకి కవాతు నిర్వహించనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే.

# జైలు నుంచి ఎల్జీకి కేజ్రీవాల్ లేఖ..

## అధికార దుర్వినియోగమేనంటున్న అధికారులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ఢిల్లీ మద్యం కేసులో జైల్లో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ గవర్నర్ వికె సక్సేనాకు లేఖ రాయడం చర్చనీయాంశంగా మారింది. ఆయన అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ జైలు అధికారులు పేర్కొన్నట్లు సంబంధిత వర్గాల సమాచారం. జైల్లో ఉన్న కారణంగా ఆగస్టు 15న జరగనున్న స్వాతంత్ర్య వేడుకల్లో తన స్థానంలో ఢిల్లీ మంత్రి అతిశీ జెండా ఎగురవేస్తారని పేర్కొంటూ గవర్నర్ వికె సక్సేనాకు కేజ్రీవాల్ లేఖ రాశారు. జైలు అధికారులు సిఎం చర్యలను ఖండించారు. ఆయన జైలు నిబంధనలను ఉల్లంఘించారని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం జైల్లో ఉన్న వ్యక్తి తన వ్యక్తిగత విషయాలను మాత్రమే లేఖలో పేర్కొనాల్సి ఉంటుంది. కానీ ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఎల్జీకి లేఖ రాశారు. స్వాతంత్ర్య వేడుకల గురించి అందులో ప్రస్తావించారు. ఇది పూర్తిగా నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుంది. అందుకే ఈ లేఖ బయటకు వెళ్లలేదు అని వర్గాలు వెల్లడించాయి. అయితే లేఖ ఎల్జీ కార్యాలయానికి చేరుకోలేదు. అయినప్పటికీ అందులోని విషయాలు ఎలా లీక్ అయ్యాయన్న విషయం చర్చనీయాంశంగా మారింది. దీంతో కేజ్రీవాల్ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. జైలు నిబంధనలకు అనుగుణంగా ప్రవర్తించకపోతే చర్యలు చేపడతామని అధికారులు చెబుతున్నారు. కాగా జైలు నుంచి తనను విడుదల చేయాలని కోరుతూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన అరెస్టును సవాల్ చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అత్యవసర విచారణ జరపాలని ఆయన తరఫు న్యాయవాది కోర్టును కోరారు. తమకు మెయిల్ అభ్యర్థన పంపాలని భారతప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ సూచించారు.

# రాహుల్ గాంధీ ప్రమాదకరమైన వ్యక్తి

## ఎంపి కంగనారనౌత్



**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** సినీనటి, బిజెపి ఎంపి కంగనారనౌత్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. సెబీ ఛైర్‌పర్సన్ మాధవీ పురి బచ్‌పై హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. రాహుల్‌గాంధీ చాలా ప్రమాకరమైన వ్యక్తి. అతడు ప్రధాని కాలేదనే నిరాశలో దేశ ఆర్థిక పరిస్థితిని అస్థిర పరచడానికి ప్రయత్నిస్తున్నారు. హిండెన్‌బర్గ్ నివేదికను ఆధారంగా చేసుకుని, స్టాక్ మార్కెట్ గురించి అసంతృప్తికర వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజలు ఆయనను ఎప్పటికీ గెలిపించరు. రాహుల్ ఎప్పటికీ ప్రతిపక్షంలోనే ఉండిపోతారు అంటూ కంగన ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రాహుల్ వ్యాఖ్యలపై బిజెపి నేత రవిశంకర్ ప్రసాద్ మండిపడ్డారు. భారతీయ స్టాక్ మార్కెట్ క్రాష్ అవ్వాలని, ఎకానమీని ధ్వంసం చేయాలని కాంగ్రెస్ కోరుకుంటుందని దుయ్యబట్టారు. కాగా హిండెన్‌బర్గ్ నివేదికపై రాహుల్‌గాంధీ స్పందిస్తూ సెబీ పవిత్రత దెబ్బతిందని విమర్శించారు. ఛైర్‌పర్సన్‌పై వచ్చిన ఆరోపణలతో సెబీ పవిత్రత మసకబారింది. దేశవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులు ప్రస్తుతం ప్రభుత్వానికి మూడు ప్రశ్నలు వేస్తున్నారు. సెబీ ఛైర్‌పర్సన్ మాధవీ పురి ఇంకా ఎందుకు రాజీనామా చేయలేదు. ఒకవేళ ఇన్వెస్టర్లు తాము కష్టపడి సంపాదించిన డబ్బును కోల్పోతే ఎవరు జవాబుదారిగా ఉంటారు. ప్రధాని మోడీనా, సెబీ ఛైర్‌పర్సనా? లేదా అదానీనా? ఈ అంశాన్ని సుప్రీంకోర్టు మరోసారి సుమోటోగా పరిశీలిస్తుందా? అని ఎక్స్ వేదికగా పశ్నలు లేవనెత్తారు. దీనివల్ల భారతీయ స్టాక్ మార్కెట్‌లో గణనీయమైన ప్రమాదం పొంచి ఉందనే విషయం ప్రజల దృష్టికి తీసుకురావడం లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడిగా తన బాధ్యత అని పేర్కొన్నారు.

బంగ్లాదేశ్‌లో అస్థిరత..

# మధ్యప్రదేశ్‌కు భారీ నష్టం



**భోపాల్, ఆగస్టు 12:** బంగ్లాదేశ్‌లో కొన్నాళ్లుగా నెలకొన్న రాజకీయ సంక్షోభం వల్ల.. ఆ దేశంతో వాణిజ్యం నిర్వహిస్తున్న భారతీయ రైతుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మధ్యప్రదేశ్‌లోని ఆవాల పంటను వేసే రైతులకు ఇప్పుడు ఇక్కట్లు వచ్చాయి. ఎందుకంటే.. ఆవాలకు చెందిన పంట.. గ్వాలియర్-ఛంబల్ లోయల్లో ఎక్కువగా పండుతుంది. అయితే ఆ ఆవాల నుంచి తీసిన డీ ఆయిల్డ్ కేక్ (డిఒసి)ను ఎక్కువగా బంగ్లాదేశ్‌కు ఎగుమతి చేస్తారు. ప్రస్తుతం రెండు దేశాల మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో.. ఆవాలకు చెందిన డీ ఆయిల్డ్ కేక్ ఎగుమతి నిలిచిపోయింది. ఇప్పటికే మధ్యప్రదేశ్‌లో సుమారు 15 కోట్ల నష్టం వాటిల్లింది. ఇంకా సుమారు 20 వేల మంది రైతుల జీవనం దెబ్బతింటోంది. ఆవాలకు చెందిన డిఒసిని.. బంగ్లాదేశ్‌లో పౌల్ట్రీ, ఫిష్, యానిమల్ ఫీడ్‌గా వాడతారు. ఛంబల్ ప్రాంతంలో సుమారు 50 ఆవాల ఆయిల్ మిల్స్ ఉన్నాయి. దీంతోపాటు రాజస్థాన్, యుపిలో మరో 150 మిల్లులు ఉంటాయి. ఈ మిల్లులో తయారయ్యే 90 శాతం డిఒసి బంగ్లాదేశ్‌కు ఎగుమతి అవుతుంది. బంగ్లాదేశ్‌లో వ్యాపారం నిలిచిపోవడంతో.. తమ వద్ద మిల్స్ స్తంభించిపోయినట్లు మిల్లర్ల సంఘం అధ్యక్షుడు సంజీవ్ జిందాల్ తెలిపారు. గ్వాలియర్ ప్రాంతంలో ప్రతిరోజు సుమారు 3500 టన్నుల డిఒసిని ఉత్పత్తి చేస్తారు. సాంకు, రైరు రైల్వే స్టేషన్ల ద్వారా ఆ ఉత్పత్తులను బంగ్లాదేశ్‌కు తరలిస్తారు. ప్రతినెలా ఆ ఎగుమతి విలువ సుమారు 150కోట్లు ఉంటుంది. దీంతోపాటు రైల్వే శాఖకు సుమారు కోట్లల్లో నష్టంవస్తోంది. అకస్మాత్తుగా ఉత్పత్తి నిలిచిపోవడం, ఎగుమతి స్తంభించడంవల్ల వేలసంఖ్యలో ఉద్యోగుల్ని ఇళ్లకు పంపాల్సి వచ్చినట్లు సంజీవ్ జిందాల్ తెలిపారు.



జపోరిజియా అణువిద్యుత్ కేంద్రంలో భారీగా మంటలు..

# నిందించుకొంటున్న రష్యా, ఉక్రెయిన్

**కీవ్, ఆగస్టు 12:** ఐరోపాలో అతిపెద్ద అణువిద్యుత్ కేంద్రాల్లో ఒకటైన ఉక్రెయిన్‌కు చెందిన జపోరిజియాలో భారీగా మంటలు ఎగసిపడుతున్నాయి. ప్రస్తుతం ఈ ప్లాంట్ నియంత్రణ రష్యా అధీనంలో ఉంది. ఈ ప్లాంట్‌లో మాస్కో దళాలే పేలుళ్లకు పాల్పడ్డాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. వారు కీవ్‌ను బ్లాక్ మెయిల్ చేసేందుకు ఈ చర్యకు పాల్పడ్డారన్నారు. మరోవైపు రష్యా మాత్రం ఉక్రెయిన్ దళాలు ప్రయోగించిన ఫిరంగి గుండ్ల కారణంగానే మంటలు వ్యాపించాయని చెబుతోంది. ప్రస్తుతం ఆ ప్రదేశంలో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ సిబ్బంది కూడా ఉన్నారు. ప్రస్తుతానికి ఎటువంటి అణు లీక్‌చోటుచేసుకోలేదని చెప్పారు. మంటలు వ్యాపించిన ప్రదేశానికి తమను వెళ్లనీయాలని కోరారు. మరోవైపు ఆ అణువిద్యుత్ కేంద్రానికి సంబంధించిన కూలింగ్ టవర్‌లో భారీగా మంటలు చెలరేగాయి. ఈ విషయాన్ని అక్కడ విధులు నిర్వహిస్తున్న రష్యా నియమిత గవర్నర్ యూవ్‌గెవ్‌నీ బాలిటెస్కీ పేర్కొన్నారు. తమ దళాలు వాటిని సోమవారం నాటికి పూర్తిగా ఆర్పేశాయని వెల్లడించారు. 2022లో రష్యా దళాలు ఈ అణుకేంద్రాన్ని తమ ఆధీనంలోకి తీసుకొన్నాయి. దీంతో రెండేళ్ల నుంచి ఇక్కడ విద్యుదుత్పత్తిని నిలిపివేశారు. మొత్తం ఆ రియాక్టర్లను ఈ ఏడాది ఏప్రిల్ నుంచి కోల్డ్ షట్‌డౌన్‌లో ఉంచారు. తాజాగా ఈ ప్లాంట్ కూలింగ్ టవర్‌పై డ్రోన్ దాడిని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ నిపుణులు ఎక్స్‌లో వెల్లడించారు.

# వరుసగా ఆరోసారి అగ్రస్థానంలో 'ఐఐటి మద్రాస్'




**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** దేశంలో ఉత్తమ విద్యాసంస్థల జాబితాను కేంద్ర విద్యాశాఖ సోమవారం విడుదల చేసింది. ఇందులో 'ఐఐటి మద్రాస్' మరోసారి ది బెస్ట్ అనిపించుకుంది. అత్యుత్తమ విద్యాసంస్థగా వరుసగా ఆరో ఏడాది అగ్రస్థానంలో నిలిచింది. ఇక, ఉత్తమ విశ్వవిద్యాలయాల విభాగంలో ఐఐఎస్‌సి బెంగళూరు మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ కింద రూపొందించిన ఈ జాబితాను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నేడు విడుదల చేశారు. యూనివర్సిటీలు, కాలేజీలు, రీసెర్చ్‌ఇన్‌స్టిట్యూషన్లు, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ, మెడికల్ ఇలా మొత్తం 13 విభాగాల్లో ర్యాంకులను ప్రకటించారు. విద్యాసంస్థల్లో అందిస్తోన్న విద్యాబోధన, కల్పిస్తున్న సౌకర్యాల ఆధారంగా 2016 నుంచి ఈ ర్యాంకులను కేంద్రం ప్రకటిస్తోంది. మొత్తంగా ఉన్నత విద్యాసంస్థల్లో ఐఐటి మద్రాస్ మొదటి స్థానంలో ఉండగా ఐఐఎస్‌సి బెంగళూరు రెండు, ఐఐటి బాంబే మూడో స్థానంలో ఉన్నాయి. టాప్ 10లో ఎనిమిది ఐఐటీలు, ఎయిమ్స్ ఢిల్లీ, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీకి చోటు దక్కింది. విశ్వవిద్యాలయాల పరంగా ఐఐఎస్‌సి బెంగళూరు, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, జామియా మిలియా ఇస్లామియా మొదటి మూడు స్థానాలు దక్కించుకున్నాయి. కళాశాలల విభాగంలో హిందూకాలేజీ, మిరాండా కాలేజీ, సెయింట్ స్టీఫెన్ కాలేజీ టాప్ 3లో ఉన్నాయి. ఇవన్నీ ఢిల్లీలోనే ఉన్నాయి. ఇంజనీరింగ్ విభాగంలో ఐఐటి మద్రాస్ వరుసగా 9వ సారి మొదటి స్థానం దక్కించుకుంది. ఐఐటి ఢిల్లీ, ఐఐటి బాంబే తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఐఐటి హైదారబాద్ ఎనిమిదో స్థానంలో ఉంది. ఫార్మసీ విభాగంలో జామియా హమ్‌దర్ద్ మొదటి స్థానంలో ఉంది. హైదారబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ రెండోస్థానం దక్కించుకుంది. బిట్స్ పిలానీ మూడో స్థానంలో నిలిచింది.



# అవినీతి కేసులో నిర్దోషిగా యూనస్

**ఢాకా, ఆగస్టు 12:** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథిగా మూడు రోజుల క్రితం బాధ్యతలు చేపట్టిన ముహమ్మద్ యూనస్‌కు ఓ అవినీతి కేసు నుంచి విముక్తి లభించింది. కేసులో ప్రాసిక్యూషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతి ఇవ్వాలని 'అవినీతి నిరోధక మిషన్' దాఖలు చేసిన దరఖాస్తును ఢాకాలోని ప్రత్యేక న్యాయస్థాన న్యాయమూర్తి మహ్మద్ రబీల్ ఆలం ఆమోదించారు. కార్మిక చట్టాల ఉల్లంఘనపై ఉన్న మరో కేసులోనూ యూనస్‌ను ముగ్గురు ఉన్నతాధికారులను నిర్దోషులుగా తేలుస్తూ ఢాకాలోని మరో న్యాయస్థానం ఈ నెల 7న ఉత్తర్వులిచ్చింది. షేక్ హసీనా పాలనలో యూనస్‌పై డజన్లకొద్దీ కేసులు నమోదైన విషయం తెలిసిందే. 2007లో సైనిక మద్దతులో ఏర్పడిన ప్రభుత్వం హసీనాబంగ్లాదేశ్‌లో ఉన్నప్పుడు హసీనా కారాగారం పాలయ్యారు. తానోక పార్టీ పెడతానని యూనస్ ఆ సమయంలో ప్రకటించడం హసీనాకు ఆగ్రహం కలిగించిందని, అందుకే పలుకేసులు మోపారని ప్రచారంలో ఉంది.

# 130 మంది ఆచూకీ కోసం ఎడతెగని గాలింపు



**వయనాడ్, ఆగస్టు 12:** కేరళలోని వాయనాడు జిల్లాలో కనీవినీ ఎరుగని రీతిలో నెలకొన్న ప్రకృతి భీభత్సంలో ఇప్పటికీ కానరాని 130 మంది ఆచూకీకోసం ఇప్పటికీ గాలింపుచర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. 200కిపైగా మృతదేహాలను గుర్తించారు. ఇప్పటికీ మరికొందరి జాడ కనిపించలేదు. దీనితో రెండు వారాలుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతూనే ఉంది. సుమారు 130 మంది ఆచూకీ ఇంకా లభించలేదని అధికారులు వెల్లడించారు. వీరికోసం చలియార్‌నది పరిసర అటవీప్రాంతాల్లో ముమ్మరగాలింపు చేపట్టినట్లు వెల్లడించారు. వయనాడ్‌లో జులై 30న కొండచరియలు విరిగిపడిన ఘటనలో 229 మంది చనిపోయినట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. వీరిలో 51 మందిని ఇంకా గుర్తించాల్సి ఉందని తెలిపింది. వీరికి సంబంధించిన డిఎన్ఎ నివేదిక ఆగస్టు 13లోగా వచ్చే అవకాశం ఉంది. మరోవైపు 130 మంది ఆచూకీ ఇంకా లభించలేదని ప్రభుత్వం ప్రకటించింది. వీరికోసం గడచిన రెండు వారాలుగా ముమ్మరగాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్, పోలీస్, అగ్నిమాపక అటవీశాఖలకు చెందిన 100 మంది సభ్యుల బృందం వరదలు చోటుచేసుకున్న ప్రాంతాన్ని జల్లెడపడుతున్నాయి. చలియార్‌నది పరీవాహకప్రాంతాలు, సమీప అడవులపై దృష్టిసారించినట్లు ఎడిజిపి ఎంఆర్ అజిత్‌కుమార్ పేర్కొన్నారు. అన్ని ప్రాంతాలను ఇప్పటికే ఒకసారి గాలించామని తాజాగా నది దాని తీరప్రాంతాలపై దృష్టిపెడుతున్నట్లు చెప్పారు. ఎగువ ప్రాంతం మొత్తం పూర్తిగాగా ప్రస్తుతం దిగువన తమ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతు న్నదన్నారు. అయితే నీటిస్థాయిలు తగ్గడంతో మృతదేహాలు బయటకు వస్తున్నాయని చెప్పారు. భారీ వర్షం కారణంగా సెర్చ్ ఆపరే షన్‌కు అంతరాయం కలుగుతోందన్నాయి. అయితే సోమవారం చేపట్టిన గాలింపులో పలు శరీరభాగాలు లభించినట్లు స్థానికంగా ప్రత్యక్ష సాక్షులు కొందరు వెల్లడించారు.

# అసోంలో భక్తులతో వెళుతున్న కారును ఢీకొన్న ట్రక్కు

## ఐదుగురు దుర్మరణం, మరో ముగ్గురికి తీవ్రగాయాలు



**కోక్రాఝార్, ఆగస్టు 12:** అసోంలోని కోక్రాఝార్ జిల్లాలో సోమవారం ఉదయం భక్తులతో వెళుతున్న ట్రక్కును కారు ఢీకొన్న ప్రమాదంలో అయిదుగురు మృతి చెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. గోస్సియాగాన్ పోలీసు స్టేషన్ పరిధిలోని కాచుగాన్‌లో జాతీయ రహదారి 27పై మహామాయ ఆలయ సమీపంలో వేగంగా వెళుతున్న ట్రక్కు భక్తులతో వెళుతున్న కారును బిష్మూరి వద్ద ఢీకొన్నది. ఈ ప్రమాదంలో అయిదుగురు భక్తులు ఘటనా స్థలంలోనే మృతి చెందగా మరొకరు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. కాగా ఈ ప్రమాదంలో తన ట్రక్కుతో వేగంగా కారును ఢీకొట్టి వాహనంతో సహా డ్రైవర్ పారిపోయాడని వారు తెలిపారు. ఈ ప్రమాదంలో కారులోని మరో ఇద్దరు కూడా తీవ్రంగా గాయపడ్డారు. మృతులను సుక్రాన్ రాయ్ (20), జైరాయ్ (11), బప్పి ఘోష్ (21), వాసుదేవ్ రాయ్(22), నబా ఘోష్(26)గా పోలీసులు గుర్తించారని, వీరంతా గోస్సాయిగాన్ సబ్‌డివిజన్ పరిధిలోని హాథీగఢ్ గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. కాగా ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రిలో చేర్పించారని, వారి పరిస్థితి ప్రమాదకరంగానే ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కాగా ప్రమాదస్థలికి పోలీసులు చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారని, కేసును దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అతిపెద్ద పౌరరవాణా డ్రోన్‌ను పరీక్షించిన చైనా




**బీజింగ్, ఆగస్టు 12:** చైనా అతిపెద్ద పౌర రవాణా డ్రోన్‌ను పరీక్షించింది. ఇది రెండు టన్నుల సరుకులను తీసుకొని ప్రయాణించగలదు. చైనా డ్రోన్ల విషయంలో వేగంగా పురోగతి సాధిస్తోంది. తాజాగా అతిపెద్ద పౌర రవాణా డ్రోన్‌ను పరీక్షించింది. దీనిని ఆ దేశానికి సిచువాన్ టెంగ్డెన్ సైన్స్ టెక్ ఇన్నోవేషన్ సంస్థ తయారు చేసింది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా డ్రోన్ల తయారీ, విక్రయాల్లో చైనా అగ్రస్థానంలో ఉంది. రెండు ఇంజిన్లతో పనిచేసే ఈ గ్రోన్ ఏకంగా 2 టన్నుల పేలోడ్‌ను మోసుకెళ్లగలదు. సిచవాన్ ప్రావిన్సులో జరిగిన ఈప్రయోగం సందర్భంగా దాదాపు 20నిమిషాల పాటు అది ప్రాయణించింది. ఈ డ్రోన్ రెక్కల పొడవు 16 మీటర్లు ఎత్తు15 అడుగులు ఉంది. పూర్తిగా ప్రభుత్వ నిధులతోనే దీనిని నిర్మించారు. ప్రపంచ వ్యాప్తంగా వినియోగించే సెస్నా 172 విమానం కంటే కొంచెం ఎక్కువ పొడవే ఉంటుంది. ఇప్పటికే చైనా జూన్‌లో ఏవియషన్ ఇండస్ట్రీ కార్పొరేషన్ తయారు చేసిన హెచ్100 అనే కార్గో డ్రోన్‌ను పరీక్షించింది. ఇది దాదాపు 700 కేజీల బరువు తీసుకొని ..520 కిలోమీటర్లు ప్రయాణించింది. వచ్చే ఏడాది టీపీ 2000 అనే యూఏవీని పరీక్షించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇది 2 టన్నుల పేలోడ్‌తో 2,000 కిలోమీటర్లు ప్రయాణించగలదని అంచనాలు వేస్తున్నారు. చైనా ప్రభుత్వం ఇటీవల కాలంలో ఆల్టిట్యూడ్ ఎకానమీ (తక్కువ ఎత్తులో కార్యకలాపాలు నిర్వహించే ఆర్థిక వ్యవస్థ)ను కూడా బలోపేతం చేయాలని నిర్ణయించింది. ఇది 2023 నాటికి నాలుగు రెట్లు పెరిగి 270 బిలియన్ డాలర్లకు చేరుతుంది. ఆ దేశ ఏవియేషన్ రెగ్యులేటరీ అంచనా వేసింది. దీనిని ప్రయాణికులను, సరుకులను రవాణా చేయాలని పేర్కొంది. దీంతో ఈ ఏడాది ఏప్రిల్ గ్వాంగ్జుకు చెందిన ఈ హాంగ్ హోల్టింగ్స్ అనే సంస్థకు చెందిన మానవ రవాణా డ్రోన్‌కు అనుమతులిచ్చింది. 2023 నాటికి చైనాలో దాదాపు 2,000కు పైగా సంస్థలు డ్రోన్ల తయారీ డిజైన్‌లో పనిచేస్తున్నాయి.

# తుర్కియేలో బయటపడిన 13,000 యేళ్లనాటి రాతి క్యాలెండర్!



**అంకారా, ఆగస్టు 12:** తుర్కియేలో పరిశోధనలు చేస్తున్న సమయంలో 13,000 ఏళ్లనాటి రాతి క్యాలెండర్ బయటపడినట్లు పురావస్తు శాస్త్రవేత్త తెలిపారు. ప్రపంచంలోని అతిపురాతనమైన క్యాలెండర్ దక్షిణ తుర్కియోలో లభ్యమైంది. అంతర్జాతీయ మీడియా తెలిపిన వివరాల ప్రకారం తుర్కియేలోని గ్లోబెక్లి టెపే వద్ద పురావస్తు శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్న తుర్కియేలోని గ్లోబెకి టేపె వద్ద పురావస్తు శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్న సమయంలో ఒక రాతి స్తంభం బయట పడింది. దానిపై సూర్యచంద్రులకు సంబంధించినవని పేర్కొన్నారు. ఇటువంటి చిహ్నాలను సుమారు 10, 850 బి.సి.లో చెక్కి ఉంటారని భావిస్తున్నారు. అప్పట్లో దీనిని ఓ క్యాలెండర్‌గా ఉపయోగించి ఉండొచ్చన్నారు. ఈ స్తంభంపై 365 వి-ఆకారపు చిహ్నాలు చెక్కి ఉన్నాయని, అందులో ఒక్కోవి ఒక్కోరోజును సూచిస్తోందని పేర్కొన్నారు. ఇందులో 12 చంద్ర నెలలు అదనంగా 11 రోజులు ఉన్నట్లు వివరించారు. అంతే కాకుండా ఓ పక్షిలాంటి ఆకారం చెక్కి దాని దానిచుట్టూ ఒకే విధమైన వి ఆకారపు చిహ్నాలు రూపొందించారని ఇవి అప్పటి కాలాలను సూచిస్తున్నాయని వెల్లడించారు. ఇటువంటి క్యాలెండర్ల ద్వారా అప్పటి వారు కాలాలను, వాతావరణాన్ని అంచనా వేసి ఉంటారని తెలిపారు. ఎడిన్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో అధ్యయనం చేస్తున్న రచయిత మార్టిన్ స్వెట్‌మాన్ ఈ స్తంభం గురించి మాట్లాడుతూ, ఇందులోని చిహ్నాలు అప్పటి పర్యావరణ వ్యవస్థలకు ఆధారాలు అని పేర్కొన్నారు. వీటి ఆధారంగా ఆదిమానవులు ప్రపంచాన్ని ఎలా గమనించేవారు? తిదితర విషయాలు, వారి ఖగోళ, సాంస్కృతిక పద్ధతులు తెలుస్తాయని పేర్కొన్నారు.

# నిందితుడు ఆసుపత్రి ఉద్యోగి కాదు..పోలీస్ వలంటీర్



**కోల్‌కత్తా, ఆగస్టు 12:** నగరంలోని ఆర్జీకార్ వైద్య కళాశాల బోధనాసుపత్రిలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారంచేసిన యువకుడు సంజయ్‌రాయ్ ఆసుపత్రి ఉద్యోగి కాదని బయటి వ్యక్తిని అయితే తరచూ క్యాంపస్‌లోని భవనాల్లో కనిపిస్తుండేవాడని పోలీసుల దర్యాప్తులో తేలింది. కోల్‌కత్తా పోలీసులకు సంజయ్‌రాయ్ సివిల్ వలంటీరుగా పనిచేసాడని తేలింది. సివిక్ వలంటీర్లు అంటే వివిధ రకాల పనులకోసం ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ప్రకృతి ఉపద్రవాల్లో సహకరించేదుకుగాను కాంట్రాక్టు పద్ధతిలో నియమించుకుంటుంటారు. నెలసరి 12వేల రూపాయలు చొప్పున చెల్లింపులు చేస్తారు. ఈ వలంటీర్లు రెగ్యులర్ పోలీసులకు వర్తించే ఎలాంటి సదుపాయాలు ఉండవు. 2019లో కోల్‌కత్తా పోలీస్ శాఖలో డిజాస్టర్‌మేనేజ్‌మెంట్ వలంటీరుగా నియమితుడయ్యాడు. ఆ తర్వాత ఆర్జీకార్ మెడికల్‌కళాశాల ఆసుపత్రి పోలీస్ ఔట్‌పోస్టుకు బదలీ అయ్యాడు. ఇక కళాశాలలో అన్ని విభాగాల్లో అందరితోనూ పరిచయాలు పెంచుకున్నాడు. రోగుల ప్రవేశానికి సంబంధించి పై అధికారుల వద్ద పైరవీలుచేసి కొంతమేర రాకెట్ నడిపించాడని పోలీసుల దర్యాప్తులో తేలింది. అలాగే నర్సింగ్‌హోం సమీపంలోనే రోగుల బంధువులకు పడకలు ఏర్పాటుచేసి వారినుంచి ఛార్జిలు వసూలు చేసేవాడు. రెగ్యులర్ పోలీస్ కాకపోయినా రాయ్ తన పలుకుబడిని ఉపయోగించి పోలీస్ బ్యారక్‌లలోనే ఉండేవాడు. కోల్‌కత్తాపోలీస్ అని రాసి ఉన్న టిషర్టు ధరించి తిరుగుతుండేవాడు. ఆతడి బైక్‌కు కూడా కెపిట్యాగ్ ఉండేది. తనకుతానుగా కోల్‌కత్తాపోలీస్ అని చెప్పుకుని తిరుగుతుండేవాడు. అరెస్టుచేసిన పోలీసులకు వెంటనే నేరం అంగీకరించాడు. కావాలనుకుంటే నన్ను ఉరితీయండి అంటూ బదులిచ్చినట్లు తెలుస్తోంది. ఆతని ఫోన్ మొత్తం పోర్న్ వీడియో క్లిప్‌లతో నిండిపోయి ఉందని పోలీసులు తెలిపారు.

# రూ. 32వేలు పంపాలని బ్లాక్‌మెయిల్: సుప్రియా సూలే



**ముంబయి, ఆగస్టు 12 :** సైబర్ కేసులు ఇటీవల కాలంలో పెరిగిపోతున్నాయి. నేరగాళ్ల బారిన ప్రముఖ వ్యక్తులు పడుతున్నారు. నంబర్ తీసుకొని, బెదిరిస్తున్నారు. భయపడ్డారో ఇక అంతే సంగతులు ఎన్సీపీ నేత, భారమతి ఎంపీ సుప్రియా సూలే కూడా సైబర్ నేరగాళ్ల బారిన పడ్డారు. ఆమె వాట్సప్ నంబర్ హ్యాకయ్యింది. సోషన్ మీడియాలో ట్వీట్ చేశారు. 400 డాలర్లు పంపించాలని కోరారట. మన కరెన్సీలో రూ.32వేలు పంపించాలని అడిగారట. అకౌంట్ నెంబర్ కూడా పంపించారని సుప్రియా సూలే వివరించారు. సుప్రియా సూలే ఒక్కరే కాదు ఎన్సీపీ జనరల్ సెక్రటరీ అదతి వాట్సప్ నంబర్ కూడా హ్యాకయ్యింది. రూ.10 వేలు పంపించాలని ఆమెను అడిగారట. నగదు పంపిస్తామని వారికి చెప్పామని, దాంతో 10వేలు పంపించాలని ఆమెను అడగారట. నగదు పంపిస్తామని వారికి చెప్పామని, దీంతో బ్యాంక్ ఖాతా వివరాలు అందజేశారని సుప్రియా సూలే వివరించారు. వాట్సప్ హ్యాక్ అయ్యిందని యావత్ పోలీసు స్టేషన్‌లో సుప్రియా సూలే ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం నా ఫోన్ చక్కగా పని చేస్తోంది. వాట్సప్ వర్క్ అవుతోంది. వాట్సప్ బృందం మంచి సహకారం అందజేశారు. పుణే రూరల్ పోలీసుల సహాయం మరిచిపోలేను. నిన్న ఎవరైనా నాకు మేసేజ్ చేసి ఉంటే క్షమించగలరు. ఎందుకంటే ఆ సయంలో మీకు సమాధానం ఇవ్వలేను. ఇప్పుడు, వాట్సప్ పని చేస్తుంది అని సుప్రియా సూలే ఎక్స్‌లో ట్వీట్ చేశారు. బడ్జెట్ సమావేశాల తర్వాత తనకే ఆదాయపు పన్ను శాఖ నుంచి నోటీసులు వచ్చాయని సుప్రియా సూలే వివరించారు. అదేంటో తెలియదు. నేను పార్లమెంటులో మాట్లాడిన ప్రతిసారి నోటీసులు వస్తాయి. అదే కేసు గురించి నోటీసులు ఇస్తారు. వారికి వివరణ ఇస్తా. ఏమి జరగదు. దీనికి సంబంధించిన సమాచారం మీకు కూడా అందజేస్తాను. నేను ఊరికే ఆరోపణలు చేయడంలేదని సుప్రియా సూలే స్పష్టం చేశారు.

# దిగివచ్చిన రిటైల్‌ద్రవ్యోల్బణం

## జులై నెలలో 3.54% నమోదు



**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** రిటైల్‌ద్రవ్యోల్బణం జులై నెలలో 3.54శాతానికి దిగివచ్చింది. రిజర్వు బ్యాంకు అంచనాలు నాలుగుశాతం కంటే తగ్గింది. గడచిన ఐదేళ్లలో మొట్టమొదటిసారి రిజర్వుబ్యాంకు అంచనాలకంటే దిగివచ్చిందని తెలుస్తోంది. ఆహార ఉత్పత్తులధరలు కొంతమేర నెమ్మదించడమే ఇందుకుకారణమని ప్రభుత్వం చెపుతోంది. వినియోగరంగధరలసూచీ ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం ఈ ఏడాది జూన్‌నెలలో 5.08శాతంగా ఉన్న సంగతి తెలిసిందే. అదే గత ఏడాది జులై నెలలో 7.44శాతంగా నమోదయింది. ఆహార ఉత్పత్తుల విభాగంలో జులై నెల ద్రవ్యోల్బణం 5.42 శాతంగా ఉంది. జూన్‌లో 9.36 శాతంగా ఉందని జాతీయ అర్థగణాంకశాఖ ప్రకటించింది. 2019 సెప్టెంబరులో ఒక్కసారి మాత్రమే రిటైల ద్రవ్యోల్బణం నాలుగుశాతంగా నమోదయింది. భారతీయ రిజర్వుబ్యాంకు ద్రవ్యోల్బణం నాలుగుశాతానికి రెండు పాయింట్లు అటూ ఇటూగా ఉండేవిధంగా కార్యాచరణ చేపట్టాలన్న లక్ష్యాలకు అనుగుణంగానే ఉందని మార్కెట్ నిపుణలు చెపుతున్నారు.

## విజయవంతంగా ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ (ఎపిఎస్ఎన్) సదస్సు



ఆరిలోవ, ఆగస్టు 12, ప్రభాతవార్త

ఆరిలోవ అపోలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ టి. రవిరాజు ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ (ఎపిఎస్ఎన్) వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి ఏపీలో జీవందాన్ (అవయవ మార్పిడి కార్యక్రమం) స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ ఏడాది తిరుపతిలో 10, 11 తేదీల్లో విజయవంతంగా ఎపిఎస్ఎన్ వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీ నలుమూలల నుండి దాదాపు 200 మంది నెఫ్రాలజిస్టులు హాజరయ్యారు. ప్రతి ఏడాది ఎపిఎస్ఎన్ కాన్ఫరెన్స్ సందర్భంగా గోల్డ్ మెడల్ ఒరేషన్‌ను అందించడానికి ప్రఖ్యాత నెఫ్రాలజిస్టులు ఆహ్వానించబడ్డారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్విమ్స్ డైరెక్టర్, వీసీ డాక్టర్ ఆర్వీ కుమార్ హాజరయ్యారు. ఈ ప్రారంభ ప్రసంగాన్ని చెన్నైకి చెందిన ప్రఖ్యాత నెఫ్రాలజిస్ట్ డాక్టర్ జార్జి అబ్రహం అందించారు.

## అక్రమ వ్యాపారం నియంత్రించేందుకు అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేసుకోవాలి




విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

ఆసియా సెక్యూరిటీ యాంటీ కౌంటర్‌ఫిటింగ్ ట్రేడ్‌మార్క్ అండ్ బ్రాండ్ ప్రొటెక్షన్ పేరిట ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ హెడ్ ఇల్లీసిట్ ట్రేడ్ ప్రివెన్షన్ రోడ్నీ వాన్ డోరెన్ మాట్లాడుతూ ఆ ముప్పును అరికట్టేందుకు కఠినమైన నియంత్రణ చట్టాలను జారీ చేయడంతో పాటు అక్రమ వాణిజ్యాన్ని ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ సహకారం ఉంటుందో తెలిపారు. ఢిల్లీలో జరిగిన రెండు రోజుల సదస్సు అక్రమ వ్యాపారం నకిలీలకు వ్యతిరేకంగా పోరాటంలో సహకారం ఐక్యత శక్తి అనే అంశంపై దృష్టి సారించింది. అనుమతించే నియంత్రణను అనుసరించాలి చివరిగా చట్టపరమైన పరిశ్రమ ఇంటర్ లా ఎన్‌ఫోర్స్ మెంట్ ఏజెన్సీ సహకారంతో మెరుగైన సహకారం ద్వారా దేశీయ అమలు ప్రభావాన్ని బలోపేతం చయడం అని వివరించారు. వివిధ పరిశ్రమలలో అక్రమ వ్యాపారం నకిలీలకు సంబందించిన తాజా పోకడలు పరిణామాలు, బెదిరింపులు పరిష్కారాల గురించి చర్చలు జరుపుతున్న నిపుణుల అంతర్జాతీయ ప్రేక్షకులను ఈ సదస్సు ఆసియా పసిఫిక్ ప్రాంతంపై ప్రత్యేక దృష్టితో విజయవంతమైన వ్యూహాలు విజయవంతమైన కేస్ స్టడీస్ అత్యాధునిక సాంకేతికతలను పరిశోధించేందుకు ఇది ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందించింది.

## థాయిలాండ్ వేదికపై నగరానికి చెందిన తన్వి రిషిక



### భారతదేశం తరపున మోడలింగ్ పోటీలో విజయఢంకా

విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

థాయిలాండ్‌లో జరిగిన జూనియర్ మోడల్స్ ఇంటర్నేషనల్ పోటీలో నగరానికి చెందిన తన్వీ రిషిక తన విశేష ప్రతిభ కనబరచి రెండవస్థానంలో నిలిచింది. వివిధ దేశాలలో నిర్వహించిన పోటీలలో విజేతల మధ్య జరిగిన ప్రిటీన్ కేటగిరీలో నగరానికి చెందిన తన్వి రిషిక రెండవ స్థానంలో ట్రోఫీ కైవసం చేసుకుంది. దీనితోపాటు కాస్ట్యూమ్ విభాగంలతో బెస్ట్ రెప్రెజెంటేషన్ ఫ్రొమ్ ఇండియా సూపర్‌టీలెంట్ ఆఫ్ సీజన్ అవార్డులనను సొంతం చేసుకొంది. ఈసందర్భంగా తన్వి రిషిక మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చాలా ఫ్యాషన్ షోల్లో విజేతగా నిలిచానని తెలిపింది. రిషిక తండ్రి సరేష్కు మార్ మాట్లాడుతూ తన కుమార్తెకు ఉన్న ఆసక్తిని గమనించి ఫ్యాషన్ రంగంలో ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రా ఫ్యాషన్ పోటీల్లో కూడా తన కుమార్తె విజేతగా నలిచిందన్నారు. ఈసందర్భంగా జారీ ఎత్నిక్ వేర్, సూర్యప్రభ నందిని, రోహిత్, అరుణ్‌రతన్, నరిష్ మాస్టర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగాఈనెల 15వ తేదీ గురువారం నాడు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ హార్షవర్ధన్ ఎం బి బి ఎస్ ఓ ప్రకటనలో తెలిపారు ఆగస్టు 15న అక్కయ్యపాలెం సమీప రామచంద్రానగర్ ఫోర్త్ లైన్లో నిర్వహించనున్న ఈ ఉచిత వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలనిఆర్ఎంపీ బోయిన శ్రీనివాసరావు కోరారు. ఈ శిబిరానికి వైద్యులు డా.వి మన్మధరావు డా.ఆనందకుమారి, దొండపర్తికి చెందిన శ్రీనివాసా ల్యాబ్ ప్రతినిధులూ హాజరవు తారన్నారు. ఈ శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలతో పాటు అవసరమైన వారికి మందులూ ఉచితంగానే అందజేస్తామని శ్రీనివాసరావు ఆ ప్రకటనలో తెలియజేశారు.

## రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫార్మసిటీ ఎండి డా పిపిలాల్ కృష్ణ



ఆగనంపూడి, ఆగస్టు 12, ప్రభాతవార్త

రాంకీ ఫౌండేషన్ 18వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం రాంకీ పరిపాలన కార్యాలయ ఆవరణలో విశాఖ ఫార్మాసిటీ సహకారంతో రోటరీ క్లబ సౌజన్యంతో ఉచిత రక్తదాన రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖ ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. పి పి లాల్ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు ఈసందర్భంగా లాల్ కృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో అవసరమైన మేరకు రక్తనిధి కేంద్రం నందు రక్తం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెనుకబడిన జిల్లాలు ఉమ్మడి విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో గర్భిణీల ప్రసవ సమయంలో రక్తం అందక చాలామంది మహిళలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈసమస్య ను అధిగమించాలి అంటే ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు రాంకీ ఫౌండేషన్ వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ కె శ్రీనివాస రావు, విశాఖ ఫార్మాసిటీ డీజీఎం, గిరిధర్ జల్లి, రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ కె శ్రీకాంత్, విశాఖ ఫార్మాసిటీ రాంకీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఈ ఉచిత రక్తదాన శిబిరంలో 150మంది పాల్గొని రక్తదానం చేశారు.

## మే సైన్స్‌పై పేరుతో చికెన్ పాక్స్ షింగిల్స్ పై జీఎస్‌కే అవగాహన

విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

చికెన్ పాక్స్ షింగిల్స్ పట్ల ప్రజల్లో అవగాహన పెంచేందుకు గ్లాక్సో స్మిత్‌క్లైన్ ఫార్మాస్యూటికల్ లిమిటెడ్ జీఎస్కె నూతన ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రముఖ నటులు అమితాబ్ బచ్చన్ మనోజ్ పహ్వా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. పాటుగా చికెన్‌పాక్స్, షింగిల్స్ మధ్య శాస్త్రీయ సంబంధాన్ని వివరిస్తున్నారు పాటుగా చికెన్‌పాక్స్ షింగిల్స్ మధ్య శాస్త్రీయ సంబంధాన్ని వివరిస్తున్నారు. మధుమేహం ఉన్నవారిలో షింగిల్స్ పెరిగేందుకు ఉన్న అవకాశాలను సైతం చర్చిస్తున్నారు జీఎస్కే ప్రతినిధి వేసింట్ ఎంవలప్‌మెంట్ హెడ్ విశ్వేశా అగర్వాల్ వెల్లడించారు. 50ఏళ్లు పైబడిన పెద్దలను షింగిల్స్ దాని నివారణ గురించి వైద్యులతో మాట్లాడమని అన్నారు. చికెన్‌పాక్స్ ఉంటే వారి శరీరంలో నిద్రాణమైన వైరస్ తిరిగి క్రియాశీలకం కావడం వల్ల షింగిల్స్ వస్తుందని చెందే ప్రమాదం 40శాతం ఎక్కువ అన్నారు. రక్తంలో అధిక చక్కెర స్థాయి రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తాయని చికెన్‌పాక్స్ వైరస్ క్రియాశీలకంగా మారటం తో పాటూ షింగిల్స్ ఏర్పడే ప్రమాదాన్ని పెంచుతుందని చెప్పారు.

## కేంద్రమంత్రులతో భేటీ అయిన మూర్తి

అల్లిపురం, ఆగస్టు 12, ప్రభాతవార్త



కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు కిషన్ రెడ్డిలతో ప్రముఖ సామాజిక విశ్లేషకులు సనమూర్తి వివిధ బీసీ సంఘాల పై మంత్రులతో భేటీ అయ్యారు. ఢిల్లీలో ఈమేరకు వారిని ప్రత్యేకంగా కలుసుకుని వెనుకబాటు తనంతో ఉన్న ఉత్తరాంధ్ర ప్రాంత వాసులకు కేంద్రప్రభుత్వంలో వివిధ శాఖలలో తగిన ప్రాతినిధ్యం కల్పించి గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. న అత్యధిగా శిష్టకరణం కళింగ వైశ్యులు సొండీలు, అరవ కులాలకు సంబంధించి ఓబిసి జాబితాలో చేర్చే అంశంపై కేంద్రానికి తగు రీతిన సిఫార్సులు చేయాలని వినతిపత్రం అందించారు. కేంద్ర మంత్రులతో పాటు బిజెపి సీనియర్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ఎంపీలు అప్పలనాయుడు, ఆర్ కృష్ణయ్య తదితరులను కలిసి వెనుకబాటు తనంతో ఉన్న కులాలను తక్షణం ఓబీసీ జాబితాలో చేర్చి రిజర్వేషన్లు కల్పించాలని వారిని కోరారు. బీసీ నేతలు పోలుమాహంతి ఉమామహేశ్వరరావు, చౌదరి, లాడే కిషోర్ నాగేశ్వరరావు, తదితరులతో తమ సమస్యలతో భేటీ అయ్యారు.

## మైనార్టీ హక్కు పరిరక్షణ సమితి ప్రధానకార్యదర్శిగా మహమ్మద్ గౌస్

జగదాంబ, ఆగస్టు 12, ప్రభాతవార్త



విశాఖ జిల్లా మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి ప్రధానకార్యదర్శిగా 21వ వార్డుకు చెందిన సంఘసేవకుడు మహమ్మద్ గౌస్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ ఫారూ షబ్బీర్ విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రాన్ని అందచేసారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఫారూఖ్ మాట్లాడుతూ త్వరలో విశాఖలోని అన్ని నియోజకవర్గాలకు అధ్యక్షులను నియమిస్తామని చెప్పారు. మైనార్టీ సమస్యల పరిరక్షణ కోసం నిరంతరం కృషిచేస్తామని పేర్కొన్నారు. మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎంతో గౌరవప్రదమైన పదవిని కేటాయించడం తన అదృష్టమన్నారు. ముస్లిం మత పెద్దలకు, జిల్లా అధ్యక్షులు అస్లంఖాన్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

అరకులోయ, ఆగస్టు 12, ప్రభాతవార్త:



అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2024 - 2025 విద్యా సంవత్సరమును గాను అడ్మిషన్లు ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు తెలిపారు. సోమవారం విలేకరులతో వారు మాట్లాడుతూ కళాశాల నందు మొదటి కౌన్సిలింగ్‌లో సీటు పొందిన విధ్యార్ధినీలు వారి యొక్క ఒరిజినల్ ధృవ పత్రాలతో కళాశాల యందు పరిశీలన చేయించుకుని అడ్మిషన్ పొందారని, 280 సీట్లుకు గాను 255 మంది మొదటి కౌన్సిలింగ్ లో సీట్లు పొందినట్లు తెలిపారు. ఈ నెల 16 వరకు విధ్యార్ధినీలు కళాశాలలో అడ్మిషన్ పొందుటకు అవకాశం ఉందని, దీనిని విధ్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కొయ్యూరు తహశీల్దార్‌గా తిరుమలరావు



కొయ్యూరు, ఆగస్టు12, ప్రభాతవార్త

మండల నూతన తహశీల్దార్‌గా తిరుమలరావును ఉన్నతాధికారులు నియమించారు. ఈమేరకు నూతన తహశీల్దార్ తిరుమలరావు నేడో,రేపో బాధ్యతలు స్వీకరించనున్నారు. గతంలో తిరుమలరావు మండలానికి తహశీల్దార్‌గా పనిచేసారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల ముందు రెవెన్యూశాఖలో జరిగిన తహశీల్దార్ల బదిలీల్లో భాగంగా తిరుమలరావు ఇక్కడి నుండి బదిలీకావడంతో అప్పట్లో రాజేశ్వర్రావును మండలతహశీల్దార్‌గా ఉన్నతాధికారులు నియమించిన సంగతి పాఠకులకు విధితమే. అయితే తహశీల్దార్ రాజేశ్వర్రావు ఇటీవల బదిలీకావడంతో అప్పటినుండి డిటి సీతారామ్ ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా వ్యవహరిస్తున్నారు. కాగా తాజాగా తిరుమలరావును ఉన్నతాధికారులు మరలా మండలానికి బదిలీచేయడంతో ఆయన నేడో,రేపో నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించనున్నట్టు మండలతహశీల్దార్ కార్యాలయవర్గాలు తెలిపాయి.

## సాయిబాబా ఆలయంలో 'అన్నసంతర్పణ'

### ఘనంగా క్రీ.శే.జలుమూరిఅప్పారావు పదోవర్ధంతి

కొయ్యూరు, ఆగస్టు12, ప్రభాతవార్త



మండలంలో శింగవరానికి చెందిన క్రీ.శే.జలుమూరి అప్పారావు పదోవర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం కుటుంబీకులు శింగవరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక షిరిడిసాయిబాబా ఆలయంలో క్రీ.శే.జలుమూరి అప్పారావు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి, భారీఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 400మంది ఈ అన్నసంతర్పణలో పాల్గొని, జ్ఞాపకార్ధ ప్రసాదాన్ని స్వీకరించారు. చుట్టుప్రక్కల గ్రామస్థులందరికీ సుపరిచితులైన క్రీ.శే.జలుమూరి అప్పారావు తనవంతుగా ప్రజలకుచేసిన సేవలను ఈ సంధర్భంగా ప్రజలు గుర్తుచేసుకున్నారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమంలో కుటుంబీకులు జలుమూరి నాగేశ్వర్రావు, జలుమూరిచంద్రశేఖర్, గణబాబు, గిరిబాబు, గోవింద్, ఆనంద్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల అనధికార విక్రయాల ముఠాపై దర్యాప్తు చేపట్టాలి

జగదాంబ, ఆగస్టు 12, ప్రభాతవార్త



పిల్లలను అనధికార విక్రయాలు జరుపుతూ పట్టుబ డ్డ ముఠాపై విశాఖ నగర పోలీసులు వివిధ కోణాల్లో సూక్ష్మ దృష్టితో దర్యాప్తు చేపట్టాల్సిన అవసరం ఎంతై నా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిర క్షణ కమిషన్ సభ్యులు గొండుసీతారాం అన్నారు. ఈ విక్రయ సభ్యుల చేతుల్లోనుంచి పలీసులు స్వాధీనం చేసుకున్న ఐదు నెలల చిన్నారిని కెజిహెచ్‌లో సోమ వారం ఆయన పరామర్శించి, చిన్నారి ఆరోగ్యపరిస్థితిని కెజిహెచ్ సూపరింటెండెంట్‌ను అడిగి తెల్సుకుని నాణ్యమైన వైద్యం అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కేసును ఛేధించిన నగర టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ అభినందిస్తుం దన్నారు. ఈ కేసు వెనుకున్న ముఠా మూలలపై ప్రత్యేక దృష్టి నిలిపి ఎంతటివారైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్ఎంఒ డాక్టర్ ధవళ భాస్కర్‌రావు, జిల్లా బాలల పరిరక్షణ విభా గం అధికారులు రమేష్, మమత, ఒన్‌స్టాప్ సెంటర్ ప్రతినిధి శరణ్య, కెజిహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్యాన్ని మెరుగుపరచండి....

7వ పేజీ తరువాయి..

పునరుద్ధరించాలని సమీపంలోనున్న అన్నా క్యాంటీన్‌ను పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని పర్యవేక్షక ఇంజనీర్ రామ్మోహన్‌రావుకు కమిషనర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో సహాయ వైద్యాధికారి డాక్టర్ కృష్ణరాజు ఏపీడి శ్రీరామ్, టిపిఓ తేజేశ్వరరావు వార్డు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలుపై సాగిన మండలపరిషత్ సమావేశం



రాజవొమ్మంగి, అగస్టు 12, ప్రభాతవార్త

మండలపరిషత్ సర్వసభ్య సమావేశం యంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన సమస్యలపై అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కాకుండా సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని లబ్బర్తి యంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. మండల పరిషత్‌లో సమస్యలు చెప్పినా పరిష్కారం అవ్వడం లేదని దూసరపాము యంపిటిసి నల్లా సత్తిబాబు తెలిపారు. విద్యుత్ వీధి లైట్లు వేయడానికి కూడా ఎవ్వరూ రావడం లేదని జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అన్నారు. సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ ఉండటం లేదని గడుఒకుర్తి సర్పంచ్ సవిరాల చంద్రుడు అన్నారు. కొండపల్లి గ్రామంలో మూడు విద్యుత్ స్థంబాలుకావాలని సర్పంచ్ జగన్నాథం వెల్లడించారు. మర్రిపాలెం పోలాల్లో విద్యుత్ స్థంబం లేక ఎదురుకర్రపై విద్యుత్ లైను ఏర్పాటు చేసారని యంపిటిసి మీనవల్లి సుబ్బారావు తెలిపారు. చికిలింత, లబ్బర్తి సర్పంచులు విద్యుత్ సమస్యలపై ఏకరువు పెట్టారు, అంతరాయం ఏర్పడితే పట్టించుకునే నాధుడే లేరనిమండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు అన్నారు. విద్యుత్ సమస్యలపై సర్పంచులు ఎన్నిసార్లు పిర్యాదులు చేస్తారని వెంటనే పరిష్కరించాలని యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. రాజవొమ్మంగి, జెడ్డంగి, లాగరాయి పిహెచ్‌సిల్లో ఎమ్మెల్యే శిరీషాదేవి ఇన్వర్టర్లని ఏర్పాటు చేయడంపై పిహెచ్‌సిల వైద్యులు అభినందనలు తెలిపారు. లాగరాయి పిహెచ్‌సికి అంబులెన్స్ కావాలని డా.ఉషశ్రీ తెలిపారు. మండలంలో పంటలను ఇక్రాప్ నమోదుపై, ఏఓ రమేష్‌నాయు డు వివరించారు. ఇక్రాప్ నమోదు వివరాలను తెలిపాలని పెద్దిరాజు అన్నారు. ఉపాధిహామీ ప్రగతిని ఏపిఓ సురేష్‌కుమార్ వివరిం చారు. గతంలో జరిగిన రోడ్లుకు బిల్లులు అవ్వ లేదని పెద్దిరాజు, కుంజం జగన్నాధంలు అన్నారు. ఆర్‌డబ్ల్యుయస్ ఏఇ సీతారాం నాయక్ జలజీవన్ మిషన్‌లో జరిగిన పనులు, కొండపల్లిలో చేతిపంపులు బాగుచేయలేదని జగన్నాధం తెలిపారు. వంచంగిలో త్రాగునీటి పథకం పాడయిపోయిందని యంపిటిసి చిన్నాలమ్మ అన్నారు. ఉర్లాకులపాడు, మారేడుబాక గ్రామాల్లో త్రాగునీటి పథకాలుపై సర్పంచ్ ఆదిరాజు సమస్యలు వివరించారు. సింగంపల్లిలో త్రాగునీటి సమస్యను సర్పంచ్ సుబ్బలక్ష్మి వెల్లడించారు. పశువైద్యసేవలు, గోకులాలుపై పశువైద్యాధి కారి తరుణ్‌కుమార్ వివరించారు. ఇరిగేషన్‌శాఖ పనులను ఏఇ హరి వివరించారు. ఉపాధిహామీ సామాజిక తనిఖీపై ఎస్సార్పీ వివరించారు. 16న రెవిన్యూ గ్రామసభలు ప్రారంభమవుతాయని డిప్యూటీ తహశీల్దారు సత్యనారాయణ అన్నారు. ఈకార్యక్రమంలో యంపిపి వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వర రావు, వైస్‌యంపిపిలు జుర్రా రాజేశ్వరి, సప్పా సత్యచంద్రరాణి, యంపిటిసిలు ఆవుగడ్డ నిర్మలాదేవి, సుంద్రు లోవలక్ష్మి, నల్లా సత్యనారాయణ, కానెం అచ్చియ్యమ్మ, కనిగిరి గంగదుర్గ, డిప్యూటీ తహశీల్దారు అల్లి సత్యనారాయణ, సిడిపిఓ ఎల్ .దేవమణి, ట్రైబుల్ వెల్ఫేర్ ఏఇ వీరభద్రరావు, ఏఓ రమేష్‌నాయుడు, జిసిసి మేనేజర్ విజయలక్ష్మి, ఏపియం ఆదినారాయణ, సర్పంచులు గొల్లపూడి రమణి, లోతా రాజ్యలక్ష్మి, మిరియాల గణిలక్ష్మి, మిరియాల సత్యవతి, చీడి శివ, సుబ్బలక్ష్మి, కె.మురళీకృష్ణ, వెంకటలక్ష్మి, బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, కోండ్ల సూరిబాబు, కూంద్రు కాంతం, ఆదిరాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన

### మీ కోసం కార్యక్రమం ద్వారా ఇంటెన్సి ఫైడ్ ఐఈసి ప్రచారం - జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హారేంధిర ప్రసాద్




మధురవాడ, ఆగస్టు 12, ప్రభాతవార్త

మీకోసం కార్యక్రమం ద్వారా ఇంటెన్సి ఫైడ్ ఐఈసి ప్రచారాన్ని జిల్లాలో 12వరకు 8వారాలు పాటు డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఒక్కో వారం ఒక్కో నినాదంతో ప్రచారం కొనసాగుత ంందని అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో ఎయిడ్స్ నియంత్రణ విభాగం రూపొందించిన మీ కోసం కార్యక్రమం గోడపత్రికను మాకు తెలుసా....? లోగోను కలెక్టర్ సంబందిత అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈసందర్భంగ కలెక ్టర్ మట్లాడుతూ జిల్లాలో హెచ్ఐవి, ఎయిడ్స్ నియంత్రణ పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని అన్నారు. మండల ప్రాంతాల్లో కళాజాతల ద్వారా అవగహన కల్పించాని అన్నారు. అర్బన్ ప్రాంతాల్లో ర్యాలీలు ఇతరత్రా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఇందులో అందిరనీ భాగస్వాములను చేయాలని కోరారు. ఎన్జీఓల సహకారంతో సెక్స్ వర్కర్లకు, డ్రైవర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సి ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని హాట్ స్పాట్స్‌ను గుర్తించి అటువంటి ప్రదేశాల్లో కూడా హెచ్ఐవి, ఎయిడ్స్ లైంగికంగా సంక్రమిచే వ్యాధుల పట్ల పూర్తిస్థాయిలో అవగాహనా కల్పించాలని హితవు పలికారు. ఎస్ హెచ్ జిలకు, పాఠశాల కళాశాల రెసిడెన్సీయల్ స్కూల్స్ హాస్టల్ విద్యార్థులకు అవగాహన కల్పించేలా సంబందిత అధికారులు చర్యలు తిసీకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈసమావేశంలో డిఎంహెచ్ఓ డా.పి జగన్నాధరావు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డా.పూర్ణేంద్ర బాబు, డిఈఓ ఎల్ చంద్రకళ డిఆర్డిఏ పీడి ఎం శోభారాణి ఐసీడీఎస్ పీడీ జి జయదేశవి, బీసీ సంక్షేమం సాంఘిక సంక్షేమ శాఖాధికారులు కె శ్రీదేవి, కె రామారావు ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి
## కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది

### ఎమ్మెల్సీ వేపాడు చిరంజీవి



విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

ఉపాధ్యాయ సమస్యలు వేగంగా పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని శాసనమండలి సభ్యులు వేపాడు చిరంజీవి రావు అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఉపాధ్యాయ సమస్యల పైసమావేశం నిర్వహించాము సమావేశంలో 22ఉపాద్యాయ సంఘాలు వారు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల మా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను విద్యాశాఖమంత్రి నారా లోకేష్ సృష్టికి తీసుకువెళ్తాం అని చెప్పారు. 117జిఓ రద్దు చేస్తామని గతంలో టిడిపి చెప్పింది కచ్చితంగా జీవో ను రద్దు చేస్తాము అని అన్నారు. వీలైనంత తొందరలో ఉపాధ్యాయుల సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుంది అని చెప్పారు. వర్క్ అడ్జస్ట్మెంట్ ప్రక్రియ ఈనెల 16నుంచి ప్రారంభం అవుతుంది. మెరిట్, రోస్టర్ విదానానికి అనుగుణంగా సీనియారిటీని నిర్ణయిస్తారు. ఉపాధ్యాయులకు వర్క్ అడ్జస్ట్మెంట్ లు మండల పరిధిలోనే జరుగుతాయని తెలిపారు. ప్రతి పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. దీనిని ప్రభుత్వం పరిగణంలోకి తీసుకుంది. వర్క్ అడ్జస్ట్మెంట్ విషయంలో ఉపాధ్యాయులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు అని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో ఏ పాఠశాల మూతపడే పరిస్థితి ఉండదు అని పేర్కొన్నారు.

## వైసీపీకీ మరో దారుణమైన ఓటమి తప్పదు



### తెలుగుశక్తి అధ్యక్షుడు బివి.రామ్

విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

వైసిపి కామ పిశాచాల జాబితాలోవిజయసాయిరెడ్డితోపాటు దువ్వాడ శ్రీనివాస్ పేరు కూడా చేరిందని తెలుగుశక్తి అధ్యక్షుడు బివిరామ్ ఎద్దేవా చేసారు.న రాబోయే ఉమ్మడి విశాఖజిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఘన విజయం సాధించి కూటమి విజయ పరంపరను కొనసాగిస్తుందన్నారు. మరోవైపు వైసిపికి మరో దారుణమైన ఓటమి తప్పదన్నారు.సోమవారం హోటల్ దసపల్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకవేళ అభ్యర్థిని ప్రకటించని పక్షంలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతానన్నాను. అప్పుడు కూడా కూటమి మద్దతుతోనే బొత్స సత్యనారాయణపై గెలుపు బావుట ఎగురవేస్తానని ఆశాభావం వ్యక్తం చేసారు. నిజానికి బొత్స సత్యనారాయణకు ఏ మాత్రం పౌరుషం ఉన్నా పోటీ నునం చి తప్పుకోవాలన్నారు. కేవలం బొత్స సత్యనారాయణ ఆశాభావం వ్యక్తం చేసారు. నిజానికి బొత్స సత్య నారాయణకు ఏ మాత్రం పౌరుషం ఉన్నా పోటీ నుంచి తప్పుకోవాలన్నారు. కేవలం బొత్స సత్యనారా యణను మాత్రమే కాకుండా ఆయన కుటుంబ మొత్తానికి సమూలంగా గత ఎన్నికల్లో ప్రజలు చావుదెబ్బ కొట్టరన్నారు. అయినప్పటికి ఏదో సాధించేస్తానని ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థిగా నిలబడడం హాస్యాస్ప దంగా ఉందని వ్యాఖ్యా నించారు. బొత్స సత్యనారాయణతోపాటు వైఎస్ జగన్మోహా నరెడ్డి ఎన్ని పగటికలలు కన్నా..ఫలితం ఉండదని స్పష్టం చేసారు. ఇక వైసిపి అసలు రాజకీయపార్టీ కానేకాదని.. వైసిపి కామపిశాచాల పార్టీ అని ఎద్దేవా చేసారు. విశాఖపట్నం రాజ్యసభ ఎంపి విజయ సాయిరెడ్డి, అనంతపురం మాజీ ఎంపి గోరంట్ల మాధవ్, సంబరాల రాంబాబుతోపాటు ఇప్పుడు వైసిపి కామ పిశాచాల జాబితాలో దువ్వాడ శ్రీనివాస్ పేరు కూడా చేరిందన్నారు. నిజంగా వైయస్ జగన్మోహన్ రెడ్డికి చితశుద్ధి ఉంటే కామకలాపాల ఆరోణలు వచ్చిన వారిని వెంటనే వైసిపి నుంచి తొలగించాల్సిం దన్నారు. అలా చేయలేదంటే వైసిపి పార్టీ ఎంత నీచమైన స్థితిలో ఉందో ప్రతి ఒక్కరికి అర్థం అవుతుందన్నారు. పరిస్థితులకు అనుగుణంగాప్రజల మనోభావాలను తెల్సుకున్న ఎంపిటిసిలు,జడ్పీటిసిలు కూడా రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల లో బొత్స సత్యనారాయణకు ఓటు వేసే పరిస్థితి లేదన్నారు. జివిఎంసిలో వైసిపికి ఎటూ బలం లేదని తేలి పోయిందని, ఇక మిగిలిన ఎంపిటిసిలు, జడ్పీటిసిలు తమ ఆత్మప్రభోధానికి లోబడి వైసిపికి బుద్ధిచెప్పేందుకు సిద్ధమవుతున్నారన్నారు. వైసిపి ఎన్ని క్యాంప్ రాజకీయాలు చేసుకున్నా ఓటమి తప్పదనే విషయాన్ని గ్రహించాలన్నారు. బొత్స సత్యనారాయణకు నిజంగా తెలివితేటలు ఉంటే..మరో ఘోరమైన అవమానాన్ని ఎదుర్కొనే ముందే ఎమ్మెల్సీ ఎన్నికల పోటీ నుంచి తప్పుకుని విశ్రాంతి తీసుకోవాలని బివిరామ్ సూచించారు.

## 31వ వార్డు కనకల దిబ్బ ప్రాంతంలో ..

7వ పేజీ తరువాయి..

తెలుసుకున్నారు. శిధిలావస్థలో ఉన్న భవనంకు ఆనుకొని వున్న ప్రజల సమస్యలను పరిష్కారించాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలిగిన తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలిగిన తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నేతలు, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం 34వ వార్డులో జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాగోతి గణేష్, ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం గణేష్‌తో కేక్ చేయించి పెళ్లిరోజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.


**వార్త VAARTHA CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, **Aripaka Parvathi** W/O Aripaka Venkata Visweswara Rao, R/O D.NO. 1-140/1, Munagapaka, Visakhapatnam, Changing my Name from Aripaka Parvathi to Talabathula Parvathi W/O Aripaka Venkata Visweswara Rao henceforth being called as **Talabathula Parvathi** for all purposes.

(Ro.No.19460)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
JNPC బ్రాంచ్ (కోడ్ : 21123), పరవాడ, అనకాపల్లి జిల్లా

**ఋణగ్రహీత కొరకు డిమాండు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (ఇక మీదట "చట్టం"గా పరిగణించబడును)

1) ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా : 1) శ్రీ చావ శ్రీనివాసు, తండ్రి. రాధాకృష్ణ, జిఎఫ్-3, భావన హెవెన్స్, రామచంద్ర రిడ్జ్ వెనుక వైపున, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046. 2) శ్రీమతి చావ మనీషా, భర్త. శ్రీనివాసు, జిఎఫ్-3, భావన హెవెన్స్, రామచంద్ర రిడ్జ్ వెనుక వైపున, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046.

2) లోన్ పేరు మరియు అకౌంట్ నెం. : Home Loan A/c No.40764972934

3) చెల్లించవలసిన బకాయి మొత్తము : తేది.10.07.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.30,95,672/- (అక్షరాల ముప్పై లక్షల తొంభై ఐదు వేల ఆరు వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే) మరియు తేది.11.07.2024 నుండి తదుపరి వడ్డీతో కలిపి చెల్లించవలెను ఒప్పందపూర్వక వడ్డీ రేటుతోనూ మరియు సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి కూడ పై బకాయి మొత్తముతో చెల్లించుటకు మీరు బాధ్యత వహించవలెను.

4) డిమాండు నోటీసు తేది : 12.07.2024 ఎన్‌పిఏ తేది : 04.07.2024

5) తనఖా ఉంచబడిన స్థిరాస్తి వివరములు : షెడ్యూల్-సి : భాగం-1 : (షెడ్యూలు బి) నందు చెప్పబడిన దస్తావేజుల నందు ఉన్న అన్ని తనఖా ఆస్తి అనగా, ప్రస్తుతము ఉన్న ఆస్తి, నిల్వలు, పుస్తక జమలు, ఇంకనూ రావలసినవి, వినియోగ స్టోర్స్, విడిభాగములుతో కలిపి ఉన్న మరియు తనఖా ఉంచబడిన చర ప్లాంటు & మిషనరీ మొదలగునవి., **లేవు**

భాగం-2 : బ్యాంకు వారికి తనఖా ఉంచిన ఆస్తి దస్తావేజు(లు) / పత్రములు (షెడ్యూల్ బి లో చెప్పిన వివరములు.

షెడ్యూల్-ఎ : విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధి, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూర్మన్నపాలెం గ్రామం, సర్వే నెం.105/2 మరియు 105/3 భాగం ప్రకారం విస్తీర్ణం 1365 చ॥గ॥లు లేదా 1141.72 చ॥మీ॥లులోని స్థలం. మొత్తం ఆస్తి హద్దులు : **తూర్పు** : బిల్లా కోటేశ్వర రావు, అన్నం మోహన రావు, కామేశ్వర రావు గార్లకు చెందిన స్థలం - 117 అ॥లు, **దక్షిణం** : సర్వే నెం.135/3ఎ లోని భూమి - 105 అ॥లు, **పడమర** : గవర్నమెంట్ భూమి - 117 అ॥లు, **ఉత్తరం** : 30 అ॥ల వెడల్పు రోడ్డు - 105 అ॥లు.

షెడ్యూల్-బి : విశాఖపట్నం జిల్లా యొక్క కూర్మన్నపాలెం గ్రామంలోని షెడ్యూల్-ఎ నందు మొత్తం విస్తీర్ణం 1365 చ॥గ॥లు స్థలంలోని విస్తీర్ణం 954.82 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న 45.38 చ॥గ॥లు లేదా 37.943 చ॥మీ॥లులోని **భావన హెవెన్స్** నందు గ్రౌండ్ ఫ్లోర్‌లోని 1030 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలతో కలిపి) **ఫ్లాట్ నెం.జి-3** తో ఉన్న నివాసయోగ్యమైన ఆర్‌సిసి ఫ్లాట్ డి.నెం. 31-1-9/2, అసెస్‌మెంట్ నెం.1086534488, కరెంట్ సర్వీస్ మీటర్ నెం.11133000K2009127తో కలదు మరియు 80 చ॥అ॥లుతో కార్ పార్కింగ్‌తో **రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.606/2022, తేది.07.02.2022 ప్రకారం శ్రీ చావ శ్రీనివాసు, తండ్రి. రాధాకృష్ణ మరియు శ్రీమతి చావ మనీషా, భర్త. శ్రీనివాసు గార్ల** పేరున కలదు. హద్దులు : **తూర్పు** : ఓపెన్ టు స్కై, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : మెట్లు మరియు కామన్ కారిడార్, **ఉత్తరం** : లిఫ్ట్ మరియు టాయిలెట్స్.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదారులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, JNPC బ్రాంచ్ (21123), పరవాడ, అనకాపల్లి జిల్లా** వారి నుండి ఋణ సౌకర్యములు పొంది ఉన్నారు. సదరు ఋణ సౌకర్యములు పైన పేర్కొన్న ఆస్తిని ఋణగ్రహీత హామీగా ఇచ్చియున్నారు. ఋణం యొక్క నియమ నిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపించిన డిమాండు నోటీసులు తిరిగి వచ్చినందున / తిరుగు రశీదులపై ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున ఈ పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిలకు రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమైనది.

తేది : 12.08.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : పరవాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, JNPC బ్రాంచ్



### వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా
# నామినేషన్ వేసిన బొత్స

విశాఖపట్నం ఆగస్టు 12 , ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కేవలం తమ ఉనికిని చాటుకుంటూ వైసిపి నాయకులపై పెత్తనం చేసేందుకే కూటమి పార్టీలు తమ అభ్యర్థిని బరిలోకి దింపుతున్నాయని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొత్స సత్యనారాయణ ఆగ్రం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు కోసం వైసిపి నేతలతో కలిసి సోమవారం ఆయన నామినేషన్ సమర్పించేందుకు కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపి 838 ఓట్లున్నాయని, వాటిలో మిగతా 9లో

### 31వ వార్డు కనకల దిబ్బ ప్రాంతంలో
# పర్యటించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గంలో 31వ వార్డు పరిధిలో కనకల దిబ్బ ప్రాంతంలో శిధిలావస్థలో వున్న భవనంను కూల్చివేస్తున్న నేపథ్యంలో భవనానికి చుట్టుపక్కల ఉన్న వాంబే కాలనీ ప్రజలు భయభ్రాంతులకు గురై స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దృష్టికి పలువురు స్థానిక నేతలు తీసుకురాగా, వెనువెంటనే సంఘటన స్థలానికి ఎమ్మెల్యే వంశీ చేరుకొని ప్రజలను సమస్యను అడిగి మిగతా 6లో

### గ్రామాలపై
# దృష్టి పెట్టండి

## హోంమంత్రి అనిత



నక్కపల్లి, ఆగస్టు 12, ప్రభాతవార్త

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన ఎన్నికలు ఇచ్చిన హామీలు ప్రకారం వాటికి పరిష్కారానిన చూపించే దిశగా గ్రామస్థాయిలో నాయకులందరూ దృష్టి పెట్టాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనితమ్మ సూచించారు. క్యాంపు కార్యాలయం వద్ద ఆదివారం రాత్రి పాకరావుపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో నియోజకవర్గానికి సంబంధించిన కొన్ని విషయాలపై చర్చించారు. కొద్ది రోజుల్లో గ్రామాల్లో పర్యటించేందుకు సిద్ధంగా ఉన్నానని ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈసమావేశంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అమలకంటి అబద్ధం పెద్దిరెడ్డి చిట్టిబాబు, జానకి శ్రీను, కురందాసు నూకరాజు తోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

### పారిశుధ్యాన్ని
# మెరుగుపరచండి..

## జీవీఎంసి కమిషనర్ పి.సంపత్‌కుమార్



విశాఖపట్నం, ఆగస్టు 12, ప్రభాతవార్త

జివిఎంసీ 8వ జోన్‌లో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్ జోనల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జోన్8లో బుచ్చి రాజుపాలెం బబాజీ జంక్షన్ తదితర ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటించారు. ఈపర్యటనలో కమిషనర్ పలు ప్రాంతాలలో పారిశుధ్యం పనులను గమనిస్తూ నిత్యం వీధులను కాలనీలను శుభ్రం చేసేటప్పుడు వచ్చేవ్యార్థాలను తరలించేందుకు వాహనాలను సమయానుకూలంగా వెంటనే ఏర్పాటు చేసుకొని తరలించాలని తద్వారా డస్ట్ బిన్ ఫ్రీ వార్డులుగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రాణాళికలు చేపట్టాలని జోన్-8 పారిశుధ్య పనులను మరింత మెరుగుపరచుటకు చర్యలు చేపట్టాలన్నారు ప్రధాన కాలువలో వ్యర్థాలను తొలగింస్తున్న పారిశుధ్య కార్మికునితో మాట్లాడుతూ రోజూ ఎన్ని గంటలు ఏ ఏ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నానని ఆరా తీస్తూ ఆరోగ్య పరిరక్షణకు చేతిక గ్లౌజులు వేసుకొని పారిశుధ్య పనులు చేపట్టాలని సూచిస్తూ...అన్ని పారిశుధ్య కార్మికులకు కల్పించకుండా కేవలం ప్రధాన కాలువలను పరిశుభ్రపరుచుటకు పారిశుధ్య కార్మికులకు ప్రత్యేకించి విధులు కేటాయించాలని తద్వారా నిత్యం కాలువలు వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంటాయని అలాగే కాలువలలో నివాసితులు వ్యర్థాలు వేయకుండా వారికి అవగాహన చేపట్టే కార్యక్రమాలు నిర్వహించాలని జోనల్ కమిషనర్ హేమావతిని కమిషనర్ ఆదేశించారు. బాజీ జంక్షన్ నివాసిత ప్రాంతంలో ప్రధాన రోడ్డు దగ్గర మరమ్మత్తు గురైన కాలువను సరిచేసి మిగతా 6లో

### బీజేవైఎం ఆధ్వర్యంలో 65మీటర్ల
# జాతీయ జెండాతో తిరంగా యాత్ర



పాడేరు, ఆగస్టు 12, ప్రభాతవార్త

బీజేవైఎం అరకు పార్లమెంట్ ఆధ్వర్యంలో సోమవారం అరకు నియోజకవర్గం హుకుంపేట మండల కేంద్రంలో 65మీటర్‌ల జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మాట్లాడుతూ యువత, విద్యార్థులు, ప్రజలు జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. దేశం కోసం పోరాటం చేసి వీర మరణం చెందిన స్వాతంత్ర సమర యోధులు, ఆర్మీజవాన్‌ల ప్రాణ త్యాగాలు మరువలేనివని అన్నారు. వారి ఆశయాల సాధనకు యువత నడుం బిగించాలని అన్నారు. దేశాన్ని విచ్ఛిన్నాం చేసుందుకు దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలు అప్రకటిత మేధావులు విపరీతంగా ప్రయత్నం చేస్తున్నారని కావున ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం భద్రంగా ఉందని పేర్కొన్నారు. దేశాన్ని విభజించి పాలించాలని చూసే వాళ్ళని తరిమి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మఠం శాంతకుమారి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొట్ట గుల్లి సింహాచలం నాయుడు హుకుంపేట ఏంఈఓ ఈశ్వర్‌రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గెమ్మెలి కొండబాబు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్యకొండబాబు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు నల్ల రామకృష్ణ కే.రాఘవేంద్రరావు పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూఆ కృష్ణరావు మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెనుమాక రవి కుమార్ వెంకటరమణ మాస్టర్, దేవన్‌రాజు బాబురావు, బీజేపీ మండల నాయకులు గాసనన గణేష్, రామచంద్రమూర్తి బాలకృష్ణ, సింహాచలం మిగతా 9లో

### సీక్రెట్
# డెకాయ్ ఆపరేషన్

-అక్రమంగా శిశువులను విక్రయించే ముఠా అరెస్ట్

-కేజీహెచ్‌ను సందర్శించి వివరాలు వెల్లడించిన సీపీ



9లో

### బిగ్ స్క్రీన్ స్టేజి పరిసరాలను
# చక్కటి కళాకృతులతో తీర్చదిద్దండి..



9లో

### విశాఖ భద్రత దృష్ట్యా..
# రాత్రి గస్తీ పెంచాం



- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలే
- అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడానికి సమర్ధవంతంగా పెట్రోలింగ్

9లో

- శిశు మరణాలపై ప్రత్యేక దృష్టి
- విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

## ఎమ్మెల్యే కూన రవి కుమార్‌ను కుటుంబ సమేతంగా కలిసి సత్కరించిన సనపల వరప్రసాద్



మాధవధార, ఆగస్టు, 12, ప్రభాతవార్త

ఆమదాలవలస శాసన సభ్యులు కూన రవి కుమార్‌ను శ్రీకాకుళంలోని ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంట్ అధికార ప్రతినిధి, 50వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సనపల వరప్రసాద్ కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారం చేసి సాయిబాబా జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గడిచిన 35సంవత్సరాలనుండి తెలుగుదేశం పార్టీ పటిష్టత కోసం పాటు పడడం జరిగిందని రానున్న నామినేటెడ్ పోస్టులలో అత్యుత్తమ స్థానం కల్పించాలని కోరారు.ఇందులో భాగంగా మాధవధార,మురళీ నగర్ ప్రాంతంలో జంట గ్రామాల భూములను నిషేధిత భూముల జాబితా (22ఏ)లో చేర్చడం పట్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారని 22ఏ నుంచి ఉపశమనం కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా కూన రవి కుమార్ మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో ఎన్నో రకాల తప్పుడు డాకుమెంట్స్ తో రిజిస్ట్రేషన్ లు జరిగాయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి వేల సంఖ్యలో పిర్యాదులు అందుతున్నాయని,వచ్చే వారం నుంచి ప్రతి నియోజకవర్గంలో భూ వివాదాలు,రిజిస్ట్రేషన్ లు పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతుందని నిషేధిత భూముల జాబితా (22ఏ)పై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తామని అన్నారు.

## భూమండలం మీద మొట్ట మొదట వృత్తి వ్యవసాయం



రైతులను గౌరవించడం మానవ ధర్మం

ఆనందపురం, ఆగస్టు, 12, ప్రభాతవార్త

భూ మండలం మీద మొట్ట మొదటగా ప్రారంభమైన వృత్తి వ్యవసాయమని గ్రీన్ క్లైమేట్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం చెప్పారు. ఆనందపురం మండలం చందక గ్రామంలో సోమవారం నగరంలోని ఇంటెల్లి విద్యా సంస్థ విద్యార్థులతో కలిసి వరి పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చిన్న వయసు నుంచే ప్రకృతి ఆధారిత వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పిస్తే మంచి ఫలితాలు సాధించ వచ్చని చెప్పారు. అందుకే విద్యార్థులు వ్యవసాయ దారులతో మమేకమైతే సహనం, నిబద్ధత, కలిసిమెలిసి జీవించడం, సమయపాలన, కలుపు గోరు తనం, పరిపాలనా దక్షత, సమస్త జీవులను కాపాడుకునే తత్వం అలవడుతాయన్నారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి వారి నాట్లు వేశారు ఈ కార్యక్రమంలో టీచింగ్ ఫ్యాకల్టీ జయశ్రీ, శ్రీలత, మాధురి, సత్యవతి, కృష్ణ, గ్రీన్ క్లైమేట్ సంస్థ వాలంటీర్లు జెనపరెడ్డి రవితేజ, ఇళ్ళ కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నిభందనలు అతిక్రమించిన విద్యా సంస్థల వాహనాలపై కేసులు



ఆనందపురం, ఆగస్టు, 12, ప్రభాతవార్త

నిభందనలు అతిక్రమించిన విద్యా సంస్థల వాహనాలపై రవాణా శాఖ అధికారులు సోమవారం కేసులు నమోదు చేశారు. ఉప రవాణా కమిషనర్ రాజారత్నం ఆదేశాల మేరకు ఆనందపురం, అడవివరం, పెందుర్తి, వేపగుంట, ఎన్ ఏ డీ, మద్దిలపాలెం, ఎంవిపి కాలనీ, గంభీరం బోయిపాలెం ప్రాంతాలలో గల రహదారులలో తనిఖీలు నిర్వహించిన అధికారులు నిభందనలు అతిక్రమించిన 4 స్కూల్ బస్సులు, 12 ఆటోల పై కేసులు నమోదు చేశారు. ఇంత వరకు 86 బస్సులు, 38 ఆటోల పైన కేసులు నమోదు చేసి 9 బస్సులను, 5 ఆటోలను సీజ్ చేశామని అధికారులు చెప్పారు. తనిఖీలలో మోటార్ వెహికల్ ఇన్ స్పె క్టర్లు రాజారావు, బాలాజీ రావు, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లు సరుకులు సక్రమంగా ఇవ్వని అంగన్వాడీ టెండర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలి



గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ:

పాడేరు, ఆగస్టు, 12, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పెదబయలు మండలం మారుమూల ఇంజేరి, గిన్నెలకోట జామీ గూడ ప్రాంతాలకు నెల రోజులుగా అంగన్వాడీ గుడ్లు మరియు సరుకులు సప్లై చేయని అంగన్వాడి టెండర్ల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ: డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలకు పైగా అంగన్వాడి గుడ్లు మరియు గత రెండు నెలలుగా బాలమృతం సప్లై చేయలేదన్నారు. ఈ నెలకు సంబంధించి పప్పులు ,వంటనూనె సరుకులు సరఫరా చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా దారుణమన్నారు. గతంలో కూడా ఇదే అంగనవాడి టెండర్లు ఒక గుడ్డు 50 గ్రాములు ఉండవలసిన ఉండగా 25 నుంచి 30 గ్రాముల వరకు గుడ్లు సరఫరా చేసేవారని, దీనిపై అధికారులు దృష్టికి తీసుకెళ్లిన టెండర్లపై కనీసం చర్యలు తీసుకునే పరిస్థితి లేదని, అంగన్వాడి అధికారులు కనుసందానంలోనే ఈ వ్యవహారం అంతా కొనసాగుతుందని వారన్నారు అదేవిధంగా అల్లూరి జిల్లా పాడేరు మండలంలో వివిధ అంగన్వాడి సెంటర్ లో కూడా పర్యటించడం జరిగింది. అల్లూరి జిల్లా పాడేరు నడిబొడ్డున అంగన్వాడీ కేంద్రాలకు పాడైపోయిన గుడ్లు, ముక్కిపోయినటువంటి ,పప్పు బియ్యం, బెల్లం సప్లై చేస్తున్న పరిస్థితి ఉంది ఈ విషయం ఐసిడిఎస్ అధికారులకు తెలిసిన పట్టించుకునే పరిస్థితి లేదు, అంగన్వాడీ కేంద్రాల్లో ఎన్ని నాసిరకమైన వస్తువులు, పాడైపోయినటువంటి సరుకులు పంపిణీ చేసిన టెండర్లపై మాట్లాడిన ఐసిడిఎస్ అధికారులు ఏమి తెలియనటువంటి అంగన్వాడి టీచర్, ఆయలపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని చేస్తున్నారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ఎఫ్ఐ ఐక్య విద్యార్థి దినోత్సవం



దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 12, ప్రభాతవార్త

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఘనంగా ఎస్ఎఫ్ఐ ఐక్య విద్యార్థి ఆవిర్భావ దినోత్సవం విద్యార్థి మండల అధ్యక్షుడు గణేష్ చేతులమీదుగా జెండా ఆవిష్కరించారు. ఆ సంఘం కార్యదర్శి కృష్ణ మాట్లాడుతూ దేశంలో విద్యార్థి ఉద్యమాలు ఈనాటిది కాదని 1936 ఆగస్టు 12న మొదలైన విద్యార్థి ఉద్యమాలు నేటి వరకు విద్యార్థి సమస్యలు పరిష్కారం ధ్యేయంగా ఉద్యమాలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు బ్రిటిష్ పరిపాలన వ్యతిరేకంగా ఉద్యమాలు పోరాటాలు చేసి అనేక విద్యార్థి జీవితాలను త్యాగలు చేశారని గుర్తు చేశారు. కళాశాలలో హెల్త్ అసిస్టెంట్లు నియమించాలి, ప్రతి గిరిజన ఆశ్రమ పాఠశాలలో వర్కర్ల నియమించాలి, జియో నెంబర్ 3ని చట్టబద్ధత కల్పించాలి, గిరిజన ప్రాంతంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న డైట్ బిల్లులను వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు జీవన్, వంశి, దిలీప్, దేవుళ్ళు పాల్గొన్నారు.

## భారీ వాహనాల ఒత్తిడికి పైపు లైను పగిలి ఛిద్రమైన రోడ్డు





గోతులతో బోని రూట్లో రాక పోకలకు తీవ్ర ఇక్కట్లు

ఆనందపురం, ఆగస్టు, 12, ప్రభాతవార్త

అధ్వాన్నంగా ఉన్న రోడ్డుని కోట్లాది రూపాయలు వెచ్చించి విశాలమైన రోడ్డుగా నిర్మించారు. రాళ్లు రప్పలు మధ్య ప్రయాణ సాగించే వాహనదారులకు ఎంతో ఉప చమనం కలిగించారు. కానీ రోడ్డు మధ్యలో ఉన్న పైపులు విషయంలో శ్రద్ధ తీసుకోక పోవడంతో భారీ వాహనాల తాకిడి కి పైపులు పగిలి నీరు ఎగ జిమ్మడంతో రోడ్డు చిద్రమై వాహన రాకపోకలకు తీవ్ర ఆటంకంగామారింది. ఆనందపురం నుంచి బోని వెళ్లే రూట్లో విశాఖకు తాగు నీరు సరఫరా చేసే పైపులు రోడ్డు కింద నుంచి ఉన్నాయి. రోడ్డు నిర్మాణ సమయంలో చాలా చోట్ల పైపులను పక్కకు మళ్లించినా గొట్టిపల్లి కల్లాలు వద్ద తారు రోడ్డు మధ్యలో మాత్రం పైపు ఉండిపోయింది. అక్కడే ఉన్న ఓ పరిశ్రమ గోడౌన్ కు ప్రతి రోజు భారీ వాహనాల వస్తున్నాయి. దీంతో అక్కడ రోడ్డు కింద ఉన్న పైపుల పై వత్తిడి పడి పగిలి పోతున్నాయి. దీంతో నీరు బయటకు పొంగి పెద్ద గొయ్యి ఏర్పడి రోడ్డు కొట్టుకు పోయింది. రాక పోకలకు ఆటంకంగా మారింది. నీరుకలుషిత మవుతోంది. పైపు లైన్లు పగలడం, జీవీఎంసీ సిబ్బంది వచ్చి తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటున్నారు. శాశ్వత పరిష్కారం చేయడం లేదు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి పైపు లైన్లు లీకేజి సమస్యకు శాశ్వత పరిష్కారం చూడాలని వాహన చోదకులు కోరుతున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హర్ ఘర్ తిరంగా



అరకులోయ, ఆగస్టు, 12, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సోమవారం కళాశాలకు చెందిన జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్ నేతృత్వంలో విద్యార్థులతో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మన జాతీయ జెండాను ఇంటిపైన ఎగరవేయాలని విద్యార్థులకు సూచించారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు పి నాగబాబు, వై విజయలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో హర్ ఘర్ తిరంగా పై అవగాహన కలిగించడానికి ర్యాలీని నిర్వహించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె పుష్పరాజు, మహిళా కళాశాల వైస్ ప్రిన్సిపల్ పట్నాసి చలపతిరావు, అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్, పి సుందరి రాణి , ఎస్ రాజు , బి లచన్న, ఎస్ అప్పారావు, ఎస్ సోంబాబు , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అరకులోయలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



అరకులోయ, ఆగస్టు, 12, ప్రభాతవార్త

అరకులోయ లో సర్పంచ్ పెట్టెలి దాసు బాబు ఆధ్వర్యంలో సోమవారం పారిశుధ్య పనులు ముమ్మరంగా జరిగాయి. దీనిలో భాగంగా అరకులోయ ప్రధాన రహదారి లోని డివైడర్ పై ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తా చెదారాలను తొలగించారు. కాగా అరకులోయ పరిధిలో ప్లాస్టిక్, వాటర్ బాటిల్లు , పాలిథిన్ కవర్లు వాడకూడదని, డ్రైనేజీ పైన ఎటువంటి అక్రమ నిర్మాణాలు చేపట్టరాదని ఈ సందర్భంగా సర్పంచ్ దాసుబాబు తెలిపారు. అదేవిధంగా వ్యాపారస్తులు తమ దుకాణాలు ముందు తడి చెత్త కొరకు ఒకటి , పొడి చెత్త కొరకు మరొక డస్ట్ బిన్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆంధ్ర ఊటీ అరకులోయను మరింత అందంగా తీర్చిదిద్దాలని తమ పంచాయతీ లక్ష్యమని తెలిపారు . ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, సచివాలయం సిబ్బంది ప్రసాద్, భగత్ రామ్ మరియు వార్డు సభ్యులు కిముడు త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్‌లో వసతుల లేమిపై సుమోటాగా స్వీకరిస్తున్నాం

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

అనకాపల్లి, ఆగస్టు, 12, ప్రభాతవార్త

అన్నవరం బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ ప్రకారం శుచి, శుభ్రతలతో భోజనం పెట్టకపోవడం, మౌలిక సదుపాయాల లేమిపై సోమవారం వివిధ దిన పత్రికల్లో ప్రచురితమైన వార్తలకు సీరియస్ గా తీసుకుని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సుమోటోగా స్వీకరిస్తున్నట్టు కమిషన్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు. సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యవహారంలో హాస్టల్ సిబ్బంది విద్యార్థులను వేధింపులకు గురిచేస్తున్నారా, మరుగుదొడ్లు, ఇతర సదుపాయాలపైనా, బాలల హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నారా తదితర అంశాలపై సమగ్రంగా విచారణ జరిపి సాంఘిక సంక్షేమ శాఖాధికారులు, జిల్లా ఉన్నతాధికారులు త్వరిత గతిన తమకు నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. నివేదికలో పొందుపర్చిన అంశాల ఆధారంగా అధికారులు, సిబ్బందిపై చర్యలకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చట్టాన్ని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ సిఫారసులు చేయనున్నట్టు సీతారాం తెలిపారు.

## స్కూల్ పిల్లల వాహనాలను తనిఖీలు చేసి 16 కేసులు నమోదు చేసిన రవాణా శాఖ అధికారులు



మాధవధార, ఆగస్టు, 12, ప్రభాతవార్త

స్కూల్ పిల్లలను తీసుకు వెళ్లే బస్సులు,ఆటోలపై తనిఖీలు చేసి 4 బస్సుల పై,12 ఆటో ల పై కేసులు నమోదు చేయడం జరిగిందని ఉప రవాణా కమీషనర్ రాజారత్నం తెలిపారు.నగరంలో రవాణా శాఖ ఆదివారం బృందాలను ఏర్పాటు చేసే అడివివరం, ఆనందపురం, పెందుర్తి, వేపగుంట,ఎన్.ఏ.డి,మద్దిలపాలెం,యం.వి.పి కోలనీ, గంభీరం,బోయపాలెం ప్రాంతాలలో స్కూలు మరియు కాలేజీ బస్సుల పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వివిధ రకాల నిబంధనలను ఉల్లంఘించిన వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు.13.06.2024 నుండి నిన్నటి వరకు 86 కేసుల నమోదు చేసి 9 బస్సులను సీజు చేయడం జరిగిందని,అలాగే 38 ఆటో ల పై కేసులు నమోదు చేసి 5 ఆటోలను సీజు చేయడం జరిగిందని తెలిపారు.తనిఖీలు కొనసాగుతాయని వాహనదారులు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించి వాహనాలను నడపాలని అన్నారు.ఈ తనిఖీలలో మోటారు వాహన తనిఖీ అధికార్లు బి బాలాజీ రావు,మాధవి,రాజా రావు,ఏ.యం.వి.ఐ లు పి.శిరీష, సుమన్ కుమార్,దుర్గా ప్రసాద్,పార్వతి, పాల్గున్నారు.

## హర్‌ఘర్ తిరంగా కార్యక్రమానికి పదివేల రూపాయల జాతీయ జెండాలు



రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి లకే అబ్బాయి దొర జెండా అందజేత:

పాడేరు, ఆగస్టు, 12, ప్రభాతవార్త

దేశ వ్యాప్తంగా అన్ని ఇళ్ల పై జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ సమైక్యత భావాన్ని చాటాలని జాతీయ ,రాష్ట్ర పార్టీ ఆదేశాలు మేరకు హర్ ఘర్ తీరంగా కార్యక్రమంలో ప్రతీ కార్యకర్తలు ఇంటి పై జాతీయ జెండాను త్రివర్ణ పతాకాన్ని ఎగురవేలని బీజేపీ అరకు జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు పిలుపునిచ్చారు, సోమవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ సీనియర్ నాయకుడు రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి లకే బాలయ్య దొర ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు కు స్పందించి అరకు జిల్లా పార్టీకి పది వేల రూపాయలు జాతీయ జెండాలు(800) జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా బీజేపీ నేతలు కు అందించారు, ఈ సందర్భంగా జిల్లా పార్టీ నాయకులు లకే బాలయ్య దొరను అభినందించారు,ఈ కార్యక్రమంలో బీజేపీ అరకు జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణా రావు,బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాస పాపిటి రాజు,బీజేపీ సీనియర్ నాయకుడు కుడుముల వెంకట రమణ, బీజేపీ జిల్లా కోశాధికారి ఆనంద్, పాడేరు మండల బీజేపీ అధ్యక్షుడు పాంగి రవిచంద్ర, పాల్గొన్నారు.

## కొత్త రైల్వే లైన్ మంజూరు ఏజన్సీ ప్రాంత ప్రజలకు వరం



ఎటపాక, ఆగస్టు, 12, ప్రభాతవార్త

ఇటీవల కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రైల్వే లైన్ ల్లో భద్రాచలం టూ మల్కన్ గిరి రైల్వే లైన్ పట్ల దుద్దుకూరి హరినాథ్ బాబు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఏజన్సీ ప్రాంత ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న రైల్వే లైన్ ను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం తో ఈ ప్రాంతానికి మహర్దశ వచ్చింది అని కొనియాడారు. ఈ రైల్వే లైన్ వల్లన వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ సులభతరం అవుతుంది.అలాగే ఏజన్సీ ప్రాంతాల మధ్య సామాజిక ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది అని వ్యాపార లావాదేవీలకు సౌకర్యం వంతం అవుతుంది అని అన్నారు. దక్షణ అయోధ్య గా పేరుపొందిన భద్రాచలం శ్రీ రాముణ్ణి పుణ్య క్షేత్రానికి నలుమూలల నుండి భక్తులు దర్శానికి రావడానికి ఎంతో దోహద పడుతుంది అని అన్నారు.%వ% సందర్భంగా ఎన్డీయే ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధుల పట్ల కళాజాత అవగాహన కార్యక్రమం....



ఎటపాక, ఆగస్టు, 12, ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ శాఖ. కమిషనర్ ITDA. పిఓ కావూరి చైతన్య ఆదేశాల మేరకు డిప్యూటీ డి.యం అండ్ యాచ్ డాక్టర్ పుల్లయ్య పర్యవేక్షణలో నెల్లిపాక వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం కళాకారులు VSR రూరల్ వారు నెల్లి పాక, గుండాల కాలనీ గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ కళాజాత నిర్వహించారు. దీనిలో సీజన్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, టైపాడ్ ,పైలేరియా చికిల్ సెల్ ఎనీమియా వ్యాధుల గురించి వారు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి న్యూట్రిషన్ ఫుడ్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. డాక్టర్ ప్రత్యూష్ HV,సీతమ్మ MTS రాజేష్, Anms ఆదిలక్ష్మి జయ సంధ్య వెంకటరమణ .CHO లక్ష్మీ హెల్త్ అసిస్టెంట్లు గంగరాజు . సీతయ్య .లక్ష్మణ్ ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాధక ద్రవ్యాల దుష్ప్ర భావాలపై యువతకు అవగాహన తప్పనిసరి

మాదకద్రవ్యాల నియంత్రణే లక్ష్యంగా కృషి చేద్దాం - సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్





పాడేరు, ఆగస్టు, 12, ప్రభాతవార్త

మాధక ద్రవ్యాల దుష్ప్రభావాలపై యువతకు తప్పనిసరిగా అవగాహన కల్పించి యువతపై మాదకద్రవ్యాల ప్రభావం పడకుండా వాటి నియంత్రణే లక్ష్యంగా కృషి చేయాలని సంయుక్త కలెక్టర్ డా. ఎం.జె అభిషేక్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "నాష ముక్త్ భారత్ అభియాన్"(NMBA) కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ, మొక్కలు నాటడం, అవగాహన కార్యక్రమాలును మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జేసి డా. ఎం.జె అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ NPDS యాక్టు కింద పేరు నమోదైతే సొసైటీలో ఉనికి కోల్పోతారన్నారు. ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ మాట్లాడుతూ మాధక ద్రవ్యాల నివారణ అందరి బాధ్యతఅన్నారు. "నాష ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాన్ని కేంద్ర సోషల్ జస్టిస్ ఎంపవర్మెంట్ శాఖ, భారత ప్రభుత్వం వారు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుబడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాదికారి పి. బ్రహ్మాజీ, గిరిజన సంక్షేమ డిడి ఐ. కొండల రావు, ఎటిడబ్ల్యుఓ ఎల్. రజని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్ చార్జ్ ప్రిన్సిపాల్ డా. వి. రమేష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. డి. గణేష్, జి. గౌరిశంకర్ రావు, జి. దామోదర్ రావు, తహసిల్దార్ రాజ్యలక్ష్మి, ఎంపిడిఓ సాయి నవీన్, ఎస్ డి సి వివిఎస్ శర్మ, కళాశాల విద్యార్థులు, పాటశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శిరీషా దేవి విజయభాస్కర్‌లకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



అడ్డతీగల, ఆగస్టు, 12, ప్రభాతవార్త

రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీషా దేవి విజయభాస్కర్ లు రంపచోడవరం నియోజక వర్గంలో సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. అడ్డతీగల మండలంలోని చేనుపాకల గ్రామంలో రహదారి విస్తరణ పనుల్లో భాగంగా రైతుల పొలాలకు నీరు వెళ్లే దారిలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో సుమారు 200 ఎకరాల భూములకు సాగునీరు లేక రైతులు చాలా ఇబ్బంది పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం నాయకులు కత్రు రాఘవ, నడిగట్ల రమేష్ బాబు లు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే శిరీష దేవి విజయభాస్కర్ లు వెంటనే జెసిబి తో రైతుల పొలాలకు నీరు వెళ్లే విధంగా పనులు చేయించారు. దీనితో ఆయా గ్రామాల రైతులు ఎమ్మెల్యేకు ఆమె భర్తకు కృతజ్ఞతలు తెలియజేశారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో సరంపేట గ్రామానికి చెందిన సత్తిబాబు రాజు, గొండోలు గ్రామానికి చెందిన యర్రంశెట్టి వీరబాబు, పాపంపేటకు చెందిన రాజు తదితరులు వున్నారు.

## ఆశాజనీకంగా నిమ్మకాయలు దిగుబడి



పాడేరు, ఆగస్టు, 12, ప్రభాతవార్త

ఈ ఏడాది నిమ్మ కాయలు దిగుబడి ఆశాజనకంగా ఉండటం గిరిజన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సోమవారం పాడేరు పట్టణానికి రైతులు నిమ్మకాయలు విక్రయించడానికి తీసుకు రాగా వాటిని గిరిజన రైతుల నుంచి వ్యాపారులు కేజీ 25 రూపాయలు చొప్పున కొనుగోలు చేసారు.వ్యాపారులు వాటిని విశాఖపట్నం రవాణా చేసి అక్కడ అధిక ధరలకు విక్రించనున్నారు.

## అసంబద్ధ పని సర్దుబాటు ప్రక్రియపై ఫ్యాప్టో సంఘం నిరసన



ఆనందపురం, ఆగస్టు, 12, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న పని సర్దుబాటు ప్రక్రియను నిరసిస్తూ ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు సోమవారం మండల విద్యా వనరుల కేంద్రం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు ప్రక్రియను బహిష్కరిస్తున్నామని చెప్పారు. తక్షణమే జీవో నెంబర్ 117 ను రద్దు చేసి, జీవో నెంబర్ 53 ప్రకారం పని సర్దుబాటు చేపట్టాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల విద్యాశాఖాధికారి కె .గంగరాజు కు అందజేశారు. ఈ కార్యమంలో ఫ్యాప్టో నాయకులు టి.ఆర్.అంబేద్కర్,ఉప్పాడ రాము,గురుగుబిల్లి గంగాధర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో 600 అడుగుల మువ్వన్నెల జెండాతో భారీ ర్యాలీ



కసింకోట ఆగస్టు, 12, ప్రభాతవార్త

ఉమా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రెండు రోజులు ముందుగా సోమవారం బయ్యవరం గ్రామం నుండి తేగాడ మోడల్ స్కూల్ వరకు ఉమా హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో 600 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. బయ్యవరంలో ఈ ర్యాలీని కశింకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు ప్రారంభించారు. మండల టిడిపి నాయకులు బాబర్ తదితరులు మువ్వన్నెల పతాకాన్ని కొంత దూరం తీసుకువెళ్లారు. పార్టీలకతీతంగా అన్ని పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బయ్యవరం లో ప్రారంభమైన ఈ ర్యాలీ మహిళల కొలాటాలతో తేగాడ మోడల్ స్కూల్ కి చేరుకుంది.అక్కడ జెండా ఆవిష్కరణ అనంతరం సమావేశ కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు డి. ఉమా శంకర్ మాట్లాడుతూ కన్నడ కంఠీరవ రాజ్ కుమార్ కుమారుడు కన్నడ చలనచిత్ర సూపర్ స్టార్ దివంగత పునీత్ రాజ్ కుమార్ ఆశయాల ప్రేరణతో ఈ సంస్థ ప్రారంభించమన్నారు. బయ్యవరం, తేగడ, విస్సన్నపేట, మొదల గ్రామాల యువత ఈ ఆర్గనైజేషన్ లో ఉందన్నారు. మండలంలో ఉన్నా ప్రభుత్వ పాఠశాల, ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో సుమారు 500 మంది విద్యార్థులతో జాతీయ జెండా ఊరేగింపు కార్యక్రమం నేడు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కాయలు మురళీధర్, ఉగ్గిన రమణమూర్తి, దాసరి బాబు, ఎస్.కె బాబర్, కర్రి సత్యనారాయణ, దాడి నాగరాజు, బుదిరెడ్డి మోహన్, బలిజి ముసిలినాయుడు, నాగరాజు, గ్రామ ప్రజలు ఆర్గనైజేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు మేలు జరిగేలా అర్జీలను పరిష్కరించాలి



పాడేరు, ఆగస్టు, 12, ప్రభాతవార్త

భాదితులకు తక్షణమే మేలు జరిగేలా ఆర్జీలను పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ తహసిల్దార్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జేసి మాట్లాడుతూ, ఈనెల 16 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జిల్లాలో విస్తృతంగా నిర్వహించాలన్నారు. 15వ తేదీన కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభిస్తామన్నారు. ఆమేరకు మండల తహసిల్దార్లు షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. పాడేరు డివిజన్ లో కోడ్ అమలులో ఉన్నందున తదుపరి ఉత్తర్వులు వచ్చిన తరువాత రెవెన్యు సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లాలో సదస్సుల నిర్వహణపై పరిశీలకునిగా సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమి0చడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో జరిగే ఈ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చైతన్యం తీసుకురావాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. పద్మావతి, ఎస్డిసి భావాన్ని, పాల్గొన్నారు.

## ఉచిత డీఎస్సీ శిక్షణకు విశేష స్పందన : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్



పాడేరు, ఆగస్టు, 12, ప్రభాతవార్త

ఐటిడిఏ ఆధ్వర్యంలో గిరిజన యువతీ యువకులకు అందిస్తున్న ఉచిత డీ ఎస్సీ శిక్షణకు విశేష స్పందన వచ్చిందని ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ స్పష్టం చేసారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తులను పంపిణీ చేసామన్నారు. మొదటి రోజు 410 దరఖాస్తులను అభ్యర్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తిరిగి ఎవరూ దరఖాస్తులను సమర్పించలేదన్నారు. ఈనెల 172 తేదీ వరకు దరఖాస్తులు పంపిణీ స్వీకరణ ప్రక్రియ , జరుగుతుందన్నారు. అనంతరం ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు.ఏ డీస్సీకి అవసరమైన అర్హతలు ఉన్న గిరిజన యువత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేసారు. సాధించాలని ఆకాంక్షించారు.

## ఎస్.ఆర్.రంగనాథన్ సేవలు స్ఫూర్తిదాయకం



గాజువాక, ఆగస్టు, 12, ప్రభాతవార్త

ఎస్.ఆర్.రంగనాథన్ సేవలు స్ఫూర్తిదాయకం అని, ప్రతి ఒక్కరు ఆయన చెప్పిన విధంగా గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలని విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సిహెచ్ వెంకట్రావు అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి ఎస్.ఆర్. రంగనాథన్ జయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ – లైబ్రరీ సైన్స్ కు ఒక గుర్తింపు తెచ్చి, దానికి పిత గా అవతరించిన వ్యక్తి డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ అని అన్నారు. లైబ్రరీ సైన్స్ లో క్యాటలాగ్ పద్ధతిని ఆయన ప్రవేశపెట్టారని, నేటి అపార విజ్ఞానాన్ని జాగ్రత్తగా నిక్షిప్తం చేయడానికి ఆయనే కారకుడని ఆయన అన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ గ్రంథాలయాల అధికారులను ఆయన అవార్డులతో సత్కరించారు. కార్యక్రమానికి మల్కాపురం శాఖా గ్రంథాలయాధికారి వి. అజయ్ కుమార్ అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి. ఎస్.భాగ్యలక్ష్మి ,సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవి, ప్రముఖ కవి కె. సత్తిరాజు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఉపాధ్యక్షులు నూకరాజు పాల్గొన్నారు. కార్యక్రమంలో చోడవరం, సబ్బవరం, దేవరపల్లి, గోపాలపట్నం, పెందుర్తి, పెదగంట్యాడ, మల్కాపురం , మహారాణిపేట, అల్లిపురం తదితర ప్రాంతాల గ్రంథాలయ అధికారులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల రహితంగా తీర్చి దిద్దుదాం



భీమునిపట్నం ఆగస్టు, 12, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లా మండల స్థాయి అధికారుల సూచనల, సలహాల మేరకు ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులలో అవగాహన కల్పించడం కోసం మాదక ద్రవ్యాల రహితంగా మన ప్రాంతాన్ని తయారు చేయాలని ఉద్దేశంతో ఒకటవ వార్డు, బంగ్లామెట్ట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో మాదిగ ద్రవ్యాల రహిత ప్రతిజ్ఞ పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులచే చేయించారు. మండల విద్యాశాఖాధికారుణులు 1%ఁ%2 ఎం. శివరాణి మరియు ఏ. జయప్రదలు ప్రధానోపాధ్యాయులకు తెలియజేసిన సందర్భంగా అసెంబ్లీ సమావేశంలో ప్రధానోపాధ్యా యుడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన తల్లిదండ్రులకు తెలియజేసి సమాజంలో మంచి మార్పు తీసుకుని రావాలని ప్రాథమిక స్థాయి నుండి అవగాహన కల్పించామని తెలియజేశారు. మన రాష్ట్రాన్ని, మన జిల్లాన్ని, మన మండలాన్ని, మన ప్రాంతాన్ని ఆరోగ్యకరమైన వాతావరణంలో అందరూ జీవించేలా మాదక ద్రవ్యరహిత ప్రాంతంగా తీర్చిదిద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ షేక్ షర్మిల, ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, బుగత మల్లిక, పిన్నింటి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో 65 మీటర్ల జాతీయ జెండాతో తిరంగా యాత్ర



పాడేరు, ఆగస్టు, 12, ప్రభాతవార్త

బీజేవైఎం అరకు పార్లమెంట్ ఆధ్వర్యంలో సోమవారం అరకు నియోజకవర్గం, హుకుంపేట మండల కేంద్రం లో 65 మీటర్ ల జాతీయ జెండా తో భారీ ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మాట్లాడుతూ యువత, విద్యార్థులు, ప్రజలు జాతీయ భావాన్ని పెంపొందించు కోవాలని అన్నారు, దేశం కోసం పోరాటం చేసి వీర మరణం చెందిన స్వాతంత్ర సమర యోధులు, ఆర్మీ జవాన్ ల ప్రాణ త్యాగాలు మరువలేనివని అన్నారు, వారి ఆశయాల సాధనకు యువత నడుం బిగించాలని అన్నారు, దేశాన్ని విచ్ఛిన్నాం చేసేందుకు దేశం లోని కొన్ని రాజకీయ పార్టీ లు, అప్రకటిత మేధావులు విపరీతంగా ప్రయత్నం చేస్తున్నారని, కావున ప్రజలు, యువత అప్రమత్తం గా ఉండాల్సిన అవసరం ఉందన్నారు, నరేంద్ర మోదీ నాయకత్వం లో దేశం భద్రం గా ఉందని పేర్కొన్నారు, దేశాన్ని విభజించి పాలించాలని చూసే వాళ్ళని తరిమి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు, ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మఠం శాంత కుమారి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొట్ట గుల్లి సింహచలం నాయుడు, హుకుంపేట ఏంఈఓ ఈశ్వర్ రావు,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గెమ్మెలి కొండ బాబు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్ల రామకృష్ణ, కే రాఘవేంద్ర రావు, పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడ కృష్ణ రావు, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెనుమాక రవి కుమార్,వెంకట రమణ మాస్టర్, దేవన్ రాజు, బాబు రావు బీజేపీ మండల నాయకులు గాసన్న, గణేష్, రామ చంద్ర మూర్తి, బాలకృష్ణ, సింహ చలం, మత్య రాజు,కొండ బాబు, టీడీపీ నాయకులు బాకూరు వెంకట రమణ రాజు,సూర్య కాంతం, శశి భూషణ్ నాయడు, సత్య నారాయణ,వైస్సార్సీపీ సర్పంచ్ లు బొంజు బాబు, సుబ్బారావు, ఎంపీటీసి సాంబ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలింటర్ లు విద్యార్థులు,ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నాం 'కొప్పిశెట్టి'



నక్కపల్లి, ఆగస్టు, 12, ప్రభాతవార్త

ఏపీఐఐసీ భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులు విషయంలో వారి సమస్యలు పరిష్కారానికి సిద్ధంగా ఉన్నామని అందుకు ప్రత్యేకమైన ప్రణాళికను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో అధికారులు సమక్షంలో సిద్ధం చేస్తున్నారని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ చెప్పారు. సోమవారం మండలంలోని రాజయ్యపేట, చందనాడ, డీ ఎల్ పురం అమలాపురం తదితర గ్రామాల భూ నిర్వాసితులతో చందనాడ గ్రామంలో వెంకటేష్ సమీక్ష నిర్వహించారు ఆ సమీక్షలో రైతులు యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేటట్లు కృషి చేస్తామని వెంకటేష్ చెప్పారు. ఈ ప్రాంత అభివృద్ధికి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉందన్నారులి రానున్న రోజుల్లో అభివృద్ధికి అన్ని గ్రామాల ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ,నక్కపల్లి మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు కోసూరు శ్రీనివాస్, సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. అప్పల రాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సురకాసుల గోవిందరావు, సురకాసుల పెద్ద కాపు, పుణ్యమంతుల బాబ్జి, రోకల గోవింద్, పుణ్యమంతుల సత్తిబాబు, పుణ్యమంతుల రాజు, మంచాల శ్రీను, రావి, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 16 నుంచి రెవెన్యూ సదస్సులు జయప్రదం చేయండి : తాసిల్దార్ "అంబేద్కర్"

నక్కపల్లి, ఆగస్టు, 12, ప్రభాతవార్త



గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించాలనే ప్రాథమిక లక్ష్యంతో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా భావిస్తున్న నేపథ్యంలో ఈ నెల 16 నుంచి సెప్టెంబర్ 25 వరకు నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ అంబేద్కర్ తెలిపారు . సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ సంబంధిత శాఖలకు చెందిన అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి, భూ ఆక్రమణలు సెక్షన్.22 ఏ తారుమారుతో సక్రమంగా ముందస్తు సమాచారంతో ప్రభావితమైన వారి గురించి నిర్దిష్ట సూచనతో భూమి సంబంధిత సమస్యలు ఉన్న వ్యక్తులందరి నుండి వివరాలు సేకరించడం జరుగుతుందని ఆ మేరకు రెవిన్యూ సదస్సులు ప్రాధాన్యత ఉందని దీని ఉపయోగించుకోవాలని కోరారు. ముందుగా గ్రామంలో పర్యటించి పూర్తిస్థాయి వివరాలు తెలుసుకున్న అనంతరం గ్రామంలో సదస్సు నిర్వహణ ఉంటుందని, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీ నాయకులు ఎవరు పాల్గొనకూడదని వినతి పత్రాలు మాత్రమే స్వీకరించడం జరుగుతుందని స్వీకరించిన పత్రం ఆన్లైన్ చేయడం జరుగుతుందని తాసిల్దార్ చెప్పారు. ఒక్కొక్క గ్రామానికి ఒక్కొక్క ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. 16న ఎన్ నరసాపురం, 17న సిహెచ్చి అగ్రహారం, 19 రమణయ్యపేట, 20న ముకుంద రాజుపేట, 21న బుచ్చిరాజుపేట, 22 న న్యాయం పూడి, 23 న దోసెల పాడు ,24న చిన్న రామభద్రపురం 27న గుల్లిపాడు ,28న జి. జగన్నాథపురం ,29న కాగిత, 30న పెద్ద బోదిగలం, సెప్టెంబర్ 2న ఉద్దండపురం, మూడున డొంకాడ, నాలుగున రాజయ్యపేట, ఐదున నక్కపల్లి, 6న చందనాడ, తొమ్మిదిన్న వేంపాడు, పదిన దేవవరం, 11న సిహెచ్ఎల్ పురం, 12న గునుపూడి, 13న ఉపమాక, 17 గుడిచర్ల, 18 పెద్ద తీనార్ల, 19 డి ఎల్ పురం, 20 చీడిక, 21 పెద్ద బోధిగలం, 23 నెల్లిపూడి, 24 చిన్న దొడ్డుగల్లు, 25 రేబాక తో ఈ సభలు ముగిస్తాయని, రెవెన్యూ గ్రామాల ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.

## " హర్‌ఘర్ తిరంగా " ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయండి

గాజువాక, ఆగస్టు, 12, ప్రభాతవార్త



హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో బాగంగా పాత కర్ణవాణిపాలెం లోని తన ఇంటిపై గాజువాకబీజేపీ కన్వీనర్ కర్ణంరెడ్డి నరసింగరావు సోమవారం జాతీయ జెండా ఎగురవేసారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ దేశ ప్రధాని మోదీ పిలుపు మేరకు ఆగస్టు నెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రతి ఒక్కరు " హర్ ఘర్ తిరంగా " కార్యక్రమంలో బాగంగా తమతమ ఇంటిపై జాతీయ జెండాను ఎదుర వేసి సెల్ఫీ పోటో తీసి సోషల్ మీడియాలో మరియు harghartiranga.comలో వెబ్ సైట్ లో పోస్టు చేయాలని అన్నారు. వారికి కేంద్ర ప్రభుత్వం తరపున వెంటనే ప్రశంసా పత్రం వస్తుందని అన్నారు. భారత దేశ ఐక్యతను ప్రపంచానికి చాటిచెప్పే విధంగా ప్రతి భారతీయుడు కృషి చేయాలని కోరారు. గత ఏడాది పది కోట్ల మంది ప్రజలు తమతమ ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేసారని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను శుభ్రపరచి పూల దండలు వేసి ఘణంగా నివాళులర్పించాలని కోరారు. పార్టీలకు ప్రాంతాలకు కులమతాలకు అతీతంగా అందరూ పాల్గొనలాని పిలుపునిచ్చారు.

## తొలగించిన జగన్ పేరును వెంటనే తిరిగి ఏర్పాటు చేయాలి

దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 12, ప్రభాతవార్త



విజయవాడ నగరం నడిబొట్టులో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం పై దాడి కూటమి ప్రభుత్వం విధులు పాలనకు సాక్ష్యమని అరకు అసెంబ్లీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పాంగి నర్సింగరావు విమర్శించారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి కూటమి ప్రభుత్వం పేరును తొలగించడం అన్యాయమని ఆయన అన్నారు తొలగించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేరును వెంటనే తిరిగి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు . భావితరాల స్ఫూర్తిగా దీక్షగా ఏర్పాటు చేసిన విగ్రహం నగరం నడిబొడ్డున సర్కారే ఈ దృశ్యశారియా కు పాల్పడిందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం తీరు చూస్తుంటే రేపు మాపో అంబేద్కర్ విగ్రహాన్ని కూడా కూల్చి ఉంచి వేస్తారని ఆయన అన్నారు. అంబేద్కర్ విగ్రహం పై దాడి ఘటన ద్వారా చంద్రబాబు టిడిపి నేతలు నైజం మరోసారి బయటపడిందని ఆయన విమర్శించారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు . వెంటనే క్షమాపణ చెప్పి జగన్మోహన్ రెడ్డి పేరు పెట్టాలన్నారు.

## ఉపాధ్యాయుల ఆందోళన..

నక్కపల్లి, ఆగస్టు, 12, ప్రభాతవార్త



ఫ్యాప్టో పిలుపుమేరకు అసంబద్ధంగా ఉన్న పని సర్దుబాటు విషయమై జీవో జీవో నెంబర్:117 తోపాటు 128 ఆధారంగా పని సర్దుబాటు చేస్తున్న నేపథ్యంలో దాన్ని బహిష్కరిస్తూ ఉపాధ్యాయులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ అసంబంధిత వర్క్ అడ్జస్ట్మెంట్ కౌన్సిలింగ్ ప్రక్రియకు వ్యతిరేకంగా మండల విద్యాశాఖ అధికారి వారికి ఫ్యాప్టో తరపున వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ అధ్యక్షులు ఏడిది కృష్ణ, ప్రధాన కార్యదర్శ సిహెచ్. అప్పలరాజు, యుటిఎఫ్ అధ్యక్షులు ధవళ శాస్త్రి, ప్రధాన కార్యదర్శి.మహేష్ తోపాటు పలువురు పాల్గొన్నారు .

## పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచండి

విశాఖపట్నం, ఆగస్టు, 12, ప్రభాతవార్త



జీవిఎంసి 8 వ జోన్ లో పారిశుద్ధ్యన్ని మెరుగుపరచాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ జోనల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జోన్ 8 లో బుచ్చి రాజుపాలెం , బాజీ జంక్షన్ తదితర ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటించారు.ఈ పర్యటనలో కమిషనర్ పలు ప్రాంతాలలో పారిశుధ్య పనులను గమనిస్తూ , నిత్యం వీధులను, కాలనీలను శుభ్రం చేసేటప్పుడు వచ్చే వ్యర్థాలను తరలించేందుకు వాహనాలను సమయానుకూలంగా వెంటనే ఏర్పాటు చేసుకొని తరలించాలని , తద్వారా డస్ట్ బిన్ ఫ్రీ వార్డులుగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు చేపట్టాలని , జోన్ -8 పారిశుధ్య పనులను మరింత మెరుగుపరుచుటకు చర్యలు చేపట్టాలన్నారు.ప్రధాన కాలువలో వ్యర్థాలను తొలగిస్తున్న పారిశుధ్య కార్మికునితో మాట్లాడుతూ రోజూ ఎన్ని గంటలు, ఏ ఏ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నావని ఆరా తీస్తూ, ఆరోగ్య పరిరక్షణకు చేతికి గ్లౌజులు వేసుకొని పారిశుధ్య పనులు చేపట్టాలని సూచిస్తూ.., అన్ని పారిశుధ్య విధులను అందరు పారిశుద్ధ కార్మికులకు కల్పించకుండా కేవలం ప్రధానకాలువలను పరిశుభ్రపరుచుటకు పారిశుధ్య కార్మికులకు ప్రత్యేకించి విధులు కేటాయించాలని తద్వారా నిత్యం కాలువలు వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంటాయని, అలాగే కాలువలలో నివాసితులు వ్యర్థాలు వేయకుండా వారికి అవగాహన చేపట్టే కార్యక్రమాలు నిర్వహించాలని జోనల్ కమిషనర్ హేమావతిని కమిషనర్ ఆదేశించారు.అనంతరం ఫుట్ పాత్ పై ఆక్రమిత వ్యాపారాలను గమనించి వెంటనే తొలగించాలని, పాదచారుల కోసం ఫుట్ పాత్ లను అందుబాటులో ఉంచాలని, సీజనల్ వ్యాధులైన డెంగ్యు, మలేరియా, అతిసార వ్యాధులు ప్రబలకుండా, దోమలు వృద్ధి చెందకుండా యాంటీ లార్వెల్ ఆపరేషన్స్, నిర్మూలన చర్యలు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిత్యం నివాసిత ప్రాంతాల్లో చేపట్టాలని జోనల్ కమిషనర్ కు ఆదేశించారు.బాజీ జంక్షన్ నివాసిత ప్రాంతంలో ప్రధాన రోడ్డు దగ్గర మరమ్మతు గురైన కాలువను సరిచేసి పునరుద్ధరించాలని, సమీపంలోనున్న అన్నా క్యాంటీన్ ను పరిశీలించి త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని పర్యవేక్షక ఇంజినీరు రామ్మోహన్రావుకు కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సహాయ వైద్యాధికారి డాక్టర్ కృష్ణంరాజు, ఏపీడి శ్రీరామ్, టిపిఓ తేజేశ్వరరావు, వార్డు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సీక్రెట్ డెకాయ్ ఆపరేషన్

### అక్రమంగా శిశువులను విక్రయించే ముఠా అరెస్టు

విశాఖ క్రైమ్, ఆగస్టు, 12, ప్రభాతవార్త



అక్రమంగా శిశువులను సేకరించి విక్రయించే నేరస్థుల రాకెట్ ను పోలీసులు చేదించారు. రహస్య డికాయ్ ఆపరేషన్ తో ఈ ముఠా గుట్టు రట్టు చేశారు. సిపి అందించిన వివరాల మేరకు, ఈ కేసులో ఒక నిందితుడు ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తుండగా, కేజీహెచ్‌లో సీటీ స్కాన్ వార్డ్ బాయ్‌గా పనిచేస్తున్న మరో నిందితుడు ప్రధాన నిందితులు. నిందితులు స్కానింగ్ కోసం వచ్చిన వారితో స్నేహం పెంచుకుని, తమ బిడ్డను విక్రయించేందుకు సిద్ధమైతే భారీ మొత్తంలో ఆఫర్ వస్తుందని ఆశ చూపించేవారు. ఎవరైనా తమ బిడ్డను విక్రయించడానికి సిద్ధంగా ఉంటే, ల్యాబ్ టెక్నీషియన్ గుర్తించి ఆ విషయాన్ని వార్డ్ బాయ్ కి తెలియజేస్తాడు.తదనుగుణంగా వార్డు భాయ్, తల్లిదండ్రులకు, శిశువు తల్లికి రూ.2,00,000 లక్షల మొత్తానికి అమ్మడానికి బేరం పెట్టారు. తల్లిదండ్రుల ఆర్థిక అసమర్థత పిల్లల ఆరోగ్య సమస్యల కారణంగా, శిశువు తల్లి తండ్రి ఇద్దరూ తమ బిడ్డను విక్రయించాలనే ల్యాబ్ టెక్నీషియన్ ప్రతిపాదనకు అంగీకరించారు. పసికందులో కొనాలనుకునే వారిద్దరూ గత 10 సంవత్సరాలుగా లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉన్నారు. వారి వృద్ధాప్య అవసరాలను చూసుకోవడానికి ఒక బిడ్డను కొనుగోలు చేయాలని నిర్ణయించుకున్నారు.తల్లిదండ్రుల వైపు నుండి కుటుంబ సభ్యులు కలిసి ప్రధాన నిందితులు ఇద్దరితో మధ్యవర్తిత్వం వహించారు. ఈ తరుణంలో ఒక పాప అమ్మకానికి శిశువు తల్లిదండ్రులు రూ.2,00,000 లక్షలకు మధ్యవర్తిత్వం వహించి, శిశువును కొనుగోలుదారులిద్దరికీ విక్రయించారు.విశాఖపట్నంలోని హార్బర్ పార్క్ సమీపంలోని జగన్నాథ స్వామి ఆలయం ఎదురుగా, గల ప్రదేశంలో ఇరువర్గాల మధ్య బేబీ కొనుగోలుకు చర్చలు జరుగుతున్నాయి. విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసు బృందం, ఆ స్థలంపై దాడి చేసి, 8 మంది నిందితులను అరెస్టు చేసి, మధ్యవర్తుల నివేదిక మేరకు కేసు నమోదు చేసి శిశువును స్వాధీనం చేసుకొని ఎనిమిది మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కేసులోని బాలనేరస్థునితో పాటు బాధిత బాలికను సరైన ఎస్కార్ట్‌తో కేజీ హెచ్ చిల్డ్రన్స్ వార్డులో చేర్చారు. పసికందును కొనుగోలు చేయడానికి ఇచ్చిన రెండు ఎస్బిఐ చెక్కులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల నుండి 6 మొబైల్స్ ను స్వాధీనం చేసుకొని జుడీషియల్ రిమాండ్‌కు తరలించేందుకు కోర్టులో సోమవారం హాజరుపరిచారు. ఈ తరుణములో సోమవారం సిపి ఎస్ బాగ్చి కేజీహెచ్ సందర్శించి పిల్లల వార్డును పరిశీలించారు. ఈ కేసులో మరికొంత మంది నిందితులను అరెస్టు చేయాల్సి ఉందని, అలాగే ఈ రాకెట్ మరికొన్ని రాష్ట్రాలకు విస్తరించిందని పోలీస్ కమిషనర్ చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో మిగిలిన నిందితులు తలదాచుకున్నప్పటికీ వారిని విడిచిపెట్టేది లేదని సిపి స్పష్టం చేశారు. దీని కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసి తదుపరి దర్యాప్తు చేస్తున్నామని సిపి ప్రకటించారు.

## వై.వి.సుబ్బారెడ్డిని కలిసిన వైకాపా నాయకులు..

నక్కపల్లి, ఆగస్టు, 12, ప్రభాతవార్త



రాజ్యసభ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర రీజియన్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి నక్కపల్లి మండలం చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విశాఖలోని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన కలిసిన వారిలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, మండల కో- ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావు తదితరులు ఉన్నారు.

## గ్రామాలపై దృష్టి పెట్టండి : హోంమంత్రి అనిత

నక్కపల్లి, ఆగస్టు, 12, ప్రభాతవార్త



గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన ఎన్నికలు ఇచ్చిన హామీలు ప్రకారం వాటికి పరిష్కారాన్ని చూపించే దిశగా గ్రామస్థాయిలో నాయకులందరూ దృష్టి పెట్టాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనితమ్మ సూచించారు. క్యాంపు కార్యాలయం వద్ద ఆదివారం రాత్రి పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గానికి సంబంధించిన కొన్ని విషయాలపై చర్చించారు. కొద్ది రోజుల్లో గ్రామాల్లో పర్యటించేందుకు సిద్ధంగా ఉన్నానని ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్,, అమలకంటి అబద్ధం, పెద్దిరెడ్డి చిట్టిబాబు ,జానకి శ్రీను ,కురందాసు నూకరాజు తోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎలమంచిలి, ఆగస్టు, 12, ప్రభాతవార్త



అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీసీ కాలేజీ బాలుర వసతి గృహం వద్ద ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు సతీష్ పతాకావిష్కరణ చేసి అనంతరం మాట్లాడుతూ ఉద్యమాలలో ఉద్భవించి, పోరాటాలలో రాటుదేలి సామ్యవాద సమాజ స్థాపన కోసం అవిరళ త్యాగాలతో ఉద్యమాన్ని నిర్మిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ అని . స్వాతంత్రం మా జన్మహక్ ని భారతజాతి ఎలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలనకు సమాధి కట్టడంలో అగ్రభాగాన నిలిచింది. నాటినుండి నేటి వరకు దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపించడానికి పోరాటాల మార్గాన్ని ఎంచుకుంది. మార్క్సిజం లెనినిజం తన ఊపిరిగా, శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా, సెక్యులరిజాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం తన కర్తవ్యమని సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 88 సంవత్సరాలు పూర్తిచేసుకుని 89వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థి మిత్రులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ ఎలమంచిలి డివిజన్ నూకరాజు అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు మధు,ప్రసాద్, శివ తదితరులు పాల్గొన్నారు

## 16వ తేదీ నుండి రెవెన్యూ సదస్సులు : ఎమ్మార్వో రాణి అమ్మాజీ..

ఎలమంచిలి, ఆగస్టు, 12, ప్రభాతవార్త

ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పాటు మండల గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించాలనే ప్రాథమిక లక్ష్యంతో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా భావిస్తున్న నేపథ్యంలో ఈ నెల 16 నుంచి సెప్టెంబర్ 3 వరకు నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ రాణి అమ్మాజీ తెలిపారు . సోమవారం స్థానిక విలేకరులతో తాసిల్దార్ రాణి అమ్మాజీ మాట్లాడుతూ సంబంధిత శాఖలకు చెందిన అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి, భూ ఆక్రమణలు సెక్షన్.22 ఏ తారుమారుతో సక్రమంగా ముందస్తు సమాచారంతో ప్రభావితమైన వారి గురించి నిర్దిష్ట సూచనతో భూమి సంబంధిత సమస్యలు ఉన్న వ్యక్తులందరి నుండి వివరాలు సేకరించడం జరుగుతుందని ఆ మేరకు రెవిన్యూ సదస్సులు ప్రాధాన్యత ఉందని దీని ఉపయోగించుకోవాలని కోరారు. ముందుగా గ్రామంలో పర్యటించి పూర్తిస్థాయి వివరాలు తెలుసుకున్న అనంతరం గ్రామంలో సదస్సు నిర్వహణ ఉంటుందని, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీ నాయకులు ఎవరు పాల్గొనకూడదని వినతి పత్రాలు మాత్రమే స్వీకరించడం జరుగుతుందని స్వీకరించిన పత్రం ఆన్లైన్ చేయడం జరుగుతుందని తాసిల్దార్ చెప్పారు. ఒక్కొక్క గ్రామానికి ఒక్కొక్క ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈనెల 16 కొక్కరాపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభమవుతాయని తెలిపారు.

## ఎంఇఒకు నాలుగు యూనియన్ల నాయకులు వినతి

ఎలమంచిలి, ఆగస్టు, 12, ప్రభాతవార్త



ఎలమంచిలి మండల విద్యాశాఖ అధికారికి నాలుగు యూనియన్ల నాయకులు వినతిపత్రం అందజేశారు. నేటి నుండి అసంబద్ధంగా జరుగుతున్న ఉపాధ్యాయుల పని సర్దుబాటు చేస్తున్నట్లు యూనియన్ నాయకులు తెలియజేశారు ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రభుత్వానికి కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన వాటిని పరిగణలోనికి తీసుకోకుండా పని సర్దుబాటును చేయడానికి నిరసిస్తూ వినతిపత్రాన్ని సమర్పించారు ఈ కార్యక్రమంలో బొడ్డేటి సత్యనారాయణ కే విశ్వేశ్వరరావు ఏ పాపాజీరావు వి రాజబాబు ఏ చంద్రశేఖర్ పాల్గొన్నారు

## విశాఖ భద్రత దృష్ట్యా రాత్రి గస్తీ పెంచాం

### విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి



విశాఖ క్రైమ్, ఆగస్టు, 12, ప్రభాతవార్త

విశాఖ నగర భద్రత దృష్ట్యా రాత్రి గస్తీ పెంచి సమర్ధవంతనగా పెట్రోలింగ్ నిర్వహిస్తునట్టు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు .. నగర వాస్తవ పరిస్థితులను స్వయంగా పరిశీలించడానికి ఆయన ఆదివారం రాత్రి ఆర్.కే బీచ్, వై.ఎం.సి.ఏ బీచ్ లను ఆకస్మికంగా తనిఖీ చేసి, పోలీసింగ్ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ శాంతి భద్రతలు విఘాతం కలగకుండా గస్తీ నిర్వహిస్తున్నామని,అసాంఘిక కార్యకలాపాలను నిరోధించే విధంగా పూర్తి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.. నగరంలో వీధి దీపాలు లేకుండా ఉన్న పలు ప్రాంతాలలో జివిఎంసి ద్వారా వీధి దీపాలు ఏర్పాటు చేయించడం జరుగుతుందన్నారు.. నగరంలో దుకాణాలు, ఇళ్ల వద్ద సిసి కెమెరాలు తప్పనిసరి గా ఏర్పాటు చేయ్యాలని తెలిపారు. శిశు మరణాలు మీద ప్రత్యేక సృష్టి సారించామన్నారు. , , చెక్ పోస్ట్ లు, బ్లూ కోట్ టీమ్ , పెట్రోలింగ్ ద్వారా సమర్ధవంతముగా గస్తీ నిర్వహిస్తున్నారనని అన్నారు. , త్రాగి వాహనం నడిపే వారిని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నామన్నారు. తప్పు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ప్రజలు టోల్ ఫ్రీ 7995095799 నంబరును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి సేర్ఘుసారు. పోలీసులు పట్టించుకోకపోయినా , లంచం అడిగినా లేదా తీసుకున్నా టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా

ఆనందపురం, ఆగస్టు, 12, ప్రభాతవార్త

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి భీమిలి కోర్టు బుధవారం జరిమాన విధించిందని ఆనందపురం ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు తెలిపారు. ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చేసిన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 10 మంది పట్టుబడగా పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ మేరకు వారిని కోర్టులో హాజరు పరచగా భీమిలి 15 వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి డి. సౌజన్య ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని ఎస్ఐ పాపారావు తెలిపారు.

## మాదక ద్రవ్యాలతో భవిష్యత్తు బుగ్గిపాలు

ఆనందపురం, ఆగస్టు, 12, ప్రభాతవార్త



మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే భవిష్యత్తుని కోల్పోతారని ఆనందపురం సిఐ టివి తిరుపతిరావు చెప్పారు. మండలంలోని వెళ్ళంకి ఉన్నత పాఠశాలలో నాసా ముక్త్ భారత్ అభియాన్ కార్య క్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం గంజాయి వంటివి మానవ జీవితాలను నాశనం చేస్తాయని విద్యార్థులు వాటి జోలికి వెళ్లకుండా నిరోధానికి కృషి చేయాలని తెలిపారు. ఉప సర్పంచ్ కంచరాపు శ్రీనివాసరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో నమ్మకం తో పిల్లలను కష్టపడి చదివిస్తున్నారని వారి నమ్మకాన్ని నిలబెడుతూ ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారికి ది బెస్ట్ అసోసియేషన్ తరపున రూ.50 వేలు నగదు బహుమతిని అందిస్తామన్నారు. సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణ రావు, ఎంపీటీసీ సభ్యుడు పడాల అప్పలనాయుడు, మహిళా పోలీస్ శ్యామల, పంచాయతీ కార్యదర్శి శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకి అంతరాయం

ఎలమంచిలి, ఆగస్టు, 12, ప్రభాతవార్త

పురుషోత్తపురం సబ్ స్టేషన్ పరిధిలోని పీఎన్ఆర్ పేట లీడర్ విద్యుత్ లైన్ నిర్వహణ, మరమ్మతు పనుల నిమిత్తం మంగళవారం విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఏఈఈ కే.రాజశేఖర్ తెలిపారు. ఉదయం 6 గంటలు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్నట్లు అన్నారు. దార్లపూడి, ఏటుకొప్పాక, కొత్తలి ఫీడర్ల పరిధిలో మరమ్మతులకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కరెంటు నిలుపుదలచేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు ఉదయం 6 గంటల నుండి 10 గంటలు వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి 6 గంటల వరకు విద్యుత్ సరఫరా ఇస్తామన్నారు. పురుషోత్తపురం, పులపర్తి, బయ్యవరం, పిఎన్ ఆర్ పేట, కొత్తలి, ములకలాపల్లి, ఏటికొప్పాక, మన్యం పాలెం, పేరంటాలపాలెం గ్రామాల గృహవిద్యుత్ కనెక్షన్లకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు తెలిపారు.

## నవజాత శిశువుల కిడ్నాప్‌లను నిరోధించడానికి భద్రతా సౌకర్యాలను పెంచండి

విశాఖ క్రైమ్, ఆగస్టు, 12, ప్రభాతవార్త



నవజాత శిశువుల కిడ్నాప్‌లను నిరోధించడానికి ప్రయివేట్, ప్రభుత్వ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, ప్రసూతి గృహాల నిర్వాహకులు తగిన భద్రతా సౌకర్యాలను ఏర్పాటు చేయాలని నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి అన్నారు.. సోమవారం ఆంధ్రా మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో డాక్టర్లు, విద్యార్థులుతో నవజాత శిశువులు రక్షణ,వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ పలు సూచనలను అందించారు.. సీసీటీవీ కవరేజ్, కంట్రోల్ రూమ్ నుండి 24 X 7 సీసీటీవీ పర్యవేక్షణ, నియోనాటల్ కేర్ యూనిట్ (నవజాత శిశువుల సంరక్షణా కేంద్రం) వెలుపల ఉన్న ప్రైవేట్ గార్డులు/నవజాత శిశువులు ఉన్న తల్లులకు వసతి కల్పించే గదులు, తల్లులు, నవజాత శిశువులకు ఆర్.ఎఫ్.ఐ.డి గుర్తించదగిన ట్యాగ్‌లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా శిశువుల మార్పిడికి అవకాశం ఉండదనీ తెలిపారు..అనంతరం వైద్యులు, వైద్య విద్యార్థుల సమస్యలను విన్నారు. తక్కువ ఎత్తులో వున్న బౌండరీ వాల్‌ను ఎత్తు పెంచి ఎవరూ బౌండరీ వాల్ దాటకుండా దానికి పలు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సిపి వైద్య విద్యార్థులు, వైద్యులతో మాట్లాడుతూ ఎవరైనా డ్రగ్స్ లేదా ఇతర మత్తు పదార్థలకు బానిసైన , తక్షణం వారిపై కేసు నమోదు చేయకుండా మార్పు కౌన్సెలింగ్ సెంటర్ ద్వారా కౌన్సెలింగ్ ఇచ్చి వారి భవిష్యత్తు కాపాడడం జరుగుతుందన్నారు .ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నా 7995095799 నంబరుకు తెలియజేయాలని సూచించారు .

## బిగ్ స్క్రీన్ స్టేజి పరిసరాలను చక్కటి కళాకృతులతో తీర్చిదిద్దండి

### తెన్నేటి పార్క్‌ను సందర్శించిన వీఎంఆర్డిఏ కమిషనర్ విశ్వనాథన్

విశాఖ క్రైమ్, ఆగస్టు, 12, ప్రభాతవార్త



చక్కటి కళాకృతులతో బిగ్ స్క్రీన్ స్టేజి పరిసరాలను తీర్చిదిద్ది సందర్శకులను ఆకర్షించే విధంగా చేయాలని వీఎంఆర్డిఏ కమిషనర్ విశ్వనాథన్ అధికారులు ఆదేశించారు..సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా తెన్నేటిపార్క్ ను సందర్శించారు..తెన్నేటి పార్క్ పరిసరాలను పచ్చదనంతో నింపాలన్నారు. ఎక్కడిక్కక్కడ చెత్త డబ్బాలను ఏర్పాటు చేసి చెత్త, చెదారాలని ఎప్పటికప్పుడు తరలించాలన్నారు. వాకింగ్ ట్రాక్స్, గోడలకు అతికించిన పాడైన టైల్స్ ను తక్షణమే మార్చేవిధముగా చర్యలు తీసుకోవాలన్నారు. గోడలకు చక్కని థీమ్ పెయింటింగ్లు వేయించాలన్నారు.పాడైన గార్డెనింగ్ విద్యుత్ దీపాలు, బెంచిలను మార్చి సందర్శకులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలనీ అధికారులను ఆదేశించారు. హ్యాండ్ రైలింగ్ కు జరుగుతున్న మరమత్తు పనులను పరిశీలించారు. తదుపరి బీచ్ రోడ్లో ఉన్న సీ హారియర్ మ్యూజియంను కుడా సందర్శించిన ఆయన అక్కడ ఉన్న ఆర్టేఫాక్ట్స్ ను తిలకించి వివరాలను అడిగి తెలుసున్న తరువాత పరిసరాలను పరిశీలించి విద్యుత్ స్తంభాలకు ఉన్న తుప్పును తొలగించి పెయింటింగ్ చేయించాలన్నారు. సందర్శకులకు త్రాగునీరు, మెరుగైన పారిశుద్ధ్యం అందేవిదముగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో ప్రధాన ఇంజనీర్ భవానీశంకర్, డివిజినల్ ఫారెస్ట్ అధికారి శాంతి స్వరూప్, పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు, కార్యనిర్వాహక ఇంజనీర్లు రాజు, రామరాజు, రేంజ్ ఆఫీసర్ శ్యామల, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ మురళి, మోహన రావు, సహాయక ఇంజనీర్ హసీనా బేగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో 65మీటర్ల

7వ పేజీ తరువాయి..

మత్యరాజు కొండ బాబు టీడీపీ నాయకులు బాకూరు వెంకటరమణరాజు సూర్యకాంతం శశిభూషన్ నాయుడు, సత్యనారాయణ, వైఎస్సార్సీపీ సర్పంచ్‌లు బోంజబాబు సుబ్బారావు ఎంపీటీసీసాంబ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌లు విద్యార్థులు ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా

7వ పేజీ తరువాయి..

వైసిపి మద్దతు తెలిపే వారు కనీసం 530మంది ఉంటారని తెలియజేశారు. వైసిపి టీడీపీ మాత్రం ఓ పారిశ్రామిక వెత్తను కూటమి అభ్యర్థిగా పెడుతున్నట్లు సమాచారం వచ్చిందని తమ వ్యాపారం కోసమే అభ్యర్థిని దించుతున్నారని ఆయన ఆరోపించారు. వైసిపికే అధికంగా ఓటర్లున్నా టీడీపీ తన అభ్యర్థిని పెడుతోందంటే అది దుశ్చర్యే అవుతుందన్నారు. వైసిపి అధికంగా ఓటర్లున్నా టీడీపీ తన అభ్యర్థిని బరిలో దించుతున్నారని అది దుశ్చర్యే అవుతుందని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నారో చెప్పాలని కూటమికి వైసీపీకి మధ్య కనీసం 300లమంది ఓటర్లు సంఖ్య తేడా ఉంటుదని ఆయన స్పష్టం చేశారు. దుష్టులకు దూరంగా ఉంచాలనే తాము క్యాంపులు నిర్వహిస్తున్నామని ఈ ఎన్నికల్లో కూటమే విజయం సాధిస్తుందని చెప్పేవారంతా ఈ నెల 14తర్వాతే మాట్లాడాలని ఎద్దేవా చేశారు.

## 15.83 కోట్లు ఉపాధిపనులకు సామాజిక తనిఖీలు

రాజవొమ్మంగి, అగష్టు 12, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో గత ఏడాది 2023 ఏప్రిల్ నుండి ఈఏడాది ఏప్రిల్ నెలాఖరు వరకూ 1,374 ఉపాధిహామీ పనులు జరిగాయని ఎస్సార్పీ కె.వి.రమణ అన్నారు. రూ.15 కోట్ల 83 లక్షల 23వేల 547లు ఉపాధిహామీ వేతనదారులకు పనిచేసినందుకు ఇవ్వడం జరిగిందన్నారు. పనుల్లో మెటీరియల్ నిమిత్తం రూ.5కోట్ల 12లక్షల 53 వేల 155లు నిధులను వెచ్చించారన్నారు. 6 లక్షల 54 వేల 490 పనిదినాలు పని జరిగినట్లు వెల్లడించారు. 6625లు పెన్షన్లు కూడా గ్రామస్థాయిలో తనిఖీలు జరుగుతాయన్నారు. అనంతరం మండలస్థాయి సామాజిక తనిఖీ సమావేశం జరుగుతుందని అన్నారు.

## ఘోషా ఆసుపత్రిలో జనప్రియ వేణుగోపాల్ ఉచిత భోజనాలు పంపిణి




జగదాంబ, ఆగస్టు 12, ప్రభాతవార్త

జనప్రియ అధినేత వేణుగోపాల్ ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దూరప్రాం తాల నుండి వస్తున్న రోగుల సహాయకులకు ఉచిత భోజనాల పంపిణి కార్యక్రమం వారం రోజులుగా కొనసాగుతుంది.ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ నిత్యం అన్నదానాలు నిర్వహిస్తున్న వివేకానందసంస్థ వారిని అభినందిస్తూ ఘోషా ఆసుపత్రిలో భోజనాలకు దాతలు ముందుకు వచ్చి సహాయాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు,సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఎల్ఎఫ్‌సి సినీ సంగీత విభావరి



జగదాంబ, ఆగస్టు 12, ప్రభాతవార్త

ఎల్ఎఫ్‌సి మ్యూజికల్ ఫ్యామిలీ సంస్థ ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో జరిగిన సినీ సంగీత విభావరి ఆహుతులను అలరించింది. రెడ్డం యాదకుమార్,ఆర్‌విసత్యనారాయణ, జివిత్రినాథ్, కోరుకొండరంగారావు,యోగ భాస్కర్, అరుంధతి, లీలా కుమారి, జోషిత, జ్యోతి ఆలపించిన సినీ గీతాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ డిప్యూటీ మేయర్ దాడిసత్యనారాయణ, స్టీల్‌ప్లాంట్ జనరల్ మేనేజర్ చిట్టిబాబు, నరవప్రకాశరావు పాల్గొని మాట్లాడుతూ పాత,కొత్త సినీ గీతాల ఎంపికతో శ్రావ్యంగా ఈరోజు ఎల్ఎఫ్‌సి సభ్యులు సినీ గీతాలు అలపించారని, సంస్థ స్థాపించి మూడో కార్యక్రమానికి మరింత పరిణతిని సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భయ్యాశ్రీనివాస్,త్రినాధరావు, చెన్నాతిరుమలరావు,తిలక్‌పట్నాయక్, వెంకటేష్‌మాష్టారు, వీరేంద్రయాదవ్ పాల్గొన్నారు.

## పంచాయితీరాజ్ అధికారాలపై సర్పంచులకు శిక్షణ



రాజవొమ్మంగి, అగష్టు 12, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం కోర్స్ డైరక్టర్ లోకుల యాదగిరేశ్వరరావు అద్యక్ష తన జరిగింది. పంచాయతీరాజ్ అధికారాలు, చట్టం, ప్రజాప్రతినిధులు విధులు, బాద్యతలపై ఇఓపిఆర్డీ శ్రీనివాస్ సుబ్రమణ్యం వివరించారు. మూడు రోజులు పాటు శిక్షణా కార్యక్రమం ఉంటుందని యంపిడిఓ అన్నారు. మంగళవారం చెత్త నుండి సంపద కేంద్రాలపై అవగాహనతో బాటు శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచిత వైద్య శిబిరం



కురుపాం, ఆగస్టు 12 ప్రభాతవార్త : మండల న్యాయసేవా సంస్థ చైర్మన్, కురుపాం కోర్టు ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్. సౌమ్య జోస్రన్ ఆదేశాలు మేరకు కురుపాం న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. కురుపాం పంచాయతీ పూతిక వలసలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 124 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో 14 మందికి మెరుగైన వైద్య సేవలు కోసం రిఫర్ చేశారు. డాక్టర్లు కె.సందీప్, సుకృత, న్యాయవాదులు చంద్రమౌళి, అశోక్, లోక్ అదాలత్ సభ్యులు జి.వెంకటరావు, పారా లీగల్ వలంటీరులు ఏ కోటేశ్వరరావు, వెంకటరమణ, మండల లీగల్ సర్వీసు సభ్యులు శ్రీను, ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలపై రాజకీయ వేదింపులు ఆపాలి



గజపతినగరం, ఆగస్టు 12 ప్రభాతవార్త : గజపతినగరం ఐసిడిఎస్ ప్రోజెక్టు పరిధిలో అంగన్‌వాడీలపై రాజకీయ వేధింపులు ఆపాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు, జిల్లా గౌరవ అద్యక్షురాలు వి.లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనసూయ, ప్రోజక్టు నాయకురాళ్లు ఎం.సుభాసిని, పి.జ్యోతి తదితరులు మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను కోరారు. ఈ మేరకు ఆయనను గజపతినగంలో సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ విషయంపై అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తానని మంత్రి శ్రీనివాస్ హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్లార్ నాయకురాళ్లు బి.సౌజన్య, వాని, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పురోభివృద్ధికి పంచాయతీలు పట్టుకొమ్మలు : ఎంపిడిఓ



రామభద్రపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త : మండల పరిషత్ కార్యాలయ సమా వేశ మందిరంలో ఈ నెల 12వ తేదీ నుంచి 14 తేదీ వరకు రామభద్రపురం మండలంలో అందరూ గ్రామ సర్పంచ్‌లకు, అందరూ పంచాయతీ కార్యదర్శు లకు గ్రామ పంచాయతీల పాలనపై అవగాహన అనే అంశాలపై శిక్షణ కార్యక్రమం ఎంపిడిఒ ప్రారంభించారు. ఈమె మాట్లాడుతూ పంచాయతీలు వీటి నిర్వహణ మీపై ఆధారపడి ఉంది. ఇక్కడ మీరు తెలుసుకున్న విషయాలను గ్రామ ప్రజలకు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి డి.వెంకరమణ, ఎంపిడిఒ కోర్సు డైరెక్టర్‌లు, రీసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

## 16 నుంచి రెవెన్యూ సదస్సులు : తహాశీల్దార్ వెల్లడి



నెల్లిమర్ల,ఆగస్టు 12 ప్రభాతవార్త : నెల్లిమర్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయి తీల్లోనూ ఈ నెల 16వ తేదీ నుంచి వచ్చే నెల 28వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బి.సుదర్శనరావు వెల్లడించారు. ఈ సదస్సుల్లో గ్రామ ప్రజల నుంచి భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను, వినతులను స్వీకరించనున్నట్లు చెప్పారు. అలాగే రెవెన్యూ పరమైన ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. తేదీల వారీగా గ్రామ పంచాయితీల్లో సదస్సుల వివరాలను ఆయన సోమవారం వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 16న ఉదయం రామతీర్ధంలో 9 గంటల నుంచి మద్యాహ్నం ఒంటి గంట వరకు, డి.నెలివాడలో మద్యాహ్నం 2 నుంచి 5 వరకు జరుగుతుంది. 17న సీతారామునిపేట, గొర్లెపేట, 20న కొండవెలగాడ, 22న పారసాం, 24న బూరాడపేట, 27న టెక్కలి, ఎల్ఎన్ పురం, 29న కొండ గుంపాం, 31న గరికిపేటలో ఈ సదస్సులు జరుగుతాయి. అలాగే సెప్టెంబరు 3న మొయిద విజయరాంపురం, పూతికపేట, 5న సారిపల్లి, నీలంరాజుపేట, 6న దన్నానపేట, కోరాడపేట, 10న తమ్మాపురం, 11న నెల్లిమర్లలోని బయిరెడ్డి సూర్యనారాయణ కళ్యాణమండపం, 12న తంగుడుబిల్లి, ఎటి అగ్రహారం, 13న సతివాడ, 17న గుషిణి, 19న అలుగోలు, మధుపాడ, 21న బొప్పడాం, పినతరిమి, 24న ఒమ్మి, 26న మల్యాడ, 28న వల్లూరు గ్రామంలోనూ ఈ సదస్సులు జరుగునున్నాయి. ఈ సదస్సును మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సుదర్శనరావు సూచించారు.

## సాగు భూములకు పట్టాలివ్వాలని ధర్నా



మక్కువ, ఆగస్టు 12 ప్రభాతవార్త : సాగు చేస్తున్న భూములకు పట్టాలివ్వాలని మక్కువ తహశీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు మాట్లాడుతూ మక్కువ మండలంలో వెకంట బైరిపురంలో లోవరఖండి ఇంకా మరి కొన్ని గ్రామాలలో పేదలు, గిరిజనులు కొండ పోరంబోకు భూమి, అటవీ భూమి గత 25 సంవత్సరాలు నుంచి సాగు చేసుకుంటున్నారన్నారు. కానీ ఇంత వరకు పట్టాలు ఇవ్వలేదని, అలాగే శంబర, ఎస్.పెద్దవలసతో పాటు గిరిజన ప్రాంతంలో అనేక గ్రామాల్లో పేదల భూములు అన్యాక్రాంతం అయ్యాయని వాటిని పేదలకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నీటిపై ఆగస్టు 29తేదీ కలెక్టర్ కార్యాలయం వద్ద దర్నా జరుగుతుందని దర్నాకు భూ సమస్యలు ఉన్న వారంతా రావాలని కోరారు. తహశీల్దార్ షేక్ ఇబ్రహీంకు మెమెరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు టి. ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పిట్టల సీతారాం, అల్లు ఆదినారాయణ పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ విద్యను సద్వినియోగం చేసుకోండి



మెరకముడిదాం, ఆగస్టు 12 ప్రభాతవార్త : వివిధ కారణాలతో విద్యకు దూరమైన విద్యార్థులు ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు కట్టి తమ బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాల్సిందిగా రెండో మండల విద్యాశాఖాధికారి దర్మశ్రీ అన్నారు. పరీక్షలు కట్టి తమ బంగారు భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాల్సిందిగా రెండో మండల విద్యాశాఖాధికారి దర్మశ్రీ అన్నారు. సోమవారం మండల అభివృద్ధి కార్యాలయంలో కార్యదర్శులకు, సర్పంచ్‌లకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ నెల 31 నుంచి 14 సంవత్సరాలు నిండి చదవగలిగి, రాయగలిగిన పరిజ్ఞానం ఉన్న ప్రతి ఒక్కరూ ఓపెన్ టెన్త్‌కి అర్హులని తెలిపారు. అదేవిధంగా 2024 ఆగస్టు 31 వతేదీ పదోతరగతి పూర్తి చేసిన వారు ఓపెన్ ఇంటర్ పరీక్ష కట్టుటకు అర్హులని తెలిపారు. ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్‌కు రిజిస్ట్రేషన్ ఫీజు, పరీక్ష ఫీజు, ఆడ్మిషన్ ఫీజులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యకు దూరమైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రెవెన్యూ భూముల మాయాజాలంపై సిబిఐతో దర్యాప్తు జరపాలి

వేపాడ, ఆగస్టు 12 ప్రభాతవార్త : వేపాడ మండల పరిధిలో రెవెన్యూ భూములు మాయాజాలంపై సిబిఐతో దర్యాప్తు జరపాలని జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు సోమవారం విజయనగరం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వినతి పత్రాన్ని అందజేసినట్లు సామాజిక కార్యకర్త రిక్కి అప్పారావు తెలిపారు. చామలాపల్లి గ్రామంలో జిల్లా షెడ్యూల్డ్ కులాలు సంక్షేమ సేవ సంఘం భూమి, అభివృద్ధి పథకం కింద ఇచ్చి నాలుగు ఎకరాలు భూమి, 24 ఎకరాల ప్రభుత్వ భూమి, వీలుపర్తి రెవెన్యూ పరిధిలోని కేజిపూడి రెవెన్యూ పరిధిలోను జిరాయితీ భూములుగా విశాఖపట్నం, ఈస్టు గోదావరి, వెస్ట్ గోదావరి జిల్లాకుల చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల పేర్లపై మార్పు జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేకపోయిందన్నారు. కబ్జాలపై వినతి పత్రం ఇవ్వండి పరిష్కరిస్తామని ప్రకటించడంతో వినతి పత్రం అందించినట్లు తెలిపారు. ప్రభుత్వ భూములు అక్రమంగా విక్రయాలు చేయడానికి సహకరించిన అధికారులతో పాటు, ప్రభుత్వ భూములు అక్రమంగా విక్రయాలు జరుపుటకు సహకరిస్తున్న దళారులపై కూడా తగు చర్యలు తీసుకోవాలని కోరినట్టు తెలిపారు.

## నిధులు ఉన్నా.. పనులు మాత్రం సున్నా..!



సాలూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త : సాలూరు పట్టణ వార్డుల్లో ఉన్న పలు వీధుల కాలువలు చెత్తతో నిండిపోయి అలాగే పబ్లిక్ టాయిలెట్స్ పరిశుభ్రత లేక వాటి క్లీనింగ్ కోసం 36 లక్షలు గ్రాంట్లు ఉన్న ఇంత వరకు మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో టీడీపీ కౌన్సిలర్లు నిరసన తెలిపారు. సోమవారం ఉదయం మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళి మేనేజర్‌గా రాఘవాచారికి వినతి పత్రం అందించారు. వర్షకాలం కారణంగా దోమలు ఈగలు వల్ల ప్రజలు వైరల్ ఇన్ఫెక్షన్ జ్వరాల బారిన పడుతున్నారని ఆ విషయం తెలుసుకుని మంత్రి గుమ్మిడి సంద్యారాణి మున్సిపల్‌శాఖ మంత్రితో మాట్లాడి గ్రాంట్ మంజూరు చేశారని అయినప్పటికీ ఇంతవరకు పనులు ప్రారంభించలేదన్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని టీడీపీ కౌన్సిలర్ డిమాండ్ చేశారు. టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ నిమ్మాది చిట్టి, హర్ష, లక్ష్మోజి, చంద్ర, కొణిశి వరలక్ష్మి, వైదేహి, అప్పయ్యమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



గరివిడి, ఆగస్టు 12 ప్రభాతవార్త : యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గరివిడి ఎస్ఐ ఎల్.దామోదరరావు అన్నారు. స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన సదస్సు జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్ అధ్యక్షతన జరిగిన సదస్సులో పాల్గొన్న ఎస్ఐ దామోదరరావు మాట్లాడుతూ దేశానికి యువశక్తి అవసరమన్నారు. యువత మాదక ద్రవ్యాలకు బానిసై తమ బంగారు భవిష్యత్‌ని నాశనం చేసుకోకూడద న్నారు. గంజాయి, కొకెన్, హెరాయిన్ వంటి మాదక ద్రవ్యాలకి అలవాటు పడితే జీవితాలు నాశనమవుతాయని చెప్పారు. దేశ నిర్మాణంలో బాగస్వామ్యులయ్యే యువత ఆరోగ్యంగా ఉండి నేటి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్‌కి దూరంగా ఉంటామని విద్యార్థులతో ఎస్.ఐ, ప్రిన్సిపాల్‌లు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ, పరిపాలన అధికారి జి.అనిల్‌కుమార్, వివిధ విభాగాధిపతులు ఎం.ఎస్.ఎస్ వాలంటీర్‌లు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలి



దత్తిరాజేరు, ఆగస్టు 12 ప్రభాతవార్త : గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలని పంచాయతీరాజ్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణమోహన్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణ తరగతులను సోమవారం నిర్వహించారు. శిక్షణా తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్, కార్యదర్శులు గ్రామ పంచాయతీలకు అభివృద్ధిని వివరించారు. చెత్త సంపద కేంద్రాలను అభివృద్ధి చేసి దాని ద్వారా పంచాయతీలను అభివృద్ధి పరచాలన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు వీధిదీపాలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ చంద్రకుమారి, పంచాయతీ అధికారి వాణిశ్రీ సర్పంచ్‌లు కార్యదర్శులు పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ఈ-శిక్షణ : ఎంపిడిఓ



బొబ్బిలి, ఆగస్టు 12 ప్రభాతవార్త : గ్రామాలను అభివృద్ధి చేసేందుకే ఈ శిక్షణా కార్యక్రమమని ఎంపిడిఒ పి.రవి కుమార్ అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మూడు రోజులపాటు సర్పంచ్‌లకు పంచాయితీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈకార్యక్రమంలో గ్రామాలలో తాగునీరు, మరుగు, రోడ్లు, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతీసుకొవాలని ఎప్పటికప్పుడు రోడ్లు శుభ్రం చేయడం సీనల్‌వ్యాధులు నివారించేయందకు చర్యలుతీసు కొవాలని అన్నారు.ప్రభుత్వం నుంచి వచ్చేనిధులు ప్రజలకు ఉపయోగపడే విదంగా చర్యలుతీసుకొవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి అల్లు బాస్కరరావు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారీలో అందరి భాగస్వామ్యం అవసరం



గరుగుబిల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త : గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు తయారీ విజయవంతం పూర్తి కావాలంటే అందరి బాగస్వామ్యం అవసరమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్య నారాయణ అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో పారిశుద్ద్యం, జిపిడిపి, సాలిడ్‌వెస్ట్ మేనేజ్మెంట్, పంచాయతీల్లో ఎల్ఈడి లైట్లు నిర్వహణ తదితర అంశాలపై సోమవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు శిక్షణా కార్యక్రమంను ఎంపిడివో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఖచ్చితమైన ప్రణాళికలు అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వాటిని తయారీ చేసేందుకు అందరి బాగస్వామ్యం అవసరం ఎంతైనా ఉందన్నారు. ముందుస్తు ప్రణాళికలతో అభివృద్ధి పనులు బాగా చేయవచ్చని తెలిపారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో పాటు ఇతర అధికారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈఓపిఆర్‌డి ఎల్.గోపాలరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధికి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలపై ముందుస్తుగా చర్చించడం ద్వారా ఒక ఖచ్చితమైన ప్రణాళికలు రూపొందించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఏవో నాలి అర్జునరావు, సర్పంచ్‌లు కలిశెట్టి ఇందుమతి, బొంతాడ మహేశ్వరరావు, చంద్రినాఉడు, గొట్టాపు శ్రీవేణి, మండల విద్యాశాఖాధికారి నగిరెడ్డి నాగబూషణరావు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రౌతు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వెల్ఫేర్ హాస్టల్ కమిటీ సమావేశం




భోగాపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త : స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం బీసీ వెల్ఫేర్ హాస్టల్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే లోకం నాగమాధవి పాల్గొని ప్రసంగించారు. నెల్లిమర్ల మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు అంబళ్ల సుధారాణి, వైఎస్సార్‌సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ళ శ్రీరాములునాయుడు, భోగాపురం ఎంపిపి, పూసపాటి రేగ ఎంసిపి, బీసీ హాస్టల్ వార్డెన్లు అధికారులు పాల్గొన్నారు.

## తగ్గుముఖం పట్టిన రియల్ ఎస్టేట్ వ్యాపారం



శృంగవరపుకోట, ఆగస్టు 12 ప్రభాతవార్త : మండలంలోని రియల్‌ఎస్టేట్ వ్యాపారం తగ్గుముఖం పట్టినట్లు తెలుస్తోంది ఎందుకంటే కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అమరావతి రాష్ట్ర రాజధానిగా ఉంటుందని విశాఖలో ఏర్పాటు చేయమని ప్రకటించడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గుముఖం పట్టినట్లు సమాచారం. గత వైసిపి ప్రభుత్వం విశాఖను రాష్ట్ర రాజధానిగా ఏర్పాట్లు చేస్తామని గతంలో ప్రకటించడంతో అటు విశాఖ ప్రాంతానికి ఇటు అరుకు టూరిజం ప్రాంతానికి ఎస్.కోట ప్రాంతం మధ్యలో ఉండటంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఎస్.కోట మండలంపై కన్ను పడింది. భూములు, వ్యాపార, ఇళ్ల స్థలాల కొనుగోలు చేసినట్లు సమాచారం. ఎస్.కోట మండల పరిధిలో భూములు, వ్యాపార, ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసినట్లు సమాచారం. దీంతో ఎస్.కోట మండల పరిధిలో పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారం జరిగింది. ఎస్.కోట పట్టణంలోని వ్యాపార షాపులు ఏర్పాటు నిమిత్తం ముఖ్యమైన ప్రాంతాల్లో గజం ధర 60 వేల నుంచి లక్ష రూపాయల పలికేది. అలాగే మరికొన్ని ప్రాంతాల్లో గజం ధర 30 వేల నుంచి యాభై వేలు పలికేది. ఇప్పుడు అంతగా లేనట్లు అనిపిస్తోంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం మందగించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అమ్మకం దారులు ఉన్నా కొనుగోలు దారులు ముందుకు రావడం లేదని సమాచారం. దీంతో ఎస్.కోట మండలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఒక్కసారిగా తగ్గుముఖం పడినట్లు సమాచారం.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## వినతులు స్వీకరించిన మంత్రి కొండపల్లి



విజయనగరం, ఆగస్టు 12 ప్రభాతవార్త ప్రతినిధి : ప్రజా వినతుల పరిష్కార వేదిక ద్వారా ఎన్నో వినతులకు తక్షణ పరిష్కారం చూపించామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలకు జిల్లా స్థాయిలోనే పరిష్కారం చూపించేందుకు గ్రీవియెన్స్ సెల్ ఎంతగానో దోహదపడుతుందని ఆయనన్నారు. మంత్రి కొండపల్లి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ భూ సమస్యలకు సంబంధించి అధికంగా వినతులు అందాయన్నారు. ఆస్పత్రులకు సంబంధించిన సమస్యలు, ఇతర చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి సంబంధించి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. జిల్లాలో ఉద్యోగ, ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని మంత్రి కొండపల్లి పేర్కొన్నారు. అంతకు ముందు ఆయన గ్రీవియెన్స్‌లో పాల్గొన్న అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ సమర్ధవంతంగా విధులు నిర్వర్తించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు పనులు నిర్వహించడంలో సమిష్టిగా పనిచేయాలని సూచించారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌లు కూడా మంత్రి కొండపల్లితో పాటు గ్రీవియెన్స్‌లో అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు



విజయనగరం, ఆగస్టు 12 ప్రభాతవార్త ప్రతినిధి : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం రహదారి భద్రతా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెల్మెట్ వాడకంపై పోలీసు, రవాణా శాఖాధికారులు సంయుక్తంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న 43 బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి ప్రత్యేక భద్రతా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

## ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలి : ఎంపిపి ప్రమీల



పాచిపెంట, ఆగస్టు 12 ప్రభాతవార్త : పంచాయతీల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కార్యదర్శులు, సర్పంచ్‌లు ముందుకెళ్ళాలని ఎంపిపి ప్రమీల కార్యదర్శులకు అవగాహన పరిచారు. సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచ్‌లకు, కార్యదర్శులకు ప్రభుత్వం మూడు రోజుల పాటు పంచాయతీల అభివృద్ధిపై శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. పై కార్యక్రమం మండల అధ్యక్షురాలు ప్రమీల అధ్యక్షతన జరిగింది. ముందుగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు నివారణ కోసం యువత నడుం బిగించాలని, డ్రగ్స్ రహిత సమాజంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని ప్రతిజ్ఞ చేశారు. యువతలో మార్పు రావాలి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీల్లో విద్యుత్ బిల్లు తక్కువ వచ్చినట్ల చూడాలని కోరారు. పారిశుద్ధ్యం తొలగించాలని పరిసరాలు పరిశుభ్రతపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రయానికి ఈవోపిఆర్‌డి పలువురు సర్పంచ్‌లు కార్యదర్శులు హాజరయ్యారు.

## ఆగస్టు 15వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు

విజయనగరం, ఆగస్టు 12 ప్రభాతవార్త ప్రతినిధి : భూ సంబంధిత సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలనే లక్ష్యంతో ఈనెల 15వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. ప్రభుత్వం ఎంతో గొప్ప ఆశయంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ సదస్సులను విజయవంతం చెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు. సదస్సులు నిర్వహించాల్సిన తీరు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన జిల్లాలోని తహశిల్దార్లు, ఎమ్పీడీవోలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. ఈ సదస్సులు ఆగస్టు 15వ తేదీన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభమవుతాయని కలెక్టర్ అంబేద్కర్ పేర్కొన్నారు. ప్రతీ రోజూ ఏదో ఒక గ్రామంలో రెవెన్యూ సదస్సుకు తాను హాజరవుతానని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్ర 5 గంటల వరకూ సదస్సులు నిర్వహించాలని స్పష్టం చేశారు.

## ఘనంగా జాతీయ గ్రంథ పాఠకుల దినోత్సవం



చీపురుపల్లి, ఆగస్టు 12 ప్రభాతవార్త : చీపురుపల్లి జి.అగ్రహారం ప్రజా గ్రంథాలయాలం ఆవరణలో ఆశయ యూత్ అసోసియేషన్, ఆశయ రూరల్ లైబ్రరీ వారి ఆధ్వర్యంలో సోమవారం నాడు జాతీయ గ్రంథ పాఠకులు దినోత్సవం ఘనంగా నిర్వహించార. డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథం గ్రంథాలయ పితామహుడు 132వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలు ముందుగా ఆయన చిత్రపటానికి పుష్పమాలతో అలంకరణ చేశారు.అనంతరం ఆయన పై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ చదవటం ఒక వరమన్నారు. శృతి మించిన స్మార్ట్ ఫోన్ వినియోగం వల్ల నేటి తరానికి పుస్తకాలు చదివే ఆలవాటు తగ్గిపోతుంది. కొందరు మహనీయుల కృషి వల్ల నేడు కొంత మంది విద్యార్థులైనా పుస్తకాలు చదువుతున్నారన్నారు. నేడు ఈ ప్రజా విశ్వవిద్యాలయాలకు ప్రజలు నుంచి ఆవరణ ఉందంటే అది రంగనాద్‌న చేసిన కృషియేనన్నారు. ఈ కార్యక్రమంలో పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి, ఆగస్టు 12 ప్రభాతవార్త : ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి ఫూల్‌బాగ్, గొల్లవీధి మీదుగా దాడి తల్లి గుడి దగ్గర నుంచి వచ్చే రోడ్డు పూర్తిగా పాడవ్వడంతో ఎమ్మెల్యే ఆర్‌విఎస్ఎస్ కె.రంగారావు (బేబినాయన) మున్సిపల్ సిబ్బందితో పరిశీలించారు. ఈరోడ్డు పూర్తిస్థాయి నిర్మాణానికి కావాల్సిన అంచనాలను వేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. మున్సిపల్ కమీషనర్ రామలక్ష్మి ఇతర సిబ్బంది ఆయన వెంటున్నారు. మీరు నివేదిక ఇస్తే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నెల్లిమర్ల, ఆగస్టు 12 ప్రభాతవార్త : నిరుద్యోగ యువకులు స్కిల్ డెవలప్‌మెంటు కేంద్రంలో శిక్షణ పొంది ఉపాధి అవకాశాలు మెరుగు పరచుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ ఎన్ .గోవిందరావు సోమవారం ఒక ప్రకటనలోతెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నషనల అకాడమీ ఆఫ్ కనస్ట్రక్షన్ సంస్థల ఆద్వర్యంలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, విటి అగ్రహారం బిసి కాలనీలోని నేక్ శిక్షణా కేంద్రంలో పలు కోర్సులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అసిసెంట్ సర్వేయర్, అసిస్టెంట్ ప్లంబర్ జనరల్, ఫీల్డ్ టెక్నీషియన్, ఎయిర్ కండిషనర్ కోర్సుల్లో శిక్షణ ఉంటుందని తెలిపారు. శిక్షణ పూర్తయిన వారికి సర్టిఫికేట్‌లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వివరాలకు 9652515251, 7075342406, 9398286654 నంబర్లకు సంప్రదించాలని ఆయన సూచించారు.

# రైతాంగానికి సాగునీరు తక్షణమే విడుదల చేయాలి

## వైఎస్ఆర్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌ఛార్జ్ -చింతాడ రవికుమార్



ఆముదాలవలస, ఆగస్టు 12 ప్రభాతవార్త : నారాయణపురం ఆనకట్ట కుడికాలువ కింద సంతకవిటి, పొందూరు, ఎచ్చెర్ల మండలాల్లో సుమారు 20వేల ఎకరాలు ఆయకట్టు పరిధిలోని రైతులు వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి కలెక్టర్ గ్రీవెన్స్‌కు వెళ్లడం జరిగింది. ప్రతి సంవత్సరం జూలై నెలలో ఆయకట్టుకు అధకారులు సాగునీరు విడుదల చేసేవారు. అలాగే రైతులు జూలై నెలలోనే ఖరీఫ్ సాగుకు వరినాట్లు వేయడం పూర్తి చేయడం జరిగేది. ఈ సంవత్సరం మరమ్మతులు పేరుతో నేటి వరకు సాగు నీరు విడుదల చేయలేదు. అందువల్ల ఈ రోజు వరకు నాట్లు వేయలేదు. వెదజల్లిన పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. అలాగే ఆలస్యంగా నాట్లు వేయడం వలన ఖరీఫ్ పంట దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉంది. అలాగే కాలువ మరమ్మతు పనులు చేస్తున్న కాంట్రాక్టర్ కాలువలో గుర్రపుడెక్కను తొలగించి బయటకు వేయకుండా కాలువ ఒడ్డునే లోపలి భాగంలో పడేస్తున్నారు. దీనివలన ఎటువంటి ఉపయోగం లేదు సరికదా కాలువలో నీటిని విడిచి పెట్టిన తర్వాత తొలగించిన గుర్రపుడెక్క వ్యర్థం మొత్తం కాలువలోనే ప్రవహించి చిన్న కాలువలకు వెళ్లే మార్గంలో మరియు కల్వర్టులలో ఇరుక్కుపోయి నీటి ప్రవాహానికి అడ్డుపడే అవకాశం ఉంది. ఈ విషయాలన్నింటిపై కలెక్టర్‌తో మాట్లాడటం జరిగింది. కలెక్టర్ వెంటనే దీనిపై ఇరిగేషన్ ఇంజనీర్‌ని పిలిపించి నాశిరకంగా పనులు జరుగుతున్న కారణంగా తక్షణమే నిధులు నిలుపుదల చేయాలని, అలాగే ఈ ఖరీఫ్‌కు వెంటనే నీటిని విడుదల చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొందూరు మండల రైతులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# రాజ్యసభ సభ్యులు సుబ్బారెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త : ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సోమవారం బొత్స సత్యనారాయణ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నంలోని బొత్స సత్యనారాయణ క్యాంపు కార్యాలయంలో పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# నిషా రహిత దేశమే లక్ష్యం



ఇచ్ఛాపురం, ఆగస్టు 12 ప్రభాతవార్త : నిషా రహిత భారతదేశమే లక్ష్యమని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.శంకరరావు అన్నారు. నిషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. మానవహారం పాటిస్తూ మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గంజాయి వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, రాజ్‌కుమార్, బాపూజీ, యుగంధర్, ప్రసాద్, కరుణాకర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత భారతదేశాన్ని నిర్మించాలి





సంతకవిటి, ఆగస్టు 12 ప్రభాతవార్త : మండలంలో సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రభుత్వ ఆదేశాల మేరకు నసామ్ భారత్ అభియాన్ కింద డ్రగ్స్ రహిత భారతదేశంను నిర్మించాలని విద్యార్థులకు చెప్పారు. విద్యార్థులంతా డ్రగ్స్‌కు అలవాటు పడి చదువులు పోగొట్టుకుని రోడ్లపై తిరుగుతున్నారు. ఎక్కడికక్కడే అమ్మాయిలను హింసిస్తూ మానభంగాలు చేస్తూ డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాలు పోగొట్టుకుంటున్నారు. డ్రగ్స్ బారిన పడకుండా విద్యార్థులు మంచి ప్రవర్తనతో మెలగాలని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి.పైడితల్లి, ఎంపీడీఓ పుష్పాంజలి, పీఓపిఆర్ ప్రిన్సిపాల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎలాంటి తప్పు చేయకపోయినా తొలగించారు

కోటబొమ్మాళి, ఆగస్టు 12 ప్రభాతవార్త : మండలం మాసాహెబ్‌పేట పంచాయతీ కమలనాభపురం గ్రామంలో గల ఎంపియుపి పాఠశాలలో విద్యార్థులకు 20 ఏళ్లుగా వంట చేస్తున్నానని, ఈ 20 ఏళ్లలో ఏ ఒక్క విద్యార్థి కాని, వారి తల్లిదండ్రులు కాని భోజనం బాగోలేదని ఫిర్యాదు కూడా చేయలేదని, ఏ తప్పు చేయకపోయిన మండల విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు పాఠశాల హెచ్‌ఎం నన్ను తొలగించారని పాల చిట్టెమ్మ సోమవారం విలేకర్లు ముందు వాపోయింది. నేను నిరుపేదరాలనని నా జీవన భృతికి వంట చేస్తూ నా కుటుంబాన్ని పోషిస్తున్నానని ఆమె తెలిపారు. దీనిపై స్థానిక తహశీల్దార్, మండల విద్యాశాఖాధికారులు స్పందించి తనకు మళ్లీ వంట పని ఇవ్వాలని ఆమె వారికి వినతిపత్రం అందజేశారు. ఈమెతో పాటు సర్పంచ్ సంపతిరావు ధనలక్ష్మి హేమసుందరరాజు, సిగిలిపిల్లి అప్పన్నలు ఉన్నారు.

# రేషన్ డీలర్ల నూతన కార్యవర్గం ఎన్నిక



కంచిలి, ఆగస్టు 12 ప్రభాతవార్త : కంచిలి మండలంలో రేషన్ డీలర్ల సమావేశంను సోమవారం ఏర్పాటు చేసి రేషన్ డీలర్ల నూతన కార్యవర్గాన్ని మాజీ అధ్యక్షులు షావుకారి బైరాగి ఆధ్వర్యంలో పెట్టిన తీర్మానాన్ని డీలర్లందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఆమోదించి ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గ అధ్యక్షులుగా కొత్తకోట నాగరాజు, ఉపాధ్యక్షులుగా పండి ప్రసాద్, కోశాధికారి బేసి శాంతి, ప్రధాన కార్యదర్శి దొప్ప నరేష్‌కుమార్, సహాయ కార్యదర్శిగా సానా వెంకటరావు ఎన్నుకోవడం జరిగింది. ఈ మేరకు రేషన్ డీలర్ల నూతన కార్యవర్గ తీర్మాన పత్రాలను కంచిలి మండల నూతన తహశీల్దార్‌కు అందజేశారు.

## మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్

# మాతృమూర్తికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



ఆముదాలవలస, ఆగస్టు 12 ప్రభాతవార్త : ఆముదాలవలస మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీత మాతృమూర్తి జయలక్ష్మి అనారోగ్యంతో ఆదివారం భీమిలిలో మృతి చెందిన విషయం తెల్సిందే. ఈమేరకు సోమవారం ఆముదాలవలస కూటమి ఎమ్మెల్యే కూన రవికుమార్, టీడీపీ నాయకులు మొదలవలస రమేష్, కూన విజయ్ తదితరులు జయలక్ష్మి మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలిపారు.

# పలాస క్యాజు అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం



కాశీబుగ్గ, ఆగస్టు 12 ప్రభాతవార్త : శ్రీకాకుళం జిల్లా పలాస క్యాజు అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలాస క్యాజు పరిశ్రమల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. జీడి కార్మికులు సమస్యలపై ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తూ క్యాజు పరిశ్రమల షావుకారులచే ఇబ్బందులకు చాలా ఏళ్లుగా గురై నష్టపోతున్నారు. ఈ మేరకు ఒడిదుడుకులను ఎదుర్కొని కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. పలాస క్యాజు అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా అంబటి కృష్ణమూర్తి, సెక్రటరీగా సన ఈశ్వరరావు, కోశాధికారిగా కోనారి రాములను ఎన్నుకోవడం జరిగింది. జీడి కార్మికులు పని చేస్తున్న ప్రతి పరిశ్రమలో కార్మికుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. కార్మికులను చాలా చులకనగా చూస్తున్నారు. కార్మికుల సమస్యలపై ఎప్పుడు ఆలోచన కూడా చేయరు. వారానికి నాలుగు వేల సంపాదనలో 2 వేల రూపాయలు హాస్పిటల్ ఖర్చులకే సరిపోదు. ఇక తినేది ఏమిటి అయినా కూడా కార్మికులు అంటే నిర్లక్ష్యపు ధోరణి ఉంది. జీడి కార్మికులకు, మేస్త్రీలకు, కళాశీలు, రోస్టింగ్, కాల్చువారు, అతుకువారు, కలెక్షన్ మేస్త్రీలు, పప్పు ఒలిచినవారు, కటింగ్ చేసినవారు, రైస్‌మిల్ కళాశీలు, డ్రైవర్లు, మహిళా కార్మికులు, రైస్ మిల్లర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేద్దాం.. నిండు ప్రాణాలు కాపాడుదాం..

## - ఆ నలుగురు ట్రస్ట్ సభ్యులు విజ్ఞప్తి



సంతబొమ్మాళి/కాశీబుగ్గ, ఆగస్టు 12 ప్రభాతవార్త : యువకులు ముందుకొచ్చి రక్తదానం చేద్దాం నిండు ప్రాణాలను కాపాడుకుందాం అంటూ నిరుపేద అభాగ్యులకు యువత రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని ఆ నలుగురు ట్రస్ట్ అధ్యక్షులు సాన ఈశ్వరరావు కోరారు. అలాగే ఆ నలుగురు ట్రస్ట్ ఆధ్వర్యంలో భావనపాడులో జరిగిన మెగా రక్తదాన శిబిరంలో 53 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఆ నలుగురు ట్రస్ట్ అధ్యక్షులు సానా ఈశ్వరరావు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ఆ నలుగురు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో వేల మందికి సరైన సమయానికి రక్తం అందించడం జరిగిందని, స్వచ్ఛందంగా యువత ముందుకు రావడమే దీనికి కారణమన్నారు. అలాగే ఎప్పటికీ యువత స్వచ్ఛందంగా రక్తదానం చేస్తూ మరెన్నో వేల మందికి ప్రాణదాతలు అవుతారని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువకులు ముందుకు వచ్చి రక్తదాతలుగా నిలవాలని ఆయన అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో భావనపాడు గ్రామ యువత రామ్మోహన్, దుర్యోధన, సురేష్, రాజు, సాయికుమార్, జీవితేశ్వరరావు ఆ నలుగురు ట్రస్ట్ సభ్యులు సాన ఈశ్వరరావు, టెంక తేజేశ్వరరావు, మన్మధరావు, హేమసుందర్, విఘ్నేష్, రాజు, నరేష్, భావనపాడు గ్రామపెద్దలు గొరకల ఆదినారాయణ, అడ్ల దానేసు, కారాడ మురళి, కారాడ నీలకంఠం, బై తులసీదాసు, కారాడ పరమేశ్వరరావు, నీలాపు రాజు, సూరాడ జానకిరావు, సూరాడ గురుభక్తులు, వంక గురుమూర్తి, తరణి కామేశ్వరరావు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌సి ఎదుట ఉపాధ్యాయులు నిరసన



ఆముదాలవలస, ఆగస్టు 12 ప్రభాతవార్త : ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 117ను రద్దు చేసి పని సర్దుబాటు చేయాలని, పని సర్దుబాటు చేసే ముందు ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయుల సంఘాల ఉమ్మడి ఐక్యవేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో మండల వనరుల కేంద్రం ఎదుట ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి మండల విద్యాశాఖ అధికారి గడ్డాపు రాజేంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. జీఓ నెంబరు 53ను పునరుద్దరణ చేపట్టి పని సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. పని సర్దుబాటుకు ముందుగా ఉపాధ్యాయులకు కనిపించాలని వారు ఎంఈఓకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో డిటిఎఫ్, యుటిఎఫ్, ఎపీటిఎఫ్, పిఆర్‌టియు, ఎస్‌టియు, టిఎన్‌యుఎస్ తదితర ఉపాధ్యాయ సంఘాలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ వేడుకలు



కాశీబుగ్గ, ఆగస్టు 12 ప్రభాతవార్త : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) 88 సంవత్సరాలు పూర్తి చేసుకుని 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ముఖ్యఅతిథిగా ఎఐఎస్ఎఫ్ మాజీ నాయకులు చాపర వేణుగోపాల్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ మాజీ నాయకులు చాపర వేణుగోపాల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి మాట్లాడుతూ స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని భారతజాతి ఎలుగెత్తి నినదిస్తున్న తరుణంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఎఐఎస్ఎఫ్ మొట్టమొదటి జాతీయ విద్యార్థి సంఘంగా ఆవిర్భవించింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పాలనకు సమాధి కట్టడంలో అగ్రభాగాన నిలిచింది. నాటి నుంచి నేటి వరకు దేశాన్ని ప్రగతిపథం వైపు నడిపించడానికి పోరాటాల మార్గాన్ని ఎంచుకుంది. మార్క్సిజం, లెనినిజం తన ఊపిరిగా, శాస్త్రీయ సోషలిజం తన గమ్యంగా, సెక్యులరిజాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం తన కర్తవ్యమని సమరశీల విద్యార్థి ఉద్యమాల నిర్మాణంలో నిమగ్నమైన అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ 88 సంవత్సరాలు పూర్తి చేసుకుని 89వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా విద్యార్థి మిత్రులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్, జశ్వంత్, రాహుల్, జీవన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ సీనియర్ నాయకులు డబ్బీరు భవాని మృతి



కాశీబుగ్గ, ఆగస్టు 12 ప్రభాతవార్త : పలాస వైసీపీ సీనియర్ నాయకులు డబ్బీరు భవాని శంకర్ పలాసలో వైద్యం పొందుతూ ఆకస్మికంగా మృతి చెందారు. మృతి విషయం తెలుసుకుని పలాస కిడ్నీ ఆసుపత్రికి వైసీపీ నేతలు పెద్దఎత్తున చేరుకున్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి భవానీ భౌతిక కాయానికి మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నివాళులు అర్పించారు. మాజీ కౌన్సిలర్‌గా, పలాస ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా సేవలందించారు. భవాని నిబద్ధత క్రమశిక్షణ కలిగిన నాయకులుగా సేవలందించారు. కోవిడ్ సమయంలో పలాస ప్రభుత్వ ఆసుపత్రి ఛైర్మన్‌గా ఆయన సేవలు మరువలేనివి. హాస్పిటల్ అదనపు నిర్మాణాల సమయంలో దగ్గరుండి నిర్మాణం చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఎంతో కృషి చేశారు. ఆయన మరణం పార్టీకి, నాకు మా కేడర్‌కు తీరని లోటని ఆయన ఆత్మకు శాంతి కలగాలని డాక్టర్ సీదిరి మరియు నాయకులు అన్నారు.

# మాదక ద్రవ్యాలు నిర్మూలిద్దాం





కోటబొమ్మాళి, ఆగస్టు 12 ప్రభాతవార్త : సమాజాన్ని యువతను సన్మార్గం నుంచి చెడు అలవాటులకు దారి తీస్తూ మత్తుకు అలవాటు చేస్తున్న మాదక ద్రవ్యాలను నిర్మూలిద్దామని స్థానిక వంశధార విద్యా సంస్థల కరస్పాండెంట్ చింతాడ అనిరుద్రుడు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక వంశధార విద్యాసంస్థలు, అన్ని పాఠశాలలు, కళాశాలల ఉపాధ్యాయులు పిలుపు నిచ్చారు. మాదకద్రవ్యాలు నిర్మూలిద్దామనే నినాదాలు చేస్తూ ప్రతిజ్ఞ చేయించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఒక్క విద్యార్థి ఒక్కో మొక్కను నాటాలని పాఠశాల, కళాశాల నుంచి విద్యార్థి వెళ్లే లోపు ఆ మొక్క ప్రాణం పోసే విధంగా విద్యా సంస్థల ప్రిన్సిపాల్ డివి రమణమూర్తి, ఎస్.వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, ధరణి, ధనలక్ష్మి, వెంకటరమణ, తదితరులు ఉన్నారు.

# వాహదేవపట్నం గ్రామంలో ఎంపిడిఓ పర్యటన



సంతకవిటి, ఆగస్టు 12 ప్రభాతవార్త : మండలంలో వాహదేవపట్నం గ్రామంలో సోమవారం ఎంపీడీఓ పర్యటించారు. శానిటేషన్ పనులు మరియు ఎస్‌డబ్ల్యు పిసి షెడ్లు పరిశీలించడం జరిగింది. వాతావరణం మారడంతో విష జ్వరాలు రాకుండా ముందు జాగ్రత్త చర్య తీసుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్కరు కూడా వేడి నీరు తాగాలని సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చూడాలని కాలువలపై బ్లీచింగ్ పౌడర్ శానిటేషన్ చేయాలని ఎంపీడీఓ సూచించడం జరిగింది. గ్రామస్తులు జ్వరాలపైన అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్సను కలిసిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త : ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సోమవారం బొత్స సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు పాతపట్నం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తన సోదరుడు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌తో కలిసి విశాఖపట్నంలో బొత్స సత్యనారాయణను మరాద్యపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

# శ్రీకాకుళం వార్త



# మరమ్మతులకు గురైన రోడ్డు నిర్మాణాలను వేగవంతం చేయండి

## - అధికారులు నిబద్ధతతో పని చేయండి : మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, ఆగస్టు 12 ప్రభాతవార్త : నియోజకవర్గంలో మరమ్మతులకు గురై అర్ధనామంగా తయారైన బీటీ రోడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆర్అండ్‌బి అధికారులకు సూచించారు. ముఖ్యంగా అక్టోబర్ 1, 2, 3 తేదీల్లో జరగనున్న కొత్తమ్మతల్లి ఉత్సవాలు లోపలే కొత్తపేట నుంచి కోటబొమ్మాళి వరకు బీటీరోడ్డు, కోటబొమ్మాళి నుంచి సంతబొమ్మాళి పాలేశ్వరస్వామి ఆలయం వరకు ఉన్న బీటీరోడ్డు నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. అలాగే ఇంకా నియోజకవర్గంలో అధ్వాన్నంగా ఉన్న రోడ్డును పరిశీలించి ప్రణాళికలు సిద్ధం చేయాలని, అవసరమైన నిధులు సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సోమవారం కోటబొమ్మాళి ఎన్‌టిఆర్ భవన్‌లో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి హాజరైన ఆర్అండ్‌బి అధికారులకు ఆయన సూచించారు. అలాగే వెలుగు అధికారులతో మాట్లాడుతూ నందిగాం మండలం దీనబంధుపురంలో చోటు చేసుకున్న అక్రమాలపై దర్యాప్తు చేసి చర్యలు చేపట్టాలని పలు సూచనలు చేశారు. అలాగే గ్రామ పంచాయతీల్లో కార్యకర్తలు వర్గాలు వీడి అందరు ఒకే బాటలో పయనించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఏ గ్రామాల్లోను త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఇంకా ఎక్కడైనా ఎత్తిపోతల పథకాల నిర్వహణలో లోపాలు ఉన్నా, విద్యుత్ సమస్యలు ఉన్నా త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను సూచించారు. అలాగే పలు శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమకు క్రమబద్ధీకరణ చేయాలంటూ మంత్రిని కలిసి విన్నవించుకున్నారు. దీనిపై పరిశీలించి అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని, ఇప్పటికే పలు సమస్యలు తమ దృష్టికి వచ్చిందని పరిశీలించి న్యాయం చేస్తానని అందరికీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీలు తర్ర రామకృష్ణ, వెలమల విజయలక్ష్మి, వెలమల కామేశ్వరావు, దేవాది సింహాద్రమ్మ, కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణరెడ్డి తదితరులు ఉన్నారు.

# ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం



పాతపట్నం, ఆగస్టు 12 ప్రభాతవార్త : పాతపట్నంలోని శాఖా గ్రంథాలయంలో సోమవారం రామరాజు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం వైఎస్సార్ రంగనాధన్ జన్మదినోత్సవం సందర్భంగా వివిధ మండల, జిల్లా గ్రంథాలయ సంస్థ, గ్రంథ పాఠకులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ముందుగా గ్రంథాలయ శాస్త్ర పితామహులు ఎస్ఆర్ రంగనాధన్ చిత్రపటంకు హిరమండలం ఎంపీపీ ప్రతినిధి తూలుకు తిరుపతిరావు, సిహెచ్‌సి పాతపట్నం సూపరింటెండెంట్ ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ జి.వేణుగోపాల్ మరియు జిల్లా గ్రంథాలయ సంస్థ శ్రీకాకుళం కార్యదర్శి బుర్రె కుమార్‌రాజు మరియు పాతపట్నం యూత్ నాయకులు సైలాడ సతీష్ పూలమాల అలంకరణ గావించారు. సాహితి వేదిక అధ్యక్షులు బంధన శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మహేంద్ర కళాశాల అధిపతులు శాసనపురి మధుబాబు, రిటైర్డ్ ఎంపీడీఓ సలాం చిరంజీవులు, డాక్టర్ మల్లికార్జున్, ఏపీజీవీబీ రిటైర్డ్ బ్రాంచ్ మేనేజర్ ఎం.బాబూరావు, రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధినేత పారిశిల్లి రామరాజు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుల్లిబాబు, వసంత్, రామారావు, మన్మధరావు, ధనుంజయ, నట్టు బాబు, తదితరుల పాల్గొనగా కార్యక్రమాన్ని పాఠకులు దుర్గారావు, ఉపేంద్ర, గణేష్, ప్రవీణ్, సింహాచలం, రామారావు ప్రభాకర్ గంగయ్య సహకరించారు. శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న నిత్య యోగలో పాల్గొని సోమవారం నిర్వహించిన పోటీల్లో మొదటి విజేతగా తులసిరావు, రెండవ విజేతగా జీవరత్నం, మూడవ విజేతగా మధుబాబు, కన్సోలేషన్ కళ్యాణ్‌కు బహుమతులతో సత్కరించారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి శ్రీకాళ రాజు అధ్యక్షతన జరగ్గా పారిశిల్లి రామరాజు వందన సమర్పణతో ముగిసింది.

## శారీరక వైకల్యం గల పిల్లలకు

# ఓపికగా సహనంతో సంరక్షణ చేయాలి

## -జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత




కోటబొమ్మాళి, ఆగస్టు 12 ప్రభాతవార్త : సాధారణ పిల్లల కన్నా మానసిక మరియు శారీరక వైకల్యం ఉన్న పిల్లలకు ఓపికగా, సహనంతో వారికి సంరక్షణ చేయాలని మండల న్యాయసేవా సంఘం అధ్యక్షులు, జూనియర్ సివిల్ జడ్జి బిఎంఆర్ ప్రసన్నలత అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సోమవారం స్థానిక భవిత కేంద్రంలో మానసిక, శారీరక వైకల్యం ఉన్న పిల్లలు, వారి సంరక్షకులతో ఆమె అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలందరికీ ఎటువంటి సహాయం కావాలన్నా సరే అందిస్తామన్నారు. అలాగే ఇటువంటి వారికి అన్ని విధాలుగా సౌకర్యాలు అందేలా చూడాలని, ఇటువంటి పిల్లలకు సేవ చేయడం అన్నది గొప్ప భాగ్యమన్నారు. అదే విధంగా పిల్లలకు ఎవరికైనా సరే హక్కులు సరిగా పొందనప్పుడు లేదా ఇతర పథకాలు అందనప్పుడు, తమ న్యాయస్థానంను లేదా మండల న్యాయసేవా సంఘాన్ని సంప్రదించిన ఎడల తక్షణమే వారికి రావల్సిన సదుపాయాలు అందే విధంగా చూస్తామని, ఏదైనా న్యాయ సహాయం కూడా ఉచితంగా అందిస్తామని ఆమె తెలిపారు. న్యాయమూర్తి భవిత కేంద్రానికి ఏదైనా అవసరమైనా, పిల్లలకు అవసరమైన వస్తువులు కొనాల్సిందిగా వారికి కొంత నగదును కూడా న్యాయవాదుల సహకారంతో అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు లఖినేని శ్రీనివాసులు, న్యాయవాదులు పల్లి వాసుదేవరావు, వెలమల అప్పలనాయుడు, మండల విద్యాశాఖ అధికారి ఎల్.వి.ప్రతాప్, ఫిజియోథెరపి డాక్టర్ జి.కిరణ్‌కుమార్, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వై.దుర్గారావు, రిసోర్స్ పర్సన్ ఎ.దేవమణి తదితరులు పాల్గొన్నారు.

# హైందవ సమాజానికి అందరూ బాసటగా నిలవాలి



రణస్థలం, ఆగస్టు 12, ప్రభాతవార్త : బంగ్లాదేశ్‌లో ఉన్న మన హిందూ సోదరులకు మనం బాసటగా ఉన్నామన్న ధైర్యం చెప్పాల్సిన సమయం వచ్చిందని వివిధ హిందూ సంఘాల కార్యకర్తలు అన్నారు. సోమవారం వివిధ హిందూ సంఘాలు రణస్థలంలో నిరసన తెలియజేశారు. సర్వేజనా సుఖినో భవంతు అనే ఏకైక జాతి హైందవ జాతి. అలాంటి హిందువులను బంగ్లాదేశ్లో అతి కిరాతకంగా హతమారుస్తున్నారన్నారు. హిందూ స్త్రీల మానప్రాణాలను హరిస్తూ, ఆస్తులను కొలగొట్టుతూ, దేవాలయాలను ధ్వంసం చేస్తూ హైందవ హననం గావించబడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పసిపిల్లలపై కూడా జాలి లేదని, నిర్దాక్షిణ్యంగా కాలరాస్తున్నారన్నారు. ప్రపంచ హైందవ సమాజానికి బాసటగా నిలవాల్సిన తరుణం ఇదని పిలుపునిచ్చారు. బంగ్లాదేశ్లోని హిందూవులకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ... భారత దేశంలో అక్రమ వలస దారులుగా నివసిస్తున్న బంగ్లాదేశీయులు దేశంలో చేస్తున్న అరాచకాలను ఆపి బంగ్లాదేశ్ తిరిగి వెళ్ళిపోవాలని హెచ్చరిస్తూ రణస్థలం మండల కేంద్రంలో హిందూ సంఘాల కార్యకర్తలు నిరసన తెలియజేశారు.

13-8pg10.qxd:13-8pg10.qxd 1/1/02 6:12 AM Page 1





# విండీస్ తొలి టెస్టు డ్రా

## దక్షిణాఫ్రికా కొంప ముంచిన వరుణుడు

### 15 నుండి రెండో టెస్టు ప్రారంభం

**ఢిల్లీ:** ట్రినిడాడ్ వేదికగా దక్షిణాఫ్రికా మధ్య జరిగిన తొలి టెస్టు డ్రాగా ముగిసింది. అయితే ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై దక్షిణాఫ్రికా మాత్రం పూర్తి ఆధిపత్యం సాధించింది. కానీ దురదృష్టవశాత్తూ పదే పదే వర్షం అంతరాయం కలిగించడంతో మ్యాచ్‌ను డ్రాగా ముగించాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 357 పరుగులు చేయగా, ఆతిథ్య విండీస్ 233 పరుగులకే ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్లలో కెప్టెన్ టెంబా బావుమా 86 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, టోనీ డి జోర్జి 78 పరుగులు, బవెర్రెయిన్నే 39 పరుగులతో రాణించారు. అనంతరం తొలి ఇన్నింగ్స్‌లో 124 పరుగుల ఆధిక్యం దక్కించుకున్న దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌ను 173/3 వద్ద డిక్లేర్ చేసింది. ప్రొటీస్ సెంకడ్ ఇన్నింగ్స్‌లో స్టబ్స్ 68 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి మెరిశాడు. 298 పరుగుల లక్ష్యంతో నాలుగో ఇన్నింగ్స్ ఆరంభించిన విండీస్ ఆఖరి రోజు ఆట ముగిసే సమయానికి 5 వికెట్లు కోల్పోయి 201 పరుగులు చేసింది. దీంతో మొదటి టెస్టు డ్రాగా ముగిసింది. కరేబియన్ సెకండ్ ఇన్నింగ్స్‌లో ఆలిక్ అథానాజ్ 92 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కాగా ఇరు జట్ల మధ్య రెండో టెస్టు ఈ నెల 15వ తేదీన గయానా వేదికగా ప్రారంభం కానుంది.

# పాకిస్థాన్ టెస్ట్ సిరీస్‌కై బంగ్లా జట్టు ఖరారు

**ఢిల్లీ:** పాకిస్థాన్‌తో జరిగే రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం బాంగ్లాదేశ్ జట్టు ఖరారైంది. తొలి టెస్టు ఈ నెల 21వ తేదీ నుండి 25వ తేదీ వరకూ రావల్పిండి వేదికగా జరగనుంది. రెండో టెస్ట్ ఈ నెల 30వ తేదీ నుండి సెప్టెంబరు 3వ తేదీ దరకూ కరాచీలో నిర్వహిస్తోంది. ఈ మేరకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు 15 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. ఈ జట్టులో సీనియర్లు షకీబ్ అల్ హాసన్, తస్కిన్ అహ్మద్, ముష్ఫికరల్ రహీం, షక్షరిపుల్ ఇస్లాం, మొమినుల్ హాక్ చోటు



దక్కించుకోగా, నజ్ముల్ హాసన్ షాంటో జట్టుకు సారథిగా వ్యవహారించనున్నాడు. బంగ్లాదేశ్ జట్టులో నజ్ముల్ హోస్సిన్ శాంటో (కెప్టెన్), మహ్మదుల్ హసన్ జాయ్, జాకీర్ హసన్, షద్మాన్ ఇస్లాం, మోమినుల్ హక్, ముష్ఫికర్ రహీమ్, షకీబ్ అల్ హసన్, లిట్టన్ కుమార్ దాసన, మెహిదీ హషన్ మిరాజ్, తైజుల ఇస్లాం, నయీమ్ హసన్, నహిద్ రానా, షోరీపుల్ ఇస్లాం, హసన్ మహముద్, తస్కిన్ అహ్మద్, సయ్యద్ ఖలీద్ అహ్మద్ ఉన్నారు.

**పాకిస్థాన్ జట్టు:** షాన్ మసూద్ (కెప్టెన్), సైమ్ అయూబ్, మహ్మద్ హురైరా, బాబర్ అజామ్, అబ్దుల్లా షఫీక్, అఘాసల్మాన్, సాద్‌షకీల్, కమ్రాన్‌గులామ్, అమెర్‌జమాల్, మహ్మద్ రిజ్వాన్, సర్ఫ రాజ్‌అహ్మద్, మీర్‌హమ్జా, మహ్మద్‌అలీ, నసీంషా, అబ్రార్‌అహ్మద్, ఖుర్రమ్‌షెహజాద్, షాహీన్‌ఆఫ్రిది.

# భారత్‌కు 7 పతకాలు జస్ట్ మిస్

## ఒలింపిక్స్‌లో విఫలమైన అథ్లెట్లు




**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణాలతో పాటు, రెండంకెల మీద పతకాలను సాధిస్తారని భారత్ అథ్లెట్లపై పెట్టుకున్న ఆశలన్నింటినీ అడియాశాలు చేశారు. ఈసారి ఒలింపిక్స్‌లో భారత్ క్రీడాకారులు మంచి ప్రదర్శన చేస్తారని భావించినా విఫలమయ్యారు. గత టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ స్వల్పంగా 7 పతకాలను సాధించినా, ఈ పారిస్ ఒలిపింక్స్‌లో దాని కంటే రెండంకెల మీద పతకాలు తెస్తారనుకున్నా, కనీసం గతం కంటే పతకాల సంఖ్య దిగజారడం భారత్ క్రీడాకారుల వైఫల్యం కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది. మరో 7 పతకాలకు అవకాశం వచ్చినా భారత్ అథ్లెట్లు వాటిని తృటిలో మిస్ అయ్యారు. అటువంటి తృటిలో పతకం మిస్ అయినా వారిలో మను బాకర్ ఒకరు. మను అద్భుత ప్రదర్శన చేసి 2 కాంస్య పతకాలు సాధించింది. అయితే మను మరో పతకం సాధించే అవకాశం ఉంది. ఆమ ఎ 25 మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో తృటిలో పతకం సాధించే అవకాశాన్ని కోల్పోయింది. ఇక బ్యాడ్మింటన్ స్టార్ షట్లర్ లక్ష్యసేన్ సెమీ ఫైనల్స్‌కు చేరాడు. అయితే ఇందులో ఓటమిని చవిచూశాడు. ఆ తర్వాత కాంస్య పతక మ్యాచ్‌లో ప్రారంభంలోనే ఆధిక్యం సాధించాడు. ఆపై తన లయను కోల్పోయాడు. 13-21, 21-16, 21-11 తేడాతో మలేషియాకు చెందిన లీ జి జియా చేతిలో ఓటమి చెందాడు. అలాగే మహేశ్వరి చౌహాన్, అనంత్‌లకు షూటింగ్ పోటీల్లో భారత్ తరపున పతకం సాధించే అవకాశం లభించింది. కాంస్య పతక పోరులో రెండు జోడీలు చైనాకు చెందిన జియాంగ్ యుటింగ్, లియు జియాలిన్‌లతో తలపడ్డాయి. కానీ కేవలం 1 పాయింట్ తేడా ఉండటంతో ఈ ద్వయం నాలుగ స్థానంలో నిలిచి పతక అవకాశాన్ని కోల్పోయింది. కాగా మిక్స్‌డ్ ఆర్చరీ టీమ్‌లో బొమ్మదేవర ధీరస్, అంకిత భకత్ ద్వయం మరో పతకాన్ని తెస్తుందని అంతా భావించారు. కానీ అమెరికాకు చెందిన కేసీ కౌఫక్సల్డ్, బ్రాడీ ఎలిసన్ జంట 2-6తో పరాజయం చెందారు. ఇక్కడా కడా ఈ భారత్ జోడీ నాలుగో స్థానం దక్కించుకుంది. ఇక భారత్ షూటర్ అర్జున్ బాబుటాకు కూడా పతకం సాధించే అవకాశం వచిచంది. 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో కాంస్య పతక మ్యాచ్ ఆడాడు. అయితే క్రొయేషియాకు చందిన మారిసిక్ మిరాన్ చేతిలో ఓటమి చెంది జెస్ట్ పతకం మిస్సయ్యాడు. అదేవిధంగా స్టార్ మహిళా అథ్లెట్ మీరాబాయి చాను నుండి కోట్లాది మంది క్రీడాభిమానులు పతకం ఆశించారు. టోక్యో ఒలిపిక్‌సలో రజత పతకం సాధించిన ఈ మె ఈసారి బంగారు పతకం తెస్తుందని ఎదురు చూశారు. అయితే కేవలం 1 కేజీ తేడాతో నాలుగో స్థానంతో సరిపెట్టింది. కాగా రెజ్లింగ్ మహిళల 50 కేజీల విభాగంలో వినేష్ ఫోగట్ ఫైనల్‌కు చేరింది. అయితే 100 గ్రాములు బరువు పెరగడంతో అనర్హతకు గురైంది. లేకుంటే బంగారు లక రజత పతకం అయినా వచ్చి ఉండేది.

# ముగ్గురు భారత్ కీలక ప్లేయర్లు రిటర్న్

## పాత జట్లుకు వచ్చేందుకే సిద్ధం

### బెంగళూరు, హైదరాబాద్, ముంబై ఇండియన్స్ వైపు చూపు



**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025 మెగా వేలానికి సంబంధించి వివిధ ఫ్రాంచైజీలు కసరత్తు ముమ్మరం చేశాయి. ఎవరిని రిలీవ్ చేయాలి, ఎవరిని రిటైన్ చేయాలి అనే విషయంలో ఒక్కో టీమ తనదైన వ్యూహం సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో చాలా మంది కీలక ఆటగాళ్ల టీమ్‌లలో కూడా పునర్వ్యవస్థీకరణ చేసే పనిలో నిమగ్నమయ్యాయి. ఈ వేలం కారణంగా చాలా మంది ఆటగాళ్లు విడుదల కానున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ ఆటగాళ్లు వారు ఇంతకు ముందు ఆడిన జట్లకు వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. పాత జట్టుకు తిరిగి రాగల అటువంటి వారిలో కెఎల్ రాహుల్ ఒకటిగా ఉన్నాడు. రాహుల్ తన ఇండియన్ ప్రీమియర్ లీగ్ కెరీర్‌ను 2013లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తరపున ప్రారంభించాడు. అతడు చాలా సీజన్లలో రాయల్ ఛాలెంజర్స్‌లో భాగంగా ఉన్నాడు. ఆ తర్వాత రాహుల్ ఆ ఫ్రాంచైజీ నుండి విడుదలయ్యాడు. దీని తర్వాత పంజాబ్ కింగ్స్‌లో వెళ్లడంతో ఆ ఫ్రాంచైజీ యాజమాన్యం అతడిని కెప్టెన్‌గా చేసింది. అక్కడ కొన్ని సీజన్లు ఆడిన తర్వాత, రాహుల్ లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ అయ్యాడు. ఇప్పుడు అక్కడి నుండి కూడా విడుదల కావచ్చనే ప్రచారం జరుగుతోంది. ఇదే జరిగితే రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టుకు మళ్లీ రాహుల్‌ని అహ్వానించే అవకాశం పుష్కలాంగా ఉన్నాయి. ఇక కృనాల్ పాండ్యా తన ఇండియన్ ప్రీమియర్ లీగ్ కెరీర్‌ను ముంబై ఇండియన్స్ కోసం ప్రారంబించాడు. చాలా సీజన్లలో ఆ జట్టు తరపున ఆడాడె. ముంబై ఇండియన్స్‌కు అనేక టైటిళ్లు సాధించడంలో కృనాల్ పాండ్యా అందించిన సహకారం ఎంతో ఉంది. అయితే ఐపీఎల్-2022 నుండి అతను లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో చేరాడు. ఇప్పుడు మెగా వేలానికి ముందే విడుదలై మళ్లీ ముంబై జట్టులోకి వెళ్లేందుకు సంప్రదింపులు జరుగుతున్నట్లు సమాచారం. మరో కీలక ఆటగాడైన లెఫ్టార్మ్ ఫాస్ట్ బౌలర్ ఖలీల్ అహ్మద్ గత సీజనులో ఢిల్లీ క్యాపిటల్స్‌లో భాగంగా ఉన్నాడు. 2016లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో తన కెరీర్‌ను కూడా ప్రారంభించాడు. అయితే ఆ తర్వాత అతను సన్ రైజర్స్ హైదరాబాద్‌కు వెళ్లి అనేక సీజన్లలో వారి కోసం ఆడాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2019లో ఖలీల్ 19 వికెట్లు పడగొట్టాడు. ఖలీల్ అహ్మద్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2022కు ముందు విడుదలయ్యాడు. అతను మళ్లీ ఢిల్లీ జట్టుకు తిరిగి వచ్చాడ. అఇయతే ఇప్పుడు అతను వచ్చే సీజను నుండి మరోసారి సన్ రైజర్స్ హైదరాబాద్‌కు తిరిగి రావచ్చని భావిస్తున్నారు.

# పసిడి ధర పెరిగినా తగ్గని డిమాండ్

**ముంబై, ఆగస్టు 12:** బంగారానికి మన దేశంలో ఎంత క్రేజ్‌ఉందో ప్రపంచవ్యాప్తం గా కూడా అంతే డిమాండ్ ఉంది. వాస్తవానికి బంగారం శక్తి, రాజ భోగాలు, సంపదకు చిహ్నాం. బంగారాన్ని వేల సంవత్సరాలుగా ఉపయోగిస్తున్నారు. గతంలో బంగారం వాణిజ్యం, అంతర్గత వ్యవహారాలకు కూడా ఉప యోగించే వారు. పూర్వకాలం లో కొంతమంది రాజులు బంగారాన్ని కరెన్సీగా ఉప యోగించారు. బంగారు నాణే లతో వర్తకం చేసేవారు కరెన్సీ విషయంలోఆంక్షలుఉంటాయి. ఏ దేశానికి చెందిన కరెన్సీ అంటే నోట్లు నాణేలు ఆ దేశంలోనే వాడాలి. అయితే బంగారానికి అలాంటి నిబంధమేది ఉండదు. ఏ దేశంలో అయినా బంగారం తో లావాదేవీలు జరపొచ్చు. దీని వల్ల ఒక దేశపు కరెన్సీ విలువ తగ్గిపోతే బంగారాన్ని కరెన్సీగా ఉప యోగించవచ్చు. అందువల్ల అనేక దేశాల సెంట్రల్



బ్యాంకులు ఎల్లప్పుడూ తమ వద్ద బంగారు నిల్వలను ఉంచుతాయి. చాలా దేశాలు బంగారాన్ని తాకట్టు పెట్టి రుణాలు తీసుకుంటాయి. భారతదేశం కూడా స్వేచ్ఛా ఆర్థిక వ్యవస్థను స్వీకరించడానికి ముందు టన్నుల కొద్దీ బంగారాన్ని తాకట్టు పెట్టవలసి వచ్చింది. బంగారం రేటు అంతకంతకూ పెరుగుతూనే ఉన్నా, దానికున్న డిమాండ్ ఏ మాత్రం తగ్గడం లేదు. అయితే బంగారం ధరను ఎవరు నిర్ణయిస్తారు? ఈ ప్రశ్న చాలా మందికి వచ్చే ఉంటుంది. బంగారం ధరను ఒక సంస్థ కానీ, ఒక ప్రభుత్వంకానీ నిర్ణయించదు. సాధారణ మార్కెట్ పై ఆధారపడి బంగారం ధర ఉంటుంది. వాస్తవానికి బంగారం వెలికి తీయాలంటే చాలా శ్రమతో కూడుకున్నది. పైగా ప్రాసెసింగ్ కూడా చాలాఖర్చుఅవుతుంది. అందువల్ల దీని ధర అధికంగా ఉంటుంది. రిజర్వ్ బ్యాంకు 200 కోట్ల డిపాజిట్ కలిగి ఉంది. అయితే ఈ రూ.200 కోట్లలో కేవలం నగదు మాత్రమే ఉండదు. ఇందులో ఎక్కువభాగం బంగారమే ఉంటుంది. ఈ 200 కోట్ల డిపాజిట్‌లో రూ.115 కోట్ల విలువైన బంగారం ఉంది. మిగిలినది ఇతరదేశాల కరెన్సీ. బంగారాన్ని కరిగించి దానికి ఎలాంటి ఆకారాన్నైనా తయారు చేయొచ్చు. ఇది హైగ్రేడ్‌ఎలక్ట్రానిక్స్, డెంటిస్ట్రీ, మెడికల్, డిఫెన్స్ ఏరోస్పేస్ పరిశ్రమల్లో వాడుతారు. ఆటోమోటివ్ పరిశ్రమలో కూడా బంగారాన్ని వినియోగిస్తున్నారు.

# వరల్డ్ టాప్ 10 సంపన్న దేశాలు ఇవే..

**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** ప్రపంచంలోని ప్రతి దేశం ఆర్థిక వ్యవస్థ ఒకదానికొకటి భిన్నంగా ఉంటుంది. తలసరి ఆదాయంతో సహా అంశాలు ఇందులో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఈ 10 దేశాలు ప్రపంచంలోనే అత్యంత సంపన్న దేశాలు. ప్రపంచంలోనిఅత్యంత సంపన్న దేశాల జాబితాలో అమెరికా మొదటి స్థానంలో నిలిచింది. దీని ప్రకారం ప్రస్తుతం 813 మంది బిలియనీర్లు ఉన్నారు. ప్రపంచంలో ధనిక దేశాల్లో చైనా 2వ స్థానంలో ఉంది. ఇక్కడ దాదాపు 495 మంది బిలియనీర్లు ఉన్నారు. ప్రపంచంలోని ధనిక దేశాల్లో భారత్ 3వ స్థానంలో ఉంది. దీని ప్రకారం గతేడాది 169 మంది ఉన్న బిలియనీర్ల సంఖ్య ఈ యేడాది 200కి పెరిగింది. ప్రపంచంలోని ధనిక దేశాల్లో జర్మనీ 4వ స్థానంలో ఉంది. గత యేడాది 126 మంది ఉన్న బిలియనీర్ల సంఖ్య ఈ యేడాది 132కి పెరిగింది. ప్రపంచంలోని అత్యంత సంపన్న దేశాల్లో రష్యా 5వ స్థానంలో ఉంది. ఇక్కడ కోటీశ్వరుల సంఖ్య గతేడాది 105 కాగా, ఈ యేడాది 120కి పెరిగింది. అదేవిధంగా సంపన్నదేశాల్లో ఇటలీ 6వ స్థానంలో ఉంది. ఇక్కడ కోటీశ్వరుల సంఖ్య గతేడాది



64గా ఉంటే ఈ యేడాది 73కి పెరిగింది. అత్యంత సంపన్న దేశాల్లో బ్రెజిల్ 7వ స్థానంలో ఉంది. ఇక్కడ కోటీశ్వరులసంఖ్య గతేడాది 51 ఉండగా ఈ యేడాది 69కి పెరిగింది. 8వ సంపన్న దేశంగా కెనడా ఉంది. గతేడాది 63 మంది ఉన్న బిలియనీర్ల సంఖ్య ఈ యేడాది 67కి పెరిగింది. ఇక అత్యంత సంపన్న దేశాల్లో హాంకాంగ్ 9వస్థానంలో ఉంది. ఇక్కడ కోటీశ్వరుల సంఖ్య గతేడాది 66 ఉండగా ఈ యేడాది 67కి పెరిగింది. ప్రపంచంలో అత్యంతసంపన్న దేశాల్లోఇంగ్లండ్ 10వ స్థానంలో ఉంది. గత యేడాది 52మంది ఉన్న బిలియనీర్లసంఖ్య ఈయేడాది 55కి పెరిగింది.

# నయా పాలసీలను ప్రకటించిన ఎల్ఐసి




**న్యూఢిల్లీ, ఆగస్టు 12:** మారుతున్న కాలంతో పాటు ఎల్ఐసి ఎప్పటికప్పుడు వినియోగదారులకు మేలుచేసేలా వివిధ పాలసీలను ప్రకటిస్తుంది. ముఖ్యంగా ప్రైవేట్‌బీమాసంస్థల పోటీని తట్టుకునేలా కస్టమర్ల ఆదరణను పొందేలా ఎల్ఐసి తాజాగా రెండు నయా పాలసీలను ప్రకటించింది. ముఖ్యంగా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను ఇచ్చేలా ఈ పాలసీలను రూపొందించింది. టర్మ్ ఇన్సూరెన్స్, లోన్ రీపేమెంట్‌లకు వ్యతిరేకంగా సేఫ్టీ నెట్‌కు అందించడానికి కొత్త బీమాప్లాన్‌లను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఎల్ఐసి యువ టర్మ్ ప్లాన్ కేవలం ఎల్ఐసి ఏజెంట్ల ద్వారా ఆఫ్‌లైన్‌లో అందుబాటులోఉంటాయి. అలాగే ఎల్ఐసి డిజి టర్మ్ ఆన్‌లైన్‌లో ఎల్ఐసి వెబ్‌సైట్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటుంది. ముఖ్యంగా కొత్తగా ఉద్యోగంలో చేరిన యువకులను ఆకర్షించేలా ఈ రెండు పాలసీలను రూపొందించారని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ప్రజలు వివిధ అవసరాల కోసం అందుబాటులో ఉన్న రుణ సౌకర్యాలను ఉపయోగిస్తున్నారు. బీమా చేసిన కుటుంబానికి రుణ చెల్లింపులకు వ్యతిరేకంగా భద్రతా వలయాన్ని అందించడానికి గృహ/విద్య/వాహనం వంటి రుణ బాధ్యతలను కవర్ చేయడానికి ఎల్ఐసి టర్మ్ బీమా పథకాన్ని ప్రారంభించింది. యువ డిజిటర్మ్ అనేది నాన్-పార్, నాన్-లింక్డ్, లైఫ్, ఇండివిజువల్, ప్యూర్ రిస్క్ ప్లాన్. ఇది పాలసీ వ్యవధిలో బీమాచేసిన వ్యక్తి మరణించిన సందర్భంలో బీమాచేసిన కుటుంబానికి ఆర్థిక రక్షణను అందిస్తుంది. ఇది నాన్-పార్ ప్రొడక్ట్, దీని కింద మరణంపై చెల్లించే ప్రయోజనాలు హామీ ఇస్తాయి. ఈ పాలసీ తీసుకోవడానికి కనీస వయస్సు 18 సంవత్సరాలుగా ఉంటే గరిష్ట వయస్సు 45 సంవత్సరాలుగా ఉంది. మెచ్యూరిటీలో కనీస వయస్సు 33 సంవత్సరాలుగా ఉంటే గరిష్ట మెచ్యూరిటీ వయస్సు 75 సంవత్సరాలుగా ఉంది. ఈ పాలసీలో కనీస ప్రాథమిక హామీ మొత్తం రూ.50లక్షలు, అలాగే గరిష్ట ప్రాథమిక హామీ మొత్తం రూ.5 కోట్లు.

# పిఎన్‌బి ఖాతాదారులకు అలర్ట్..

**ముంబై, ఆగస్టు 12:** భారతదేశంలో బ్యాంకింగ్ రంగం వేగం వృద్ధి చెందుతుంది. పెరిగిన టెక్నాలజీకు అనుగుణంగా బ్యాంకుల్లో ఖాతా తీసుకోవడం అనేది సర్వసాధారణంగా మారింది. ఒక్కో వ్యక్తికి రెండు నుంచి మూడు బ్యాంకు ఖాతాలుంటున్నాయంటే వాటి డిమాండ్ ఎలా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. అయితే అధికంగా ఖాతాలు ఉండడంవల్ల వాటా నిర్వహణ అనేది కష్టసాధ్యంగా మారిందని కొంతమంది చెబుతూ ఉంటారు. అయితే తాజాగా ప్రముఖ బ్యాంకు అయిన పంజాబ్‌నేషనల్ బ్యాంకు తన ఖాతాదారులకు పలు హెచ్చరికలను జారీచేసింది. దాదాపు 3,25,000పిఎన్‌బి ఖాతాదారులు తమ కెవైసి వివరాలను ఇంకా అప్‌డేట్ చేయలేదని, ఖాతాదారులు తమ కెవసి అప్‌డేట్‌లను పూర్తి చేయడానికి ఆగస్టు12 వరకు సమయం ఉందని పిఎన్‌బి అధికారులు వివరించారు. ఒక వేళ కెవైపి అప్‌డేట్ చేయకపోతే ఖాతా కార్యకలాపాలు నిలిపివేస్తామని హెచ్చరించారు. రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా మార్గదర్శకాలనుఅనుసరించి, అన్ని బ్యాంకులు తమ ఖాతాదారులను వారి కెవైసి వివరాలను అప్‌డేట్‌చేయాల్సి ఉంటుంది. మార్చి 31నాటికి తమ ఖాతాలను అప్‌డేట్‌చేసుకోని దాదాపు 3,25,000 ఖాతాదారులను పిఎన్‌బి గుర్తించింది. ఈ కస్టమర్‌లు తమ కెవైసిసమాచారాన్ని అప్‌డేట్ చేయడానికి బ్యాంకు ఆగస్టు 12వరకు గడువువిధించింది. గడువులోగా వారు ఇ-కెవైసి




వారు తమ ఖాతాలతో సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. మార్చి 31లోపు తమ కెవైసి అప్‌డేట్ చేసుకోని వారికి మాత్రమే ఈ మార్గదర్శ కాలు వర్తిస్తాయని పిఎన్‌బి స్పష్టం చేసింది.

# ఆన్‌లైన్ షాపింగ్‌లో మెలకువలు..

**ముంబై, ఆగస్టు 12:** ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫాంలు మళ్లీ కళకళలాడుతున్నాయి. వినాయక చవితి, దసరా, దీపావళి వరకూ సేల్స్ కొనసాగుతూనే ఉంటాయి. ఇక్కడ పెద్ద సంఖ్యలో ఆఫర్లు ఉంటాయి. కాబట్టి కొనుగోలుదారులు కూడా వీటిపై ఆసక్తి చూపుతారు. అయితే ఇటువంటి సేల్స్‌లో మీరు మరింత ఎక్కువగా చేసుకునే అవకాశాలుంటాయి. అవగాహన లేకపోతే నష్టపోయే ప్రమాదం కూడా ఉంటుంది. అందుకే ఆన్‌లైన్ ప్లాట్‌ఫారంలలో షాపింగ్ చేసే వారికి ఇటువంటి బిగ్ సేల్స్ సమయంలో మోసపోకుండా, ఎక్కువగా ఆదా చేసుకోవడానికి అవసరమయ్యే టిప్స్ మీకోసం. ప్లాట్ ఫాం ఏదైనా గానీ అది అసలుదా, నకిలీదా అనేది తనిఖీ చేసుకోవాలి. డిజిటల్ మార్కెటింగ్ బాగా పెరిగాక, ఆఫర్లు, డీల్స్ పేరిట సోషల్ మీడియాపోస్టులు పెరిగిపోతున్నాయి. వాటిపై క్లిక్ చేస్తే నకిలీ వెబ్‌సైట్‌లలోకి మిమ్మల్ని తీసుకెళ్లి మోసం చేస్తాయి. అందుకే అధికారిక విక్రయ పేజీల్లో మాత్రమే షాపింగ్ చేయండి. అందులోనే ఆఫర్లు, తగ్గింపులు, క్యాష్‌బ్యాక్‌లను తనిఖీ చేసి, సద్వినియోగం చేసుకోవచ్చు. చాలా ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లు పండుగ విక్రయాల సమయంలో ఉత్సాహభరితమైన గేమ్‌లు, పోటీలను కలిగి ఉంటాయి. వీటిలో ఉచితంగా పాల్గొవచ్చు. మీరు గెలిచినప్పుడు కాయిన్స్, వాలెట్ బ్యాలెన్స్, రివార్డు పాయింట్‌లు వస్తాయి. వాటిని రీడీమ్ చేసుకోవడం ద్వారా మీ బిల్లు తగ్గుతుంది. కొన్ని సందర్భాల్లో నగదు బహుమతులు వస్తాయి.




మెంబర్‌షిప్, సబ్‌స్క్రిప్షన్ కలిగి ఉండడం వల్ల ప్రత్యేకమైన ఆఫర్‌లు, మెరుగైన తగ్గింపులు, విక్రయానికి ముందస్తు యాక్సెస్ వంటి అద్భుతమైన ప్రయోజనాలులభిస్తాయి. కంపెనీలు తరచుగా నిర్దిష్టవినియోగదారులకు విక్రయానికి ముందు ఉచిత ట్రయల్ సభ్యత్వాన్ని అందిస్తాయి. ఈ సమయంలో వివిధ సబ్‌స్క్రిప్షన్‌కూపన్‌లు, ఆఫంలను కూడా కనుగొనవచ్చు. ఇది కూడా మీబిల్లును తగ్గించేందుకు ఉపకరిస్తుంది. ఆన్‌లైన్ మార్కెట్ ప్లేస్‌లు వారి మార్కెటింగ్ అండ్ ప్రమోషనల్ స్ట్రాటజీల ప్రకారం పెద్ద పండుగ విక్రయాల సమయంలో చాలా కూపన్ కోడ్‌లతో వస్తాయి. ఈ కూపన్ కోడ్‌లు మీకు అదనపు డిస్కౌంట్‌లు, క్యాష్ బ్యాక్, ఇతర రివార్డులను అందిస్తాయి. వీటితో సేల్ డిస్కౌంట్‌ల కంటే ఎక్కువలాభం పొందవచ్చు. మీరు ఉత్పత్తి పేజీలు, అధికారిక విక్రయ వెబ్‌పేజీలు, డీల్ సైట్‌లలో కూపన్ కోడ్‌లను చూడొచ్చు. ప్రయోజనాలను పొందడానికి యాప్‌లో మాత్రమే వర్తించే ఆఫర్‌లు ఉంటాయి. ఎందుకంటే ఎక్కువ మందికొనుగోలుదారులను షాపింగ్ చేసేది మొబైల్లోనే. అందువల్ల, పండుగసేల్‌వ్యవధిలో ఎల్లప్పుడూ అధికారిక యాప్‌లను తనిఖీ చేయాలి. అక్కడ ఏమైనా ప్రత్యేకమైన ఆఫర్లుఉండే అవకాశం ఉంది.

# వాణిజ్యం

## యేడాదిలో 42వేల మంది ఉద్యోగులు రాజీనామా..

**ముంబై, ఆగస్టు 12:** ఆసియాలోనే అత్యంత ధనవంతుడు ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్)లో ఉద్యోగులు సంఖ్య తగ్గిపోయింది. గతేడాదితో పోలిస్తే ఈ యేడాది 42,052 మంది తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. ఆర్ఐఎల్ వార్షిక నివేదిక ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో మొత్తంశ్రామికశక్తి 3,47,362గా ఉంది. ఇది అంతకుముందు యేడాదిలో 3,89,414గా ఉండేది. అయితే రాజీనామా చేసిన 42,052 మంది ఉద్యోగుల్లో 38,029 మంది రిలయన్స్ రిటైల్ నుంచే ఉన్నారని నివేదికలో పేర్కొన్నారు. కంపెనీ నివేదికలోని వివరాల ప్రకారం, రిటైల్ రంగంలోని వ్యాపారానికి నైపుణ్యాలు కలిగిన ఉద్యోగుల కొతర తీవ్ర అంతరాయంగా



మారుతోంది. సాధారణంగా రిటైల్ రంగంలోని ఉద్యోగుల అట్రిషన్ రేటు ఎక్కువగా ఉంటుంది. దాంతో రిలయన్స్ రిటైల్ నుంచి 2024 ఆర్థిక సంవత్సరంలో అధికంగా 38,029మంది రాజీనామా చేశారు. అందులోనూ జియోలో అత్యధికంగా ఉద్యోగం వీడారు. జియోలో 43శాతం కాంట్రాక్ట్ ఉద్యోగులుఉన్నారు. రిలయన్స్ రిటైల్‌లో పని చేస్తున్న మొత్తం శ్రామికశక్తిలో సగానికి పైగా 30యేళ్ల కంటే తక్కువ వయసు ఉన్న వారేనని సంస్థ పేర్కొంది. ఇదిలా ఉండగా, రిలయన్స్ గ్రూప్ ఉద్యోగుల్లో 53.9శాతం మంది 30సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్నవారని వార్షిక నివేదికలో వెల్లడించారు. అందులో 21.4శాతం మహిళలున్నారు. అలాగే కొత్తగా నియమితులైన వారిలో 81.8శాతం మంది 30యేళ్లలోపు వారు కాగా, 24.0శాతం మంది మహిళలు. ఉద్యోగం మానేసిన వారిలో 74.9శాతం మంది 30 యేళ్ల కంటే తక్కువ వయసు ఉన్నవారే కావడం విశేషం. అందులో 22.7శాతం మంది మహిళలున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.